


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

శనివారం | 2 ఆగస్టు 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 282

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



# అన్నదాతకు డబుల్ సంక్షేమం
# రెట్టింపు సంతోషం




సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో భాగంగా
'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' పథకానికి నేడు శ్రీకారం
రాష్ట్రంలోని 46.86 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,174.43 కోట్లు జమ

గౌII భారత ప్రధాని
## శ్రీ నరేంద్ర మోదీ గారి సహకారంతో...

గౌII ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
## శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిచే
## 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' పథకం ప్రారంభం

వేదిక
దర్శి, ప్రకాశం జిల్లా

తేదీ & సమయం
02 ఆగస్టు, 2025, 1 PM

అర్హులైన ప్రతి రైతుకు
ప్రతి ఏటా
రూ.20,000
ఆర్థిక సహాయం

అన్నదాత సుఖీభవ

నేడు మొదటి విడతలో
రూ.7,000 జమ
2వ విడత మరో రూ.7,000,
3వ విడత రూ.6,000

గతంలో ఇచ్చిన రూ.13,500 కంటే రూ.6,500 ఎక్కువ



అన్నదాతల కుటుంబాల్లో ఆనందమే కూటమి ప్రభుత్వానికి ఆశీర్వచనం



# తెలుగు రాష్ట్రాల మధ్య బిఆర్ఎస్ విద్వేషం

కాళేశ్వరం, సీతారామసాగర్, సమ్మక్క సాగర్, బసవేశ్వర, ఎస్ ఆర్ ఎస్ పి, గౌరవెల్లి ప్రాజెక్టులకు ఎలాంటి అనుమతి లేకుండానే మీరు పనులు చేపట్టలేదా? అని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు.తెలంగాణ చేపట్టిన ప్రాజెక్టులకు పాటించని నిబంధనలు ప్రాథమిక దశలోనే ఉన్న మాట్లాడడం సమంజసమేనా? అన్నారు.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతుండడంతో సముద్రంలోకి వృథాగా పోయిన నీటితో రాయలసీమను సస్యశ్యామలం చేసే గోదావరి బనకచర్లపై బి ఆర్ ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అన్నదమ్ముల లాంటి తెలుగు ప్రజల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేందుకు బిఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. ఆరోజు గోదావరి నీటిని రాయలసీమకు తీసుకువస్తా చెప్పింది కేసీఆర్ కాదా.? అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ 444 టీఎంసీల సామర్థ్యం గల కాళేశ్వర, సీతారామ సాగర్, సమ్మక్క, బసవేశ్వర, గౌరవెల్లి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్టుల నిర్మాణం జరువుకున్న ఏపీ అడ్డుకోలేదు2016 అపెక్స్ కౌన్సిల్ నందు కృష్ణా బేసిన్ కు 1000 టీఎంసీల నీరు కొరత ఉంది. గోదావరి వరద నీరు అందించాలని చెప్పలేదా? అని ప్రశ్నించారు. కెసిఆర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వచ్చినప్పుడు ఫ్లోరైడ్, వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమకు గోదావరి వరద జలాలు తరలించాలని చెప్పింది వాస్తవం కాదా.? అని గుర్తు చేశారు. సముద్రంలోకి వృథాగా పోయే నీటిని వాడుకుంటే తప్పేంటి. రైతులకు నీరు అందించడం నేరమా?

ఆరోజు కాళేశ్వరం, సీతారామ సాగర్ ప్రారంభించి పూర్తి చేసుకుంటే మేము అడ్డుపడ్డామా ఏపీ పునర్విభజన చట్టానికి విరుద్ధంగా వారి ప్రాజెక్టులకు ఇప్పటికీ కూడా ఎపెక్స్ కౌన్సిల్ యొక్క అనుమతి లేకపోవడం నిజం కాదా.

తెలంగాణ ప్రాజెక్టులు అడ్డుకోవాలని దురుద్దేశాలు అప్పుడు లేవు ఇప్పుడు లేవు తెలుగు ప్రాంతాలు తెలుగు ప్రజలు బాగుండాలి అన్నది టిడిపి విధానం.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

**● తోక కట్‌చేస్తా! ● ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ట్రాంగ్ వార్నింగ్ ● మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాటలు సమర్థిస్తారా? ● ప్రసన్నని పరామర్శించడం ఏమిటీ ● పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. అలా కాకుండా ప్రోత్సహిస్తారా ● జగన్ అండ్ కో ఇలాంటి వ్యక్తులు రాజకీయాలకు అవసరమా? ● 2028 డిసెంబర్ నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పూర్తి.. ● రూ.3,800 కోట్లతో హంద్రీనీవా పనులు ● ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ ప్రారంభిస్తున్నాం ● గూడెంచెరువు ప్రజావేదికలో వెల్లడించిన సీఎం చంద్రబాబు**

కడప బ్యూరో – మేజర్‌న్యూస్ : దేశంలోనే ఎక్కువ పింఛను ఇచ్చే రాష్ట్రం ఏపీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అర్హులైన వితంతువులకు, వృద్ధులకు సాయం చేస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో మన తర్వాత తెలంగాణ, కేరళ రాష్ట్రాలు తర్వాతి స్థానా ల్లో ఉన్నాయన్నారు. పేదలకు సాయం చేస్తే కలిగే తృప్తి మరి దేంట్లోనూ రాదని చెప్పారు. ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు రూపొంది ంచినట్లు ఏపీ సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. రూ.3, 800 కోట్లతో హంద్రీనీవా పనులు చేపట్టామని తెలి పారు. త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తిచేసి చెరు వులన్నీ నింపుతామని స్పష్టంచేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరవు అనేదే ఉండదని పేర్కొన్నారు. కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలోని గూడెంచెరువులో శుక్రవారం సీఎం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. గూడెంచెరువు గ్రామం లో ఉల్సాల అలివేలమ్మ అనే లబ్ధిదారు ఇంటికెళ్లి వితంతు పెన్షన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులతో సీఎం కాసేపు ముచ్చటించి సమస్యలు తెలుసుకున్నారు. ఆమె పెద్దకుమారుడు వేణుగోపాల్‌కు చెందిన చేనేత మగ్గాన్ని సీఎం పరిశీలించారు. 1వ తరగతి చదవుతున్న తన ఆరేళ్ల కుమారుడు హర్షవర్ధన్‌కు తల్లికి వందనం కింద లబ్ధి చేకూరిందని వేణుగోపాల్ సీఎంకు తెలిపారు. అనంతరం అలివేలమ్మ చిన్న కుమారుడు, ఆటోడ్రైవర్ జగదీష్‌తో మాట్లాడారు. అదే ఆటోలో సీఎం చంద్రబాబు వేదిక వరకు ప్రయాణించిన ముఖ్యమంత్రి వారి కుటుంబ ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఆటోకార్మికుడికి బాడుగ ఇవ్వగా..చంద్రబాబుకు ఆటోవాలా పాదాభివందనం చేశారు. గూడెంచెరువులో సీఎం చంద్రబాబు పేదలసేవలో ప్రజావేదిక బహిరంగసభలో ప్రసంగించారు.



**జగన్ అండ్‌కోకు స్ట్రాంగ్ వార్నింగ్..**

ఈ సందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగితే మాపై విషం చిమ్మారు. అనేక మాటలు మారుస్తూ నాపై అభాండాలు వేసి అసత్యాలు రాశారు. మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై అసభ్యంగా మాట్లాడిన వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాటలని జగన్ సమర్థిస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రసన్నని జగన్ పరామర్శించడం ఏంటనీ ధ్వజమెత్తారు. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలని హితవు పలికారు. నల్లపురెడ్డిని మందలించాల్సింది పోయి.. జగన్ ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. మహిళలపై ఇంకా విరుచుకుపడాలనే అన్నట్లుగా జగన్ వైఖరి ఉందని మండిపడ్డారు. నాయకుడే రెచ్చగొడితే కిందిస్థాయి నేతలు ఇష్టానుసారం మాట్లడరా అని నిలదీశారు సీఎం చంద్రబాబు. జగన్ అండ్ కో ఇలాంటి వ్యక్తులు రాజకీయాలకు అవసరమా? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే తోక కట్‌చేస్తానని హెచ్చరించారు. ఇటీవల బంగారుపాళ్యంలో జగన్ పర్యటన దృశ్యాలను.. నెల్లూరులో ఆయన పర్యటనకు వచ్చినట్లుగా చూపించారని విమర్శించారు. వితండవాదం చేయడంలో వైసీపీ నేతలు ఎప్పుడూ ముందుంటుందని ఆరోపించారు. ప్రతిచోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయని.. తస్మాత్ జాగ్రత్త. మభ్యపెట్టి, మోసం చేసి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవు అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

**2028 డిసెంబర్ నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పూర్తి..**

ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు రూపొందించినట్లు గుర్తుచేశారు. రూ.3,800 కోట్లతో హంద్రీనీవా పనులు చేపట్టామని చెప్పుకొచ్చారు. త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తిచేసి చెరువులన్నీ నింపుతామని స్పష్టంచేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరవు అనేదే ఉండదని వివరించారు. రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. కడప స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయి. 2028 డిసెంబర్ నాటికి తొలి దశ పనులను పూర్తిచేయాలని స్పష్టంగా ఆదేశాలిచ్చాము. స్టీల్‌ప్లాంట్‌తో జమ్మలమడుగు ప్రాంతం అభివృద్ధి



చెందుతుంది. మంచి కార్యక్రమాన్ని చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ. కానీ నిలబెట్టడమే కష్టం. వైకాపా హయాంలో గత ఐదేళ్ల పాటు విధ్వంసం చేశారు. కేంద్ర పథకాలను నిలిపివేశారు. తల్లికి వందనం హామీని నిలబెట్టుకున్నాం. ఏడుగురు పిల్లలున్నా ఇచ్చాం. ఈనెల 2 న శనివారం అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. ఏపీ ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఇవ్వబోతున్నాయని స్పష్టం చేశారు. మొత్తంగా రైతులకు రూ.20 వేలు ఇవ్వబోతున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అమెరికాకు గ్రాండ్ క్యానియన్లా మనకు గండికోట ఉంది. దాన్ని ఆకర్షణీయ ప్రాంతంగా తయారు చేస్తాం. అక్కడ రూ.85కోట్లతో పనులు ప్రారంభిస్తాం. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు చేస్తాం. గతంలో గండికోట ప్రాజెక్టును ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తిచేశానని తెలిపారు. 2024 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి ఏడు సీట్లు గెలిచాం. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి పది సీట్లు గెలిపించేందుకు ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అంటూ సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

## మగ్గాలకు ఉచిత విద్యుత్



కడప బ్యూరో – మేజర్‌న్యూస్ : కడప జిల్లా జమ్మలమడుగులో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంచలన నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన సీఎం గూడెం చెరువు గ్రామంలో అలివేలమ్మ ఇంటికి వెళ్ళి పెన్షన్ పంపిణీ చేశారు. ఆమె పెద్దకుమారుడు వేణుగోపాల్‌కు చెందిన చేనేత మగ్గం గురించి అడిగి తెలుసుకున్నారు. మగ్గం ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితి ఎలా సాగుతోందని ఆరా తీశారు. అనంతరం గూడెంచెరువు గ్రామంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం సీఎం చేనేతల ఉచిత విద్యుత్ అమలుపై సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. వెంటనే రాష్ట్ర ఉన్నతాధికారులతో మాట్లాడి శుక్రవారం ఆగస్టు1 నుంచే ఉచిత విద్యుత్ అమలుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు ప్రకటించారు. నేతన్నల ఉచిత విద్యుత్‌కు రూ.125 కోట్ల వ్యయాన్ని ఏపీ ప్రభుత్వం ఖర్చు చేయనుంది. అయితే, 50 వేల మగ్గాలు, 15 వేల మర మగ్గాలు కలిగిన కుటుంబాలకు ఉచిత విద్యుత్ ద్వారా లబ్ధి చేకూరనుంది. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు మంత్రి సవిత. జాతీయ చేనేత దినోత్సవానికి వారం ముందుగానే ఉచిత విద్యుత్ పథకం అమలుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చడంపై సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు.

## కానిస్టేబుల్ భర్తీకి సంబంధించిన ఫలితాలు విడుదల



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, ఆగస్టు 01 : ఏపీ శాఖలో 6100 కానిస్టేబుల్ భర్తీకి సంబంధించిన తుది ఫలితాలను రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత విడుదల చేశారు. ఏపీ పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో డిజిపి హరీష్ కుమార్ గుప్తా, పోలీస్ రికట్మెంట్ బోర్డ్ చైర్మన్ ఆర్ కె మీనా, అడిషనల్ డీజీపీ మధుసూదన్ రెడ్డి పలువురు పోలీసు ఉన్నతాధికారుల నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా 3580 సివిల్ పోలీస్ కానిస్టేబుల్స్, 2520 ఏపీ ఎస్పీ కానిస్టేబుల్స్, నియామకాలపై నిర్వహించిన పరీక్షల్లో విశాఖపట్టణానికి చెందిన గండి నానాజీ 168 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. విజయనగరానికి చెందిన జి రమ్య మాధురి 159 మార్కులు సాధించి ద్వితీయ స్థానాన్ని, రాజమండ్రి కి చెందిన అచ్యుతరావు 144.5 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారని ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి మాట్లాడుతూ మొత్తం 503486 అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగా 459182 మంది ప్రిలిమినరీ రాత పరీక్షకు హాజరయ్యారన్నారు. వీరిలో 95208 మంది అభ్యర్థులు శారీరక సామర్థ్య పరీక్షలకు అర్హత సాధించారన్నారు. 13 కేంద్రాలలో నిర్వహించిన శారీరక సామర్థ పరీక్షల్లో 95208 గాను 38914 అభ్యర్థులు తుదిరాత పరీక్షకు క్వాలిఫై అయ్యారన్నారు. జూలై 10వ తేదీన విడుదలైన తృతీరాత పరీక్ష ఫలితాల్లో 33921 మంది అభ్యర్థులు అర్హత సాధించారన్నారు. పోలీస్ స్టేషన్లో సిబ్బంది కొరతను అధిగమించడానికి ఈ నియామక ప్రక్రియ ఎంతగానో దోహదం చేస్తుందని ఆమె అన్నారు. ఎంపికైన 6100 మంది అభ్యర్థులకు సెప్టెంబర్ మొదటివారం నుండి ట్రైనింగ్ మొదలవుతుందని ఆమె తెలియజేశారు. పోలీస్ శాఖలో మిగిలిన ఖాళీలను భర్తీ చేయడానికి త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు హోం మంత్రి వెల్లడించారు. 3580 సివిల్ పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు జరిగిన నియామక ప్రక్రియలో 1063 మంది మహిళలు కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను ప్రభుత్వ వెబ్సైట్లో అందుబాటులో ఉంటుందని వివిధ కేటగిరీలకు సంబంధించిన కటాఫ్ మార్కులు కూడా వెబ్సైట్లో అందుబాటులో ఉంచామని తెలిపారు. అభ్యర్థులు మరింత సమాచారం కోసం 94414 50639 లేదా 91002 03323 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా డిజిపి హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ పోలీస్ నియామక ప్రక్రియలో భాగంగా తుది రాత పరీక్షలో విజయం సాధించి కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అన్ని పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ లను ఏర్పాటు చేసినట్లు డీజీపీ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ అప్ప కోసం 95 ఎకరాల భూమిని సేకరించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ల్యాండ్ సర్వే జరుగుతోందని పూర్తికాగానే నిర్మాణం మొదలు పెడతామన్నారు. గ్రేహౌండ్స్కు కూడా ప్రభుత్వం భూమి కేటాయించిందని తెలిపారు. కుటుంబాల నుండి దూరమైన బాలికలను గుర్తించి వారికి అవసరమైన సహాయం అందించి తిరిగి వారి కుటుంబాల వద్దకు చేర్చడమే ఆపరేషన్ ట్రేస్ లక్షమని డిజిపి వెల్లడించారు.

# సింగపూర్‌లో పర్యటిస్తున్న మంత్రి నారాయణ

**● అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా నిర్మించడానికి అవసరమైన పద్ధతులను అధ్యయనం చేస్తున్న మంత్రి ● సింగపూర్‌లోని ఆల్బావేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను పరిశీలించిన మంత్రి నారాయణ ● సింగపూర్ పోలీస్ ఫోర్స్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి ● రాత్రికి సింగపూర్ నుంచి మలేషియా బయలుదేరిన మంత్రి నారాయణ**





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా నిర్మించేలా అవసరమైన పద్దతులపై అధ్యయనం చేస్తున్నారు మంత్రి నారాయణ...గత ఆరు రోజులుగా సింగపూర్ లో పర్యటిస్తున్న మంత్రి నారాయణ....వివిధ నిర్మాణాలు, ప్రాజెక్ట్ లను అధ్యయనం చేయడంతో పాటు పలువురు ప్రముఖులతో సమావేశమవుతున్నారు...శుక్రవారం ఉద యం సింగపూర్‌లోని వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుతో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు...ఈ ప్లాంట్ లో ఘన వ్యర్థాలను వివిధ రూపాలుగా మార్చనున్నారు..ఇళ్లు,పరిశ్రమల నుంచి సేకరించిన ఘన వ్యర్థాలను అధునాతన టెక్నాలజీతో తయారుచేసిన వాహనాల్లో ఈ ప్లాంట్ కు తరలిస్తారు..ఇక్కడ ప్లాస్టిక్ రీసైక్లింగ్ తో పాటు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయనున్నారు...మిగిలిన ఘన వ్యర్థాలను వేస్ట్ టు ఎనర్జీగా మారుస్తున్నారు...వ్యర్థాల సేకరణ నుంచి వాటిని రీసైక్లింగ్ చేసే వరకూ ఎలాంటి పద్దతులు అవలంబిస్తున్నారనేది సింగపూర్ అధికారులు మంత్రి నారాయణకు వివరించారు..ఏపీలో కూడా ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది...ఓవైపు రోజువారీ వచ్చే చెత్తను వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లకు తరలించడంతో పాటు ఈ – వేస్ట్ ను కూడా రీసైకిల్ చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు...సింగపూర్ లో అనుసరిస్తున్న విధా నాలను ఏపీలో కొన్నిచోట్ల అమలుచేస్తే ఎలా ఉంటుందనే దానిపై సింగపూర్ అధికారులతో మంత్రి నారాయణ చర్చించారు. శుక్రవారం మధ్యాహ్నం సింగపూర్ పోలీస్ ఫోర్స్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు మంత్రి నారాయణ.సింగపూర్ లో చట్టాల అమలు,శాంతి భద్రతల పరిరక్షణ వంటి అంశాలతో పాటు నేరాలను అరికట్టేందుకు ఉపయోగిస్తున్న సాంకేతిక గురించి అక్కడి పోలీస్ ఉన్నతాధికారులు మంత్రి నారాయణకు వివరించారు.ఆ తర్వాత సింగపూర్ కాలమానం ప్రకారం రాత్రికి అక్కడి నుంచి మలేషియా బయలుదేరి వెళ్లారు మంత్రి నారాయణ.మలేషియాలోనూ అర్బన్ డెవలప్ మెంట్,ట్విన్స్ టవర్స్ తో పాటు కన్వెన్షన్ సెంటర్లు,రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ వంటి అంశాలపై అక్కడి అధికారులతో కలిసి పరిశీలించనున్నారు.



# నేతన్నలకు చంద్రన్న శుభావార్త

**● ఈ నెల 7 నుంచి ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం ● మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచితం ● ఏటా రూ.125 కోట్ల వ్యయం ● 65 వేల చేనేత కుటుంబాలకు లబ్ధి ● ఉచిత విద్యుత్ పథకం అమలుపై మంత్రి సవిత హర్షం నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగించినందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేనేతలకు గుడ్ న్యూస్ చెప్పింది. నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం కింద మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల అందజేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ పథకం ఈ నెల ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం రోజు నుంచి వర్తింపజేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అమలుతో మరో ఎన్నికల హామీని సీఎం చంద్రబాబు అమలుచేసినట్లయింది. 2019-24 మధ్య అయిదేళ్ల పాటు ఆనాటి ప్రభుత్వ సహాయ నిరాకరణ వల్ల చేనేత కార్మికులు అన్ని విధాలా నష్టపోయారు. ఇదే విషయం గుర్తించిన సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్... చేనేత కార్మికులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, చేనేతలకు లబ్ధి కలిగేలా ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారు. నేత్నలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో రూ.10 వేల కోట్లతో నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చారు. ఈ పాలసీ ద్వారా 1.51 లక్షల మందికి ఉపాధి కల్పించాలని నిర్ణయించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 92,724 మంది నేతన్నలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్ మొత్తం పెంచారు. మొదటి ఏడాది పెన్షన్ల రూపంలోనే రూ.370.89 కోట్లు లబ్ధిదారులకు చెల్లించారు. చేనేతలకు త్రిఫ్ట్ పథకం కింద 2024-25లో రూ.5 కోట్లు, 2025-26లోనూ త్రిఫ్ట్ పథకానికి మరో రూ.5 కోట్లు కేటాయించారు. క్యాష్ క్రెడిట్ కార్డులతో సహకార సంఘాలకు బ్యాంకు రుణాలు అందజేస్తున్నారు. నేటితరం అభిరుచులకు అనుగుణంగా నూతన వస్త్రాల తయారీలో అయిదు జిల్లాల్లో నేతన్నలకు నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. చేనేత వస్త్రాల విక్రయాలకు రాష్ట్రంతో పాటు దేశంలోని ఏడు నగరాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేశారు. ఆప్కో నేతృత్వంలో ఈ కామర్స్ ద్వారా నేరుగా వినియోగదారుల ఇళ్ల వద్దకే చేనేత వస్త్రాలను డెలివరీ చేస్తున్నారు. జాతీయ హ్యాండ్‌లూమ్ అభివృద్ధి ప్రోగ్రామ్ కింద 2024-25లో 10 క్లస్టర్లు ఏర్పాటు చేశారు. వీవర్స్ ముద్రా స్కీమ్ ద్వారా చేనేతలకు రుణాలు అందజేశారు. ముడి పదార్థాల సరఫరా పథకం నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తున్నారు. విశాఖపట్నంలో రూ.172 కోట్లు యూనిటీ మాల్ నిర్మిస్తున్నారు. రాయదుర్గం, హిందూపురం, బ్రాండెక్స్ టెక్స్ టైల్స్ పార్కుల అభివృద్ధితో పాటు ఎమ్మిగనూరు టెక్స్ టైల్స్ పార్క్ కూడా నిర్మించబోతున్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడానికి టాటా తనేరియా, ఆద్యం బిర్లా గ్రూప్, తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ తోనూ ఒప్పందం చేసుకున్నారు. స్వయం సహాయక సంఘాల్లో ఉన్న చేనేత మహిళలకు రూ.10 వేలు విలువ చేసే నూలును అందజేస్తున్నారు. మంత్రి నారా లోకేశ్ స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా వీవర్ శాలల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.

**ఏటా రూ.125 కోట్ల వ్యయం...**

చేనేతల ఆర్థిక వృద్ధికి మరో కీలక పథకం ఉచిత విద్యుత్ పథకానికి సీఎం చంద్రబాబునాయుడు పచ్చజెండా ఊపారు. రాష్ట్రంలో మగ్గాల మీద 50 వేల నేతన్నలు, మర మగ్గాలపై 11,500ల మంది ఆధారపడి జీవిస్తున్నారు. వారందరికీ ఉచిత విద్యుత్ పథకం వర్తింపజేసేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500ల ఉచితంగా అందజేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వంపై ఏటా రూ.125 కోట్ల మేర భారం పడనుంది.

**నేతన్నలకు జాతీయ చేనేత దినోత్సవ గిఫ్ట్**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు కూటమి ప్రభుత్వం గిఫ్ట్ అందజేసింది. ఉచిత విద్యుత్ పథకం అమలు తీరుతెన్నులపై పెన్షన్ల పండగ నిమిత్తం కడప పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబుతో రాష్ట్ర చేనేత, జౌళి శాఖామంత్రి సవిత చర్చించారు. ఈ నెల ఏడో తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

**మంత్రి సవిత హర్షం**

నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం వర్తింప జేయడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేస్తూ, సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఉచిత విద్యుత్ పథకం వల్ల చేనేత కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో మేలు కలుగుతుందన్నారు.

# సూట్ కేసు రెడీ చేసుకో.. త్వరలో జైలుకే..!

అనంతవరం : వైఎస్ జగన్ నెల్లూరు జిల్లా పర్యటనలో చేసిన వ్యాఖ్యలపై హాట్ కామెంట్లు చేశారు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత.. సీఎం చంద్రబాబు బావిలో దూకాలన్న జగన్ కామెంట్లుకు కౌంటర్ ఇచ్చిన ఆమె.. చంద్రబాబు బాయిలో దూకడం కాదు జగన్.. నువ్వు నీరు లేని బావిలో పడ్డా.. నీ పాపాలు పోవు అని వ్యాఖ్యానించారు.. సూట్ కేసు రెడీ చేసుకుని ఉండు త్వరలో జైలుకు వెళ్లాల్సి ఉంటుంది అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు పరిటాల సునీత..

అనంతవరం రూరల్ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత .. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై ఫైర్ అయ్యారు.. ప్రకాష్ రెడ్డికి నిద్రలో కూడా పరిటాల రవినే గుర్తొస్తున్నారు.. ఆయన చనిపోయి 20 ఏళ్లు అయింది.. ప్రకాష్ రెడ్డి ఇంకా మీకు భయం పోలేదా..? అని ప్రశ్నించారు.. పరిటాల రవి పేరు ఉచ్చరించకుండా మీ సమావేశాలే ఉండవు.. పరిటాల రవి హత్యలు చేసి ఉంటే గత ఐదేళ్లలో ఎందుకు నిరూపించలేకపోయావు.? అని నిలదీశారు.. నిత్యం ఇలాంటి అబద్దాలతో కార్యకర్తలను రెచ్చగొడుతున్నావు అని మండిపడ్డారు.. 45 రోజులుగా ఎక్కడ దాక్కున్నావ్? అని నిలదీశారు.. చిన్న కేసు ఉంటేనే అడ్రస్ లేకుండా పోతావు.. నెలకు ఒకసారి వచ్చి కార్యకర్తలను రెచ్చగొట్టి పోతున్నావు అని ఆగ్రహం వ్యక్తం చేశారు..



మరోసారి పరిటాల కుటుంబం గురించి మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత.

## పర్యాటకంగా గండికోట అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

కడపజిల్లా/గండికోట, ఆగస్టు 1: పర్యాటకంగా గండికోట అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శుక్రవారం గండికోట వద్ద ఆంధ్రప్రదేశ్ టూరిజం ఇన్వెస్టర్స్ మీట్ కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గండికోట ప్రాంతాన్ని యాంకర్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. ప్రకృతి వరప్రసాదంగా ఏర్పడిన గండికోట ప్రాంతం భారత్ గ్రాండ్ కాన్యన్ గా పేరొందిందని అన్నారు. దీంతో పాటు 13 శతాబ్దంలో కాకతీయులు నిర్మించి, ఆ తర్వాత విజయనగర రాజులు పాలించిన ఈ ప్రాంతం చారిత్రక సంపదకు ప్రతిరూపంగా ఉందని స్పష్టం చేశారు. గండికోట ప్రాంతాన్ని సాస్కి కింద రూ.78 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు ఈ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అద్భుతమైన పర్యాటక కేంద్రంగా గండికోటను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేసిందని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే పర్యాటకులు బస చేసేలా స్టార్ హోటళ్ల నిర్మాణం చేపడతామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పర్యాటక ప్రాంతాల్లో 50 వేల హోటల్ గదుల నిర్మాణం చేసేలా కార్యాచరణ చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు. టూరిస్టులను ఆకర్షించేలా గండికోట వద్ద వ్యూపాయింట్ తో పాటు, ఎకో ఫ్రెండ్లీ టెంట్ సిటీ, బోటింగ్ తో పాటు కోట వద్ద లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఈ ప్రాజెక్టు సందర్శించిన వారికి మంచి అనుభూతి కలిగేలా రోప్ వే, గ్లాస్ బాటమ్ వాక్ వే, లైట్ అండ్ సౌండ్ షోలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ఏడాది చివరి కల్లా టెంట్ సిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. గ్రాండ్ కాన్యన్ ను ఆకాశం నుంచి వీక్షించేందుకు హెలిరైడ్స్ కూడా సెప్టెంబరు నుంచి మొదలు అవుతాయన్నారు. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు కారావాన్ టూరిజం సర్వీసులు కూడా అందుబాటులోకి వస్తాయన్నారు.

**రూ.500 కోట్ల విలువైన పర్యాటక ప్రాజెక్టులకు ఒప్పందాలు**

రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో పర్యాటక ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన ఒప్పందాలు ముఖ్యమంత్రి సమక్షంలో జరిగాయి. ఈజ్ మై ట్రిప్, హిల్టన్ హోటల్స్ సహా వివిధ సంస్థలు ఏపీ టూరిజం కార్పొరేషన్ తో రూ.500 కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నాయి. గండికోటతో పాటు శ్రీశైలం, మంత్రాలయం, తిరుపతి తదితర ప్రాంతాల్లో హోటళ్ల నిర్మాణం, అడ్వెంచర్ స్పోర్ట్స్, హై రోప్, కయాకింగ్, జెట్ స్కీయింగ్ లాంటి ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఒప్పందాలు కుదిరాయి. కేంద్రప్రభుత్వ పథకాలైన సాస్కి, స్వదేశ్ దర్శన్ పథకాల కింద గండికొట, బొర్రా గుహలు, అహోబిలం, నాగార్జున సాగర్ ప్రాంతాల్లో వివిధ టూరిజం ప్రాజెక్టులను సీఎం వర్చువల్ గా శంకుస్థాపన చేశారు.

సూర్య 18వ వసంతంలోకి ...
విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సంపుటి 18 | సంచిక 282
శనివారం | 2 ఆగస్టు 2025 | విజయవాడ
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం శుద్ధ అష్టమి ఉ.5.49 వరకు, విశాఖ పూర్తి వర్జ్యం ఉ.9.35 నుంచి 11.25 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.42 నుంచి 7.24 వరకు

# తెలుగు సినిమాకు జాతీయ అవార్డులు పంట

● జాతీయ ఉత్తమ చిత్రంగా '12th ఫెయిల్' ● ఉత్తమ నటుడిగా షారుఖ్ ఖాన్, విక్రాంత్ మాసే ● ఉత్తమ నటిగా రాణి ముఖర్జీ ● ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ చిత్రంగా హను-మ్యాన్

## జాతీయ ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా ' భగవంత్ కేసరి '







71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను కేంద్రం ప్రకటించింది. ఈ సారి తెలుగు చిత్రాలకు అవార్డుల పంట పండింది. ఉత్తమ తెలుగు చిత్రంగా బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరిని అవార్డు వరించింది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీలో శ్రీలీల, కాజల్, అర్జున్ రాంపాల్ కీలక పాత్రలు పోషించారు. వినోదం, యాక్షన్, సందేశం మేళవించి అనిల్ రావిపూడి ఈ మూవీని తీర్చిదిద్దారు.



6లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

● భారత్ వస్తువులపై 25 శాతం సుంకం విధించిన ట్రంప్ ● 585.67 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● 203 పాయింట్లు తగ్గిన నిఫ్టీ

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల



● 7న నోటిఫికేషన్, 21న నామినేషన్‌కు చివరి తేదీ ● సెప్టెంబర్ 9న నూతన ఉప రాష్ట్రపతి కోసం ఎన్నిక ● అదే రోజు లెక్కింపు.. ఫలితాల ప్రకటన

వివరాలు-6లో

## శాంతిభద్రతలకు విఘాతం
# కలిగించొద్దు

### సీఎం చంద్రబాబు నాయుడు స్ట్రాంగ్ వార్నింగ్



2లో

● మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాటలు సమర్థిస్తారా? ● ప్రసన్నని పరామర్శించడం ఏమిటీ ● పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి అలా కాకుండా ప్రోత్సహిస్తారా ● 2028 డిసెంబర్ నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పూర్తి ● రూ.3,800 కోట్లతో హంద్రీనీవా పనులు ● గూడెంచెరువు ప్రజావేదికలో వెల్లడించిన సీఎం చంద్రబాబు నాయుడు

దేశంలోనే ఎక్కువ పింఛను ఇచ్చే రాష్ట్రం ఏపీ అని ముఖ్యమంత్రి చంద్ర బాబు అన్నారు. అర్హులైన వితంతువులకు, వృద్ధులకు సా యం చేస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో మన తర్వాత తెలంగాణ, కేరళ రాష్ట్రాలు తర్వాతి స్థానా ల్లో ఉన్నాయన్నారు. పేదలకు సాయం చేస్తే కలిగే తృప్తి మరి దేంట్లోనూ రాదని చెప్పారు. ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు రూపొంది ంచినట్లు ఏపీ సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. రూ.3, 800 కోట్లతో హంద్రీనీవా పనులు చేపట్టామని తెలి పారు. త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తిచేసి చెరు వులన్నీ నింపుతామని స్పష్టంచేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరవు అనేదే ఉండదని పేర్కొన్నారు.

## భారత్‌పై ట్రంప్‌కు ఇంత
# ద్వేషమెందుకు?

● రష్యాతో పాటు అమెరికాను కూడా మిత్ర దేశంగానే భావిస్తున్న భారత్ ● రష్యా- భారత్, రష్యా-చైనా లది ఇప్పటికీ విడదీయలేని బంధమే ● అమెరికాలోని అనేక కంపెనీలలో భారతీయులకే ప్రథమస్థానం ● తమ దేశీయుల ఉద్యోగాలు భారతీయులు ఆక్రమించుకుంటున్నారని ట్రంప్ ఆక్రోసం

అసలు ట్రంప్ మనస్సులో ఏముంది.. భారత్ విషయంలోనే ట్రంప్ ఇలా వ్యవహరిస్తున్నారా.. లేక ట్రంప్ తీరే ఇంత. ప్రపంచంలో మిత్రదేశాల మధ్య కొన్ని బంధాలు ఉంటాయి. వాటి వల్ల తాత్కాలిక ప్రయోజనాల కంటే దీర్ఘకాల ప్రయోజనాలపైనే దృష్టిపెట్టి .. ఆయా దేశాలు ఒకదానికొకటి మద్దతు ప్రకటించుకుంటాయి. రష్యా- భారత్, రష్యా-చైనా విషయంలో ఇలాంటి బంధమే ఉంటుంది.



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## సింగపూర్‌లో పర్యటిస్తున్న
# మంత్రి నారాయణ

● అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా నిర్మిస్తాం ● సింగపూర్‌లోని ఆల్బావేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌ను పరిశీలించిన మంత్రి నారాయణ ● సింగపూర్ పోలీస్ ఫోర్స్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి



2లో

## పర్యాటకంగా గండికోట
# అభివృద్ధికి మాస్టర్ ప్లాన్



2లో

● డిసెంబరు 26,27 తేదీల్లో గండికోట ఉత్సవాలు ● సాస్కి పథకం కింద గండికోట పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సీఎం ● రాష్ట్రవ్యాప్తంగా వేర్వేరు పర్యాటక ప్రాజెక్టులకు రూ.500 కోట్ల విలువైన ఒప్పందాలు ● గండికోటలో ఏపీ టూరిజం ఇన్వెస్టర్స్ మీట్‌కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు

గండికోట అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శుక్రవారం గండికోట వద్ద ఆంధ్రప్రదేశ్ టూరిజం ఇన్వెస్టర్స్ మీట్ కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గండికోట ప్రాంతాన్ని యాంకర్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. ప్రకృతి వరప్రసాదంగా ఏర్పడిన గండికోట ప్రాంతం భారత్ గ్రాండ్ కాన్యన్ గా పేరొందిందని అన్నారు.

## కూటమి ప్రభుత్వంపై
# జగన్ విమర్శలా?

● మంత్రుల ఇళ్లపై దాడులు చేయమంటారా, హత్యలు చేయమంటారా ● ఓటమిని జీర్ణించుకోలేని జగన్, రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నాడు ● మహిళా ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వెనకేసుకొస్తావా! ● జగన్‌పై మండిపడ్డ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ఐదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించడం చేతకాక, ఆర్థిక వ్యవస్థను నాశనం చేసి, ఆనాటి ప్రతిపక్ష పార్టీ నేతలను, సామాన్య ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేసి, 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీ ఘోరంగా ఓటమి చెందటం వలన ఆ పార్టీ అధినేత జగన్ రెడ్డికి మతి భ్రమించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు.



5లో

## అంతా ఇంతే!




మీకు ఎలాంటి అవార్డు రాదు తాతయ్యా... ఎందుకంటే మీరు అన్నిటిలో పాస్ కదా !

## అనిల్ అంబానీపై లుక్ అవుట్ నోటీసులు



### 5న విచారణకు హాజరు కావాలని ఈడీ ఆదేశాలు

ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ ధీరూభాయ్ అంబానీ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీపై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేయబడింది. ఇటీవల ఈడీ అనిల్ అంబానీ ఇంట్లో దాడులు చేసింది.

వివరాలు-6లో

## కానిస్టేబుల్ భర్తీకి సంబంధించిన
# ఫలితాలు విడుదల

● రాష్ట్రంలో సిబ్బంది కొరతను అధిగమించేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు వెల్లడి ● ఫలితాలను విడుదల చేసిన రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత

ఏపీ శాఖలో 6100 కానిస్టేబుల్ భర్తీకి సంబంధించిన తుది ఫలితాలను రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత విడుదల చేశారు. ఏపీ పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో డిజిపి హరీష్ కుమార్ గుప్తా, పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ చైర్మన్ ఆర్ కె మీనా, అడిషనల్ డీజీపీ మధుసూదన్ రెడ్డి పలువురు పోలీసు ఉన్నతాధికారుల నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా 3580 సివిల్ పోలీస్ కానిస్టేబుల్స్, 2520 ఏపీ ఎస్పీ కానిస్టేబుల్స్, నియామకాలపై నిర్వహించిన పరీక్షల్లో విశాఖపట్టణానికి చెందిన గండి నానాజీ 168 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు.



## నేతన్నలకు చంద్రన్న
# శుభవార్త

● 7 నుంచి ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం ● మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచితం ● ఏటా రూ.125 కోట్ల వ్యయం ● 65 వేల చేనేత కుటుంబాలకు లబ్ధి ● ఉచిత విద్యుత్ పథకం అమలుపై మంత్రి సవిత హర్షం

సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేనేతలకు గుడ్ న్యూస్ చెప్పింది. నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం కింద మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల అందజేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.



2లో

## యుద్ధ విమానాల కొనుగోలుపై చర్చ జరగలేదు



● ఎఫ్-35 యుద్ధ విమానాలపై అమెరికాతో చర్చలు జరగలేదు ● లోక్‌సభలో స్పష్టం చేసిన కేంద్ర మంత్రి

ఎఫ్ -35 యుద్ధ విమానాల కొనుగోలుపై అమెరికాతో ఎటువంటి చర్చ జరగలేదని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం పార్లమెంటుకు తెలియజేసింది.

వివరాలు-6లో

సూర్య
విజయవాడ
శనివారం
2 ఆగస్టు 2025



# సంపాదకీయం

editpage@suryaa.com

## కాలుష్యానికి కొత్త పరిష్కారం!

ఇటీవలి సంవత్సరాలలో దేశ రాజధాని ఢిల్లీ వాయు కాలుష్యంలో ప్రపంచంలో అత్యంత ప్రాధాన్యత గల నగరాల్లో ఒకటిగా నిలుస్తోంది. శీతాకాలం రాగానే ఢిల్లీ ప్రజలు పొగమంచు, దట్టమైన ధూళి, అస్వస్థ వాసనతో కూడిన గాలిని పీల్చాల్సిన దుస్థితిని ఎదుర్కొంటున్నారు. దీని ప్రధాన కారణాల్లో ఒకటి పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ ప్రాంతాలలో రైతులు తమ పొలాల్లో మిగిలిపోయిన పొలాల మిగుళ్లను కాల్చడం. ఈ వ్యవసాయ మిగులు కాల్చడం వల్ల ఢిల్లీ నగరంపై పీల్చలేని పొగమంచు మరియు విషపూరిత వాయువుల పొర ఏర్పడుతోంది. వాతావరణంలో కార్బన్ మోనో ఆక్సైడ్, మెథేన్, మరియు సూక్ష్మ ధూళి పి ఎం 2.5 స్థాయిలో అంటే ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్నాయి. దీని కారణంగా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. పిల్లలు, వృద్ధులు, గర్భిణులు తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు, కళ్లకి మండటం, అలసట, మరియు ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్నారు. ఈ స్థితి కారణంగా ఢిల్లీలో పాఠశాలలు మూతపడటం, వృద్ధులు, పిల్లలు శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడటం సాధారణ విషయమైపోయింది. కేంద్ర ప్రభుత్వంతో పాటు ఢిల్లీ ప్రభుత్వం కూడా దీన్ని అరికట్టేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ, వ్యవసాయ మిగులు కాల్చడాన్ని పూర్తిగా ఆపడం సాధ్యపడలేదు. దీనికి కారణం సాంకేతిక పరిజ్ఞానం కొరత, రైతులకు ప్రత్యామ్నాయ పరిష్కారాలు అందుబాటులో లేకపోవడమే. ఈ తరుణంలో ఐఐటి మద్రాస్ ప్రతిపాదించిన వినూత్న పరిష్కారం ఒక కొత్త ఆశగా కనిపిస్తుంది. ఈ పరిష్కారం పూర్తిగా అమలులోకి వస్తే, ఢిల్లీ వాయు కాలుష్యాన్ని తగ్గించడంలో ఎంతో సహాయపడే అవకాశముంది.

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) మద్రాస్ పరిశోధకులు వ్యవసాయ వ్యర్థాల నుంచి ఒక కొత్త ప్యాకేజింగ్ పదార్థాన్ని తయారుచేశారు. ఇది సాధారణంగా ఉపయోగించే ప్లాస్టిక్ ఫోమ్స్‌కు బదులుగా ఉంటుంది, పర్యావరణానికి ఎటువంటి హాని కలిగించదు. ఈ పదార్థం పూర్తిగా సహజంగా భూమిలో కలిసిపోతుంది , కాబట్టి ఇది ప్రకృతికి మేలుగా ఉంటుంది. పరిశోధకులు వ్యవసాయ మిగులు, పేపర్ వంటి వ్యర్థాలపై కొన్ని ప్రత్యేక రకాల జీవ సిలింద్రాలను పెంచి ఈ పదార్థాన్ని తయారు చేశారు. ఈ పదార్థం బలమైనదిగా ఉండి ప్యాకేజింగ్‌కు మంచి సామర్థ్యం కలిగి ఉంటుంది. ప్లాస్టిక్ ఫోమ్‌లతో పోలిస్తే ఇది చాలా మంచిది మరియు పర్యావరణ హితంగా ఉంటుంది.

భారతదేశంలో ప్రతి సంవత్సరం చాలా పెద్ద మొత్తంలో వ్యవసాయ వ్యర్థాలు వస్తున్నాయి. చాలావరకు వాటిని కాల్చడం వల్ల గాలి కాలుష్యం పెరుగుతోంది. ఈ కొత్త సాంకేతికత ద్వారా వ్యవసాయ వ్యర్థాలను కాల్చకుండా ఉపయోగించుకోవచ్చు. దాంతో వాయు కాలుష్యం తగ్గుతుంది. ప్లాస్టిక్ ఫోమ్స్ బదులు ఈ కొత్త పదార్థాన్ని ఉపయోగించడం వల్ల భూమిపై ఉండే వ్యర్థాల పరిమాణం తగ్గుతుంది. అలాగే ప్లాస్టిక్ దహనం వల్ల వచ్చే హానికర వాయువుల విడుదల కూడా తగ్గుతుంది. ఈ పదార్థాన్ని వేడి నిలిపే పదార్థాలుగా, శబ్దం తగ్గించే పదార్థాలుగా కూడా ఉపయోగించవచ్చు. భవిష్యత్తులో ఈ టెక్నాలజీ దేశవ్యాప్తంగా ఉపయోగిస్తే, ఇది వాయు కాలుష్యాన్ని తగ్గించడంలో చాలా సహాయపడుతుంది.

మైసెలియం ఆధారిత బయోకంపోజిట్స్ వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించి తయారుచేసిన పదార్థాలు తక్కువ వ్యయంతో, అధిక బలంతో ఉంటాయి. ఇవి పూర్తిగా పర్యావరణహితమైనవి కావడంతో, ప్లాస్టిక్ ఫోమ్‌ల స్థానంలో వీటిని వాడటం వల్ల ప్లాస్టిక్ కాలుష్యం తగ్గుతుంది. అలాగే, వ్యవసాయ వ్యర్థాలను కాల్చకుండా ఉపయోగించటం వలన గాలి క్వాలిటీ మెరుగుపడుతుంది. ఈ టెక్నాలజీ దేశ వ్యాప్తంగా అమలు అయితే, రైతులకు అదనపు ఆదాయం కూడా వస్తుంది. వారు తమ వ్యర్థాలను ఈ పదార్థాల తయారీలో సరఫరా చేస్తూ, కాలుష్యాన్ని తగ్గించడంలో ప్రత్యక్షంగా సహాయపడతారు. ప్రభుత్వాలు మరియు పరిశ్రమల సమన్వయంతో ఈ పథకం వేగంగా విస్తరించవచ్చు. భవిష్యత్తులో ఈ మైసెలియం ఆధారిత పదార్థాలను ప్యాకేజింగ్ మాత్రమే కాదు, వాణిజ్య, నిర్మాణ, ఇన్సులేషన్ రంగాల్లోనూ ఉపయోగించవచ్చు. దీని వల్ల భారతదేశంలో గాలి కాలుష్య నివారణలో దృఢమైన మార్పు రావడం కేవలం సొంత లక్ష్యం కాదు, ప్రపంచానికి మార్గదర్శకంగా నిలవగలదు. ఆర్థిక పరంగా, ఈ పరిష్కారం దేశంలో కొత్త పరిశ్రమలకు మార్గం తెరవగలదు. ఈ రంగంలో కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించి, యువతకు ఉపాధి అవకాశాలు పెంచగలదు. ఇది భారతదేశ ఆర్థికాభివృద్ధికి నూతన రీతిన దోహదపడుతుంది. భవిష్యత్తులో ఈ సాంకేతికతను మరింత అభివృద్ధి చేసి, నిర్మాణ, శబ్ద నిరోధకత, థర్మల్ ఇన్సులేషన్ వంటి విభిన్న రంగాల్లో విస్తరించవచ్చు. ఇలా చేస్తే, దేశంలోని వాతావరణ పరిరక్షణ లక్ష్యాలు త్వరగా సాధ్యమవుతాయి.

ప్రకృతి మనకు ఇచ్చిన విలువైన వనరులను మనం సంరక్షించకపోతే, భవిష్యత్తు తరాల కోసం మనం మంచి జీవితం అందించలేము. ఇటీవలి కాలంలో దేశంలో, ముఖ్యంగా ఢిల్లీ వంటి పెద్ద నగరాల్లో వాయు కాలుష్యం భయం కలిగించే స్థాయిలో పెరిగింది. ఈ పరిస్థితిని అరికట్టడానికి సాంకేతిక పరిజ్ఞానం, సమాజంలో అవగాహన, ప్రభుత్వ చర్యలు అన్నీ కలిసి పని చేయాలి. ఈ పరిష్కారం రైతులకు అదనపు ఆదాయ అవకాశాలు, వాతావరణ పరిరక్షణ, ఆరోగ్య పరిరక్షణ వంటి అనేక లాభాలను తీసుకురావడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా నూతన దిశానిర్దేశం ఇస్తుంది. భవిష్యత్తులో దీన్ని మరింత అభివృద్ధి చేసి, వివిధ రంగాలలో విస్తరించగలిగితే, ఇది ఒక సమగ్ర పరిష్కారంగా నిలుస్తుంది. ప్రతి ఒక్కరి భాగస్వామ్యం లేకపోతే ఈ సమస్యలు పూర్తిగా పరిష్కరించలేము. అందుకే మనందరం బాధ్యతతో వ్యవహరిస్తూ, ప్రకృతిని కాపాడే మార్గాలు ఆలోచించి, అవి అమలు చేయాలి. ఈ విధమైన సాంకేతికతలు, పరిష్కారాలు దేశాన్ని శుభ్రమైన, ఆరోగ్యకరమైన, సుస్థిరమైన భవిష్యత్తుకు దారితీస్తాయి. అందుకే ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు, రైతులు మరియు సామాజిక సంస్థలు కలిసి ఈ మార్గంలో పని చేయాలి. మన చిన్నపాటి ప్రయత్నాలు కలిసినప్పుడు మాత్రమే పెద్ద మార్పులు సాధ్యమవుతాయి.

## ఉద్యోగ కల్పనలో కొత్త దిశగా భారత్!

- యువతలో పెరుగుతున్న నిరుద్యోగం
- మానవ వనరుల సామర్థ్యాన్ని వినియోగించేందుకు రంగం సిద్ధం
- దేశ ఆర్థికవ్యవస్థను మరింత బలంగా తీర్చిదిద్దేందుకు అవకాశం
- అమలులోకి "ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్గార్ యోజన" ఉద్యోగ ప్రోత్సాహక పథకం
- దేశంలో పెద్దఎత్తున ఉద్యోగాలు సృష్టించడానికి వ్యూహాత్మకం



తేజస్వి
హైదరాబాద్

భారతదేశంలో యువతలో పెరుగుతున్న నిరుద్యోగితను అధిగమించేందుకు, మానవ వనరుల సామర్థ్యాన్ని వినియోగించేందుకు, మరియు దేశ ఆర్థికవ్యవస్థను మరింత బలంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగ ప్రోత్సాహక పథకం "ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్గార్ యోజన" 2025 ఆగస్టు 1న అమల్లోకి వచ్చింది. ఈ పథకం ద్వారా వచ్చే 2 సంవత్సరాల్లో కనీసం 3.5 కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యం. ఈ పథకానికి ప్రభుత్వం రూ. 99,446 కోట్లు కేటాయించింది. ఇది ఉద్యోగికి కూడా, ఉద్యోగదాతకి కూడా లబ్ధి చేకూర్చే విధంగా రూపొందించబడింది. ముఖ్యంగా ఈపి ఎఫ్ ఓ లో నమోదు కాని యువతకు ఇది ఒక చారిత్రక అవకాశంగా మారబోతుంది. భారతదేశంలో నిరుద్యోగ సమస్య అనేది ఒక దీర్ఘకాలిక సమస్యగా కొనసాగుతోంది. వేలాది మంది యువత విద్యార్హతలు ఉన్నప్పటికీ తగిన ఉద్యోగ అవకాశాలు లేక నిరాశకు గురవుతున్నారు. అనేక ప్రభుత్వాలు గతంలోనూ ఉపాధి కల్పన కోసం పథకాలను ప్రవేశపెట్టినప్పటికీ అవి పూర్తిస్థాయిలో సమస్యను ఎదుర్కొనలేకపోయాయి. అయితే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 2025 ఆగస్టు 1 నుండి అమలులోకి తీసుకువచ్చిన "వికసిత్ భారత్ రోజ్గార్ యోజన" అనే ఉద్యోగ ప్రేరణ పథకం దేశంలో పెద్దఎత్తున ఉద్యోగాలు సృష్టించడానికి వ్యూహాత్మకంగా రూపొందించబడింది. ఈ పథకం లక్ష్యం రెండు సంవత్సరాల వ్యవధిలో కనీసం 3.5 కోట్ల ఉద్యోగాలను ఏర్పాటు చేయడమే.. ఇది కేవలం ఒక ఉపాధి పథకంగా కాకుండా, దేశ ఆర్థికాభివృద్ధిలో ఒక కీలక మలుపు తిప్పే యత్నంగా భావించబడుతోంది.

ఈ ప్రోత్సాహక పథకంలో మొదటిసారి ఉద్యోగంలో చేరిన వారికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఈపి ఎఫ్ ఓ లో నమోదు అయిన తొలిసారి ఉద్యోగం పొందిన వారికి, వారిపైన నెలవారీ వేతనం రూ.1 లక్ష వరకు ఉండే వారికి, పథకం ప్రకారం గరిష్టంగా రూ.15,000 వరకు ప్రోత్సాహకాన్ని రెండు విడతలుగా అందజేయనున్నారు. మొదటి విడత, ఉద్యోగి ఆరు నెలల పాటు ఉద్యోగంలో కొనసాగిన తరువాత వారి ఖాతాలో జమ అవుతుంది. రెండవ విడత ప్రోత్సాహకాన్ని ఉద్యోగి 12 నెలలు పూర్తి చేసి, ప్రభుత్వ ఆర్థిక అవగాహన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన తరువాత పొందవచ్చు. ఇది ఉద్యోగుల్లో పొదుపు అలవాటును ప్రోత్సహించేందుకు, ప్రోత్సాహకంలో ఒక భాగాన్ని నిర్దిష్ట కాలం పాటు డిపాజిట్ ఖాతాలో నిలిపి ఉంచి, ఆ తరువాత మాత్రమే ఉపసంహరించుకునే అవకాశాన్ని కల్పిస్తుంది.

ఇక పథకం రెండవ భాగంగా, అంటే ఉద్యోగదాతలకు ఇచ్చే మద్దతుగా, అన్ని రంగాల్లోని సంస్థల ద్వారా సృష్టించబడే అదనపు ఉద్యోగాలకు ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం అందించనుంది. ముఖ్యంగా మానుఫాక్చరింగ్ రంగంపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. రూ.1 లక్ష వరకు వేతనాలు పొందే ఉద్యోగులపై, కనీసం ఆరు నెలల పాటు నిరంతర ఉద్యోగం కొనసాగించిన ప్రతీ కొత్త ఉద్యోగానికి నెలకు రూ.3,000 వరకు రెండు సంవత్సరాల పాటు ఉద్యోగదాతలు ప్రోత్సాహకాన్ని పొందగలుగుతారు. మానుఫాక్చరింగ్ రంగంలో అయితే, ఈ ప్రోత్సాహకాన్ని మూడవ మరియు నాల్గవ సంవత్సరాలకు కూడా పొడిగించనున్నారు.

ఈ పథకాన్ని పొందాలంటే, ఈ పి ఎఫ్ ఓ లో నమోదు అయి ఉన్న సంస్థలు కనీసం రెండు కొత్త ఉద్యోగులను (ఒక సంస్థలో 50 మందికి తక్కువ ఉద్యోగులున్నట్లయితే) లేదా ఐదు మంది ఉద్యోగులను (50 మందికి పైగా ఉన్న సంస్థలు) నిరంతరంగా ఆరు నెలల పాటు ఉద్యోగంలో ఉంచాలి. ఈ నియమం ద్వారా, కంపెనీలు తాత్కాలిక నియామకాలను కాకుండా, స్థిరమైన ఉద్యోగ అవకాశాలనే కల్పించేందుకు ప్రోత్సహించబడతాయి.

ఈ పథకం వల్ల దేశంలోని యువతను ప్రోత్సహించడంతో పాటు ఉపాధి విస్తరణలో ఒక ప్రగతిశీల మలుపు తీసుకురానుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్హతలతో ఉన్న యువతకు ఈ పథకం వెలకట్టలేని అవకాశాలను కల్పిస్తుంది. పెద్దపత్తుల ఉద్యోగాలకు కాకుండా, ఎంట్రీ లెవెల్ ఉద్యోగాలకు ఇది మరింత ఉపయోగపడనుంది. ఫార్మల్ ఉద్యోగాల సంఖ్య పెరగడం వల్ల దేశంలో ఈపి ఎఫ్ ఓ సభ్యుల సంఖ్య బాగా పెరుగుతుంది. దీని వల్ల భవిష్యత్‌లో వారి జీవిత భద్రత పెరుగుతుంది, ఎందుకంటే పింఛన్, ఇన్సూరెన్స్ వంటి ప్రయోజనాలు ఈపి ఎఫ్ ఓ లో సభ్యత్వం కలిగి ఉన్నవారికి మాత్రమే లభిస్తాయి. ఇది పరోక్షంగా సామాజిక భద్రతను పెంపొందించడంలో ఒక పెద్ద అడుగు.

ప్రభుత్వం ఈ పథకానికి రూ.99,446 కోట్లు కేటాయించింది. ఇది మునుపెన్నడూ లేనివిధంగా ఒక ఉద్యోగ ప్రేరణ పథకానికి సమర్పించిన భారీ మౌలిక వనరుగా చెప్పవచ్చు. ఈ పథకం ద్వారా యువత ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచుకుంటారు. ఉద్యోగం పొందే వ్యక్తులకు మాత్రమే కాకుండా, వారి కుటుంబ సభ్యులకు కూడా ఇది నైతిక ప్రోత్సాహాన్ని కలిగిస్తుంది. భవిష్యత్‌లో కొత్త ఉద్యోగాలు కల్పించేందుకు మరిన్ని సంస్థలు ముందుకు రావడం వల్ల ఉద్యోగావకాశాలు వరుసగా పెరుగుతుంటాయి. ఉద్యోగంలో చేరిన వారిలో పాతుహోయిగా ఉండే వారిని గుర్తించి వారికి మరిన్ని సామర్థ్యాలను అభివృద్ధి చేసే శిక్షణలు కూడా ప్రభుత్వం అందించే అవకాశాలున్నాయి.

ఈ పథకం ద్వారా కంపెనీలు తాత్కాలికంగా కాకుండా స్థిరంగా ఉద్యోగులను నియమించేందుకు ప్రేరణ కలుగుతుంది. ప్రభుత్వం ఇచ్చే నెలవారీ ఆర్థిక మద్దతుతో సంస్థలపై భారం తగ్గుతుంది. ఇక ఉద్యోగులు, ప్రాథమిక ఆర్థిక అవగాహన శిక్షణ కూడా పొందడం వల్ల వారి భవిష్యత్తులో పొదుపు, పెట్టుబడి వంటి రంగాల్లో మంచి నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగుతుంది. ఈ పథకం ఉపాధి విషయంలో ఒక మార్గదర్శకంగా నిలవడం ఖాయం. ఇది కేవలం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషించనుంది. వ్యూహాత్మకంగా అమలవుతున్న ఈ పథకం, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల మధ్య భాగస్వామ్యానికి ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుంది.

## పి4 తో పేదరిక నిర్మూలన సాధ్యమయ్యేనా ?

డా ముచ్చుకోట. సురేష్ బాబు
9989988912

- ప్రభుత్వ-ప్రైవేట్-ప్రజల భాగస్వామ్యం ద్వారా "జీరో-పేదరికం"
- అగ్రశ్రేణి 10% మందికి "గోల్డెన్ ఫ్యామిలీస్" అని ముద్ర
- పేద 20% కుటుంబాలకు స్వచ్ఛందంగా మార్గదర్శకత్వ మద్దతు
- నిష్క్రియాత్మక గ్రహీతలుగా పేదలు దిగజార్చే అవకాశం
- అభివృద్ధి లక్ష్యం కంటే బ్రాండింగ్ కోసం ప్రచార ప్రక్రియ

ప్రభుత్వ-ప్రైవేట్-ప్రజల భాగస్వామ్యం ద్వారా "జీరో-పేదరికం" ఆంధ్రప్రదేశ్‌ను సృష్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించిన పి4 చొరవ కేవలం ఒక రాజకీయ కుట్ర తప్ప మరొకటి కాదు. ఇది సమ్మిళిత అభివృద్ధి వైపు ఒక విప్లవాత్మక అడుగుగా ప్రచారం చేయబడుతున్నప్పటికీ, వాస్తవానికి, ప్రస్తుత ఆర్థిక విధానాలు కొనసాగిస్తున్న క్రమబద్ధమైన దోపిడీ అలాగే లోతుగా పాతుకుపోయిన అసమానతలను ఇది దాచిపెడుతుంది. "పి4" మోడల్ ప్రవాస భారతీయులను, ముఖ్య నిర్వహణ అధికారులను, సెలబ్రిటీలు పారిశ్రామికవేత్తలతో సహా - సంపన్న జనాభాలో అగ్రశ్రేణి 10% మందిని "గోల్డెన్ ఫ్యామిలీస్" అని ముద్ర వేయబడిన పేద 20% కుటుంబాలకు స్వచ్ఛందంగా మార్గదర్శకత్వం మద్దతు ఇవ్వడానికి ప్రోత్సహిస్తుంది. "మార్గదర్శకులు" అని పిలువబడే ఈ మార్గదర్శకులు ఈ కుటుంబాల అభ్యున్నతిలో ఆర్థిక సహాయం, మార్గదర్శకత్వం వ్యక్తిగత ప్రమేయాన్ని అందించాలని భావిస్తున్నారు. వాస్తవానికి కథనం వెనుక ఉన్న నిజం మరింత ఆందోళనకరమైనది. ప్రభుత్వం సామాజిక న్యాయం ఆర్థిక సమానత్వాన్ని నిర్ధారించే ప్రాథమిక బాధ్యత విస్మరించింది. భూమి పునఃపంపిణీ, కార్మిక హక్కులు, న్యాయమైన వేతనాలు, ఆరోగ్య సంరక్షణ మెరుగైన విద్య వంటి పేదరిక మూలాలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక సంస్కరణలను అమలు చేయడానికి బదులుగా, ప్రభుత్వం ఇప్పుడు తన సంక్షేమ విధులు వ్యవస్థాగత అసమానతలపై తరచుగా నిర్మించబడిన ఉన్నత వర్గాలకు అవుట్‌సోర్స్ చేస్తోంది. ఇంకా దారుణంగా "బంగారు కుటుంబాలు" పేరుతో దాతృత్వాన్ని ఉన్నతంగా మార్చడం ద్వారా పాలన వైఫల్యాలను కప్పిపుచ్చే సాహసోపేతమైన ప్రయత్నంగా కనిపిస్తుంది. పేదరికం అనేది వ్యక్తిగత వైఫల్యం లేదా మార్గదర్శకత్వం లేకపోవడం వల్ల కాదుబీ ఇది దిగువన హక్కులు, అవకాశాలను నిరాకరిస్తూ పైభాగంలో మూలధన సంచితానికి అనుకూలంగా ఉండే విధానాల ఫలితం. చంద్రబాబు నాయుడు పి4 మోడల్ ఈ దోపిడీ వ్యవస్థను కూల్చివేసేందుకు కాదు, స్వచ్ఛంద సద్భావన ముసుగులో దానిని సంరక్షించడానికి రూపొందించబడింది. సంవత్సరాలుగా, ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక విధానాలు ధనవంతులు ధనవంతులు అయ్యే వ్యవస్థను పెంచి పోషిస్తున్నారు - క్రోనీ క్యాపిటలిజం, భూ కబ్జాలు, ప్రైవేటీకరణ, ప్రభుత్వ సంస్థల బలహీనత ద్వారా. ఇప్పుడు, అసమాన సంపదను కూడబెట్టిన అదే ఉన్నత వర్గానికి పేదలకు కొంత భాగాన్ని "తిరిగి ఇవ్వమని" అడుగుతున్నారు, ప్రభుత్వం ఈ అసమానత మూలాలను ఎదుర్కోవడానికి నిరాకరిస్తూ పక్క నుంచి ప్రశంసలు అందుకుంటోంది. పి4 వాడుక భాషలో "బంగారు కుటుంబాలు ," "మార్గదర్శకులు," "మెంటర్‌షిప్," "దత్తత" - భూస్వామ్య మరియు పోషక విధానాన్ని మోసం చేస్తుంది. పేదలు గౌరవం, జీవనోపాధి న్యాయం పొందే హక్కులు కలిగిన పౌరులుగా కాకుండా, దయ యొక్క నిష్క్రియాత్మక గ్రహీతలుగా దిగజార్చారు. నిజమైన సాధికారత దాతృత్వం ద్వారా సాధించబడదు, నిర్మాణాత్మక మార్పు ద్వారా. పి4 కార్యక్రమం వెనుక ఉన్న రాజకీయ ఉద్దేశ్యం ఇంకా ఆందోళనకరంగా ఉంది. ఈ స్వచ్ఛంద నమూనాను ప్రోత్సహించడం ద్వారా డిజిటల్ డాష్‌బోర్డ్‌లు కాల్ సెంటర్‌లతో అలంకరించబడిన సమీక్ష సమావేశాలను నిర్వహించడం ద్వారా, చంద్రబాబు నాయుడు లిస్వర్ణ ఆంధ్రఏ2047లి విజన్ కింద ఒక లెగసీ ప్రాజెక్ట్‌ను రూపొందించడానికి ప్రయత్నిస్తున్నారు.




అభివృద్ధి లక్ష్యం కంటే బ్రాండింగ్ కోసం ప్రచారం కోసం చేస్తున్న ప్రక్రియగా ఉంది. ఈ చొరవ 30 లక్షల "బంగారు కుటుంబాలను" గుర్తించడం గురించి మాట్లాడుతుంది, కానీ అది ప్రస్తావించడంలో విఫలమైనది ఏమిటంటే, ఈ కుటుంబాలు మొదట ఎలా పేదరికంలోకి వెళ్లిపోయాయో. ప్రజా పంపిణీ వ్యవస్థ, గ్రామీణ ఉపాధి హామీ, సహకార వ్యవసాయం, రాష్ట్ర నిధులతో నడిచే విద్య ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు ఏమయ్యాయి? పేదరికాన్ని తగ్గించే ఈ ప్రాథమిక విధానాలను ప్రభుత్వం ఎందుకు విస్మరించింది? అసమానతను పెంచే వ్యవస్థను కాపాడుతూ సంస్కరణల భ్రమను సృష్టించడానికి రూపొందించిన ప్రచారం. ఇది ప్రజా సంబంధాలలో ఒక అద్భుతం, పేదరిక తగ్గింపు కాదు. ప్రభుత్వం తనను తాను ప్రొవైడర్‌గా కాకుండా, ఫెసిలిటేటర్‌గా మార్చుకుంటూ, సంక్షేమానికి కొత్త నిర్వచనం చెబుతూ సంపన్నులను ఆహ్వానిస్తుంది. చంద్రబాబు నాయుడు గొప్ప ప్రకటనలు, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ప్రముఖులను అక్కున చేర్చుకోవడానికి ఉపకరిస్తాయి. ఇప్పటికీ పెట్టుబడి సహాయం అందక రైతు ఆత్మహత్యలు, పెరుగుతున్న నిరుద్యోగం, అస్తవ్యస్త విద్య వ్యవస్థ, అయ్యవార్లు లేక అఘోరిస్తున్న విశ్వవిద్యాలయాలు, గృహాలు లేని మురికివాడల నివాసితులు, ప్రాథమిక మౌలిక సదుపాయాలు కోల్పోయిన గ్రామీణ వర్గాలతో పోరాడుతున్న రాష్ట్ర వాస్తవాలను తుడిచివేయవు. ప్రవాసాంధ్రులు, కార్పొరేట్ పెట్టుబడిదారులు, కార్య నిర్వహణ అధికారులతో, ధార్మిక సంస్థల ప్రతినిధులతో పేదరికాన్ని నిర్మూలించలేము. పాలన నిజంగా జవాబుదారీగా మారినప్పుడు, సంపద పునఃపంపిణీ చేయబడినప్పుడు, ప్రజా సేవలు బలోపేతం చేయబడినప్పుడు, పేదలను దత్తత తీసుకోవడానికి "బంగారు కుటుంబాలు"గా కాకుండా, హక్కులు, గౌరవం, స్వరం కలిగిన సమాన పౌరులుగా చూసినప్పుడు మాత్రమే దీనిని పరిష్కరించవచ్చు. నినాదాలతో మనం కళ్ళుమూసుకోకూడదు. ఆంధ్రప్రదేశ్ యొక్క నిజమైన బంగారు భవిష్యత్తు మార్కెటింగ్ జిమ్మిక్కులలో కాదు, వ్యవస్థాగత మార్పులో ఉంది. అప్పటి వరకు, పి4 వంటి చొరవలు మోసపూరితమైనవని ప్రజలు గ్రహించాలి.

## మహిళల్లో కొత్త వెలుగు ఉచిత బస్సు ప్రయాణం....!

వాసంశెట్టి సుభాష్
కార్మిక శాఖ మంత్రి

ఆడపడుచులకు ఆయనే పెద్దన్న.. మహిళలు కన్న స్వప్నాలను నిజం చేస్తున్న కుటుంబ పెద్ద.. వనితలకు చేయి అందించి తోడుగా నిలిచే బంధువు ఆయన. నిన్నటి కష్టాలు మరచిపోయి చిరునవ్వులతో హాయిగా తమ కాళ్ళ మీద తాము నిలబడేటట్టు చేయాలనే తపన పడే నాయకుడు.. ఆయనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన ఉచిత బస్ ప్రయాణం హామీ అమలు దిశగా చంద్రబాబునాయుడు అడుగులు వేస్తున్నారు. ఉచిత బస్సు ప్రయాణం మహిళా సాధికారతకు మార్గమన్న ఏకైక లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. నాలుగు గోడల మధ్య ఇంటికే బందీ అయిన మహిళలకు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్ళే స్వేచ్ఛ ఉచిత ఆర్టీసీ బస్సు వల్ల లభించనుంది. గ్రామీణ, పేద, మధ్య తరగతి మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఉండదు. బాల్యంలో తండ్రి, పెళ్ళి అయ్యాక భర్త, వృద్ధాప్యంలో కన్న బిడ్డలపై ఆధారపడి ఉండాలి. ఏ అవసరానికి ఎక్కడికి వెళ్ళాలన్నా, ముందే మొరపెట్టు కోవాల్సిందే. ఆర్థిక పరిస్థితి అనుకూలించి అవసరమైన డబ్బులు ఉంటేనే మహిళలు ఇంట్లో నుంచి వెళ్ళ గలుగుతారు. ఈ బానిస బంధాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా బద్దలు కొట్టారు. ప్రయాణం చైతన్యానికి మొదటి మెట్టు. స్త్రీలు స్వేచ్ఛగా ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం వారి జీవితాల్లో అనేక ఆశలు రేకెత్తిస్తోంది.

రాష్ట్రంలోని మహిళలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉచిత బస్సు ప్రయాణానికి ముహూర్తం ఖరారైంది. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణానికి శ్రీకారం చుట్టనున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు దాటినా ఇంకా 50 శాతం ఆడవాళ్లు వంటింటికే పరిమితమై ఉన్నారు. బయట సమాజం గురించి అభివృద్ధి చెందుతున్న విజ్ఞానం గురించి, ప్రపంచంలో జరుగుతున్న సరికొత్త మార్పుల గురించి తెలియని మహిళలు నేడు జనాభాలో సగం మంది ఉన్నారు. ఈ పరిస్థితుల్లో పుణ్యక్షేత్రాల సందర్శనతో పాటు విజ్ఞాన విహారాన్ని కూడ మహిళలకు ఈ ఉచిత బస్సు ప్రయాణ పథకం దరి చేరుస్తుంది. అడ్డకూలీలు,




వ్యవసాయ కూలీలు, నిరుపేద మహిళలు, ప్రైవేట్ ఉద్యోగాలు చేసే మహిళలు తమ సంపాదనలో ఎక్కువ శాతం ప్రయాణినికే ఖర్చు పెట్టేవారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రస్తుతం వీరికి ఉపశమనం కలిగిస్తుంది. మంచి కూలి దొరుకుతుందంటే దూరం పోవడానికి ఇక వెనుకాడరు. అదే విధంగా పేద మహిళలు ఉచిత బస్సు సౌకర్యంతో ఆర్థికంగా ఎంతో మేలు పొందుతారు. పేద,మధ్య తరగతి మహిళలకు ఉపాధి మార్గాలు తెరచే విధంగా చంద్రబాబు నాయుడు చేశారని చెప్పవచ్చు. ఉచిత బస్సు ఫథకం చేయాలనే కూటమి ప్రభుత్వం లక్ష్యం ప్రశంసనీయమైన చొరవే. ఎందుకంటే ఇది మహిళల ఆర్థిక స్వావలంబన మెరుగుపరచడం కోసం దోహదపడుతుంది. అయితే ఇది కూటమి ప్రభుత్వానికి గణనీయమైన ఆర్థిక చిక్కులు కలిగిస్తుంది. కాని ఆ చిక్కులను అధిగమించే దిశగా ఆలోచన చేయడమే చంద్రబాబు నాయుడు రాజకీయ చతురతకు అద్దం పడుతుంది.

ఆర్టీసీకి భారం కాకుండా ఇతర మార్గాలను అన్వేషించే విధంగా కార్యాచరణ ప్రణాళికలను సిద్దం చేస్తున్నందున చంద్రబాబు ధైర్యంగా ముందడుగు వేయగలిగారు. ఈ పథకం విధివిధానాలపై దాదాపు ప్రభుత్వానికి స్పష్టత ఉంది. ప్రయాణ దూరం కేటాయింపు బస్సులపైన ఆర్టీసీ అధికారుల నుంచి ప్రభుత్వం వివరాలు సేకరించింది. జిల్లా పరిధిలో మాత్రమే మహిళలు ఉచితంగా ప్రయాణించేలా ఈ పథకం అమలుకు సన్నాహాలు చేస్తున్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల పరిధిలో ప్రస్తుతం ఏ కేటగిరి బస్సులు ఎన్ని తిరుగుతున్నాయి ఎంత మంది ప్రయాణం చేస్తున్నారనే వివరాలను ప్రభుత్వం ఇప్పటికే సేకరించింది. గ్రామీణ ప్రాంతాల్లో తిరిగే పల్లె వెలుగు, అల్ట్రాపల్లె వెలుగుతో పాటు విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో తిరిగే సిటీ ఆర్డినరి బస్సుల్లో 88శాతం ప్రయాణీకులు ఉమ్మడి జిల్లాల పరిధిలోనే రాకపోకలు సాగిస్తున్నట్టు తేలింది. 12 శాతం బస్సులు మాత్రమేపొరుగున ఉన్న జిల్లాలకు తిరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాల్లో ఈ లెక్కలు పరిశీలించిన తర్వాత ఉమ్మడి జిల్లా పరిధి ప్రాతిపదికగా ఈ పథకం అమలు చేయాలనే నిర్ణయానికి కూటమి సర్కారు వచ్చినట్టు సమాచారం. ఆర్టీసీలో ప్రస్తుతం 11,449 బస్సులు ఉన్నాయి. ఇందులో పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటి ఆర్డినరీ బస్ లు కలిపి 6,561 ఉన్నాయి. ఇవన్నీ ఎక్కువ ఉమ్మడి జిల్లాల్లోనే రాకపోకలు సాగిస్తున్నాయి. 1,897 ఎక్స్ ప్రెస్ , మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులున్నాయి. ఈ లెక్కన పొరుగు జిల్లాలకు 8.5శాతం మంది మాత్రమే ప్రయాణిస్తున్నారు. కాగా 91.5 శాతం ఉమ్మడి జిల్లాలోనే ప్రయాణిస్తున్నట్టు తేలడంతో ఉమ్మడి జిల్లాల పరిధిలోనే ఈపథకం అమలు కానుంది. అలాగే ఈ పథకం అమలు గ్రామీణ, సిటీ ఎక్స్ ప్రెస్ బస్సులకు పరిమితం చేయనున్నారు. ఈ బస్సుల్లో రోజుకు 16.11 లక్షల మంది మహిళలు ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ పథకం అమలు చేస్తే వారి సంఖ్య 26.95 లక్షలకు చేరుతుందని అంచనా. అంటే నిత్యం సగటున 10.84 లక్షల మంది ప్రయాణీకులు పెరుగుతారని భావిస్తున్నారు. విజయవాడ, విశాఖపట్నం తిరిగే సిటి బస్సుల్లో మాత్రం వారానికి 4 సార్లు రాకపోకలు సాగిస్తారని అంచనా వేస్తున్నారు. మొత్తంగా ఉమ్మడి జిల్లా పరిధిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు ద్వారా ఆర్టీసీకి నెలకు రూ.242 కోట్లు భారం పడుతుందంటున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల నష్టపోయిన ఆదాయాన్ని ప్రభుత్వం ఆర్టీసీకి భర్తీ చేయాల్సి ఉంటుంది. కార్పొరేషన్ నిర్వహణ ఖర్చులలో ఇంధనం, నిర్వహణ సిబ్బంది జీతాలు ,ఇతర ఓవర్ హెడ్ ఖర్చులు ఉంటాయి. ప్రయాణీకులు బస్సు ఛార్జీలు చెల్లించకపోయినా వీటిని భరించాలి. ఇప్పటికే ఆర్టీసీ ఆదాయ నష్టాలను కూడ బెట్టుకుందనేది నిర్వివాదాంశం. మార్పులతో కొత్త రూపులు....!! రాష్ట్రంలోని అన్ని ప్రయాణికుల ప్రాంగణాల్లో కొత్త రూపులు దిద్దుకుంటున్నాయి. ఉచిత ప్రయాణంలో ప్రయాణికులు ఇబ్బందిపడకుండా ముందస్తు సన్నహాలు చేస్తున్నారు. అలాగే ఆర్టీసీ బస్ ప్రాంగణాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించారు. రద్దీ తరుణంలో పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల అవసరాలు, లైటింగ్, గాలిపంకాలు అదనంగా ఏర్పాటు, తాగునీటి సౌకర్యంపై దృష్టి పెట్టారు.



# మంగళగిరి ఎయిమ్స్‌లో ట్రామా సెంటర్-ఎంపీ బాలశౌరి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మంగళగిరి ఎయిమ్స్ లో ట్రామా సెంటరు ఏర్పాటు చేయాలని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు బాలశౌరి కోరారు. శుక్రవారం ఢిల్లీ లో జరిగిన పార్లమెంట్ సమావేశాలలో మంగళగిరి ఎయిమ్స్ సేవలను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ట్రామా సెంటరు ఏర్పాటు చేయాల్సిన అవశ్యకత ఉందని తెలిపారు. అక్కడ పనుల వేగవంతమైన పురోగతి ప్రశంసనీయంగా ఉందని, 25 లక్షల అవుట్ పేషెంట్ కన్సల్టేషన్లను సాధించడం ప్రజాదరణను సూచిస్తుందని తెలిపారు.ఇన్ పేషెంట్ సేవలలో కూడా ఇదే ధోరణి కొనసాగాలని, మెడికల్ విద్యా రంగంలో కూడా రాణించాలని, మంగళగిరి ఎయిమ్స్ జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థగా మార్పులలో లక్ష్యాన్ని సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మంగళగిరి ఎయిమ్స్ లో రోగుల యొక్క సేవల కోసం అనేక విభాగాలను ప్రారంభించడం, అనేక సౌకర్యాలను ఏర్పాటు చేయడం మంచిదేనని చెబుతూ, ట్రామా సెంటర్ ఏర్పాటు చేయబడలేదని, ఎందుకంటే ఎయిమ్స్ సంస్థ జాతీయ రహదారికి చాలా దగ్గరగా ఉందని, ఈ ప్రాంతంలో అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఆపద సమయంలో ఇది చాలా కీలకమైనది, ముఖ్యమైనదని కాబట్టి, ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి, కేంద్ర ఆరోగ్య మంత్రిని బాలశౌరి కోరారు.

# మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్

● కొత్తగా 1.09 లక్షల స్పౌజ్ పింఛన్లకు రూ.520 కోట్లు ● త్వరలో కడప స్టీల్ప్లాంట్ పనులు చేపడతాం...2029 నాటికి ఉత్పత్తి ● ఘరానా మోసగాడు జగన్ ● మహిళను బూతులు తిడితే మందలించాల్సింది పోయి ఇంకా తిట్టమని ప్రోత్సహిస్తున్నాడు ● చెడగొట్టడానికి, పడగొట్టడానికే వైసీపీ ఉంది ● సొంత టీవీ, పత్రికలో తప్పుడు ప్రచారాలు ● జమ్మలమడుగు ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు ● పేదల సేవ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం ● ప్రజావేదికకు ఆటోలో వెళ్లిన చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చేనేతలకు చేయూతనిచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు నిర్ణయాన్ని వెల్లడించారు. శుక్రవారం కడప జిల్లా జమ్మలమడుగులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో సీఎం ఈ ప్రకటన చేశారు. పవర్ లూమ్స్ ఉన్నవారికి 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్ ఉన్నవారికి 200 యూనిట్ల మేర విద్యుత్ను ఉచితంగా అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈనెల 7వ తేదీన అంతర్జాతీయ చేనేత దినోత్సవం రోజు నుంచి ఈ పథకం అమల్లోకి రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించడంతో పాటు పెట్టుబడుల కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తన సింగపూర్ పర్యటన విశేషాలను చెప్పారు. ఇదే సమయంలో వైసీపీ విధానాలను ఎండగట్టారు. చంద్రబాబు మాట్లాడుతూ... "రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు, రాష్ట్ర బ్రాండ్ పెంచేందుకు సింగపూర్ వెళ్లొచ్చాను. నేను ఎక్కడ ఉన్నా ఒకటో తేదీన పేదల సేవలో పాల్గొనేలా చూసుకుంటున్నాను. అవసరమైతే నా కార్యక్రమాలు వాయిదా వేసుకుంటాను. ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏదో మొక్కుబడిగా కాకుండా ఒక బాధ్యతగా చేస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి రూ.33 వేలకోట్లు వెచ్చిస్తున్నాం. దేశవ్యాప్తంగా పెన్షన్ల కోసం ఇంతపెద్ద మొత్తంలో ఖర్చు చేసేది ఏపీనే. మన రాష్ట్రం తర్వాత తెలంగాణ రూ. 8,170 కోట్లు, కేరళ రూ. 7,295 కోట్లు, హర్యానా రూ.7,194 కోట్లు, వెస్ట్ బెంగాల్, 5,460 కోట్లు, రాజస్థాన్, రూ.5,160 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నారు. 1,08,499 మందికి కొత్తగా వితంతు పెన్షన్లు ఇచ్చేందుకు రూ.43.40 కోట్లు విడుదల చేశాం. రెండు నెలల పాటు పింఛన్లు తీసుకోకపోయినా మూడు నెలలో కలిపి ఒకేసారి ఇస్తున్నాం. ఆస్పత్రుల్లో ఉన్న 14,703 మందికి, వృద్ధాశ్రమాల్లో ఉన్న 20,587 మందికి, ఒక సచివాలయ పరిధి నుంచి మరో సచివాలయ పరిధికి వెళ్లిన 31,496 మందికి, హాస్టళ్లలో ఉంటున్న దివ్యాంగ విద్యార్థులకు 3,683 మందికి ఇస్తున్నాం. ఇవి కాకుండా ఈ నెల నుంచి కొత్తగా 1.09 లక్షల మందికి స్పౌజ్ ఫించన్లు అందిస్తున్నాం. దీనికోసం రూ.520 కోట్లు ఖర్చు పెడుతున్నాం' అని సీఎం వివరించారు.

**చెడగొట్టడం తేలిక..నిలబెట్టడమే కష్టం :** 'దేన్నైనా చెడగొట్టడం, పడగొట్టడం చాలా తేలిక...నిలబెట్టడమే చాలా కష్టం. విధ్వంసం చేయడం నిమిషం పని. గత ఐదేళ్లు అదే జరిగింది. కేంద్రం ప్రాయోజిత పథకాలు నిలిపేశారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. మే నెలలో జరిగిన మహానాడు వేదికగా కడప స్టీల్ ప్లాంట్ పనులు మొదలు పెడతామని చెప్పాం. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు జిందాల్ సంస్థ ముందుకొచ్చింది. రూ.4,500 కోట్లతో తొలి దశ, రూ.11,850 కోట్లతో రెండో దశ పనులు చేపడుతుంది. 2029 కల్లా ఉత్పత్తి ప్రారంభిస్తుంది. ఈ ప్రాజెక్టు వస్తే జమ్మలమడుగుతో పాటు పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాం. సాస్కి పథకం కింద రూ.80 కోట్లతో కేంద్ర పర్యాటకశాఖ పనులు చేపడుతోంది. అందమైన లోయలున్న గండికోటను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతాం. 100 అడుగుల ఎత్తులో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం ఏర్పాటు చేస్తాం. ఓవైపు గండికోట, మరోవైపు ఒంటిమిట్ట మధ్యలో కడప దుర్గా...ఈ మూడింటిని అనుసంధానం చేస్తే పర్యాటకంగా సీమ అభివృద్ధి చెందుతుంది' అని సీఎం వివరించారు.

**నాలుగు ఉమ్మడి జిల్లాలకు సాగునీరు :** 'రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటున్నాం. నాడు హంద్రీనీవా, గాలేరి నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. తెలుగుగంగ ద్వారా సీమకు నీళ్లిచ్చాకే చెన్నైకి వెళతాయని చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్. హంద్రీనీవా పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించే ఈ ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం. హంద్రీనీవా ప్రాజెక్టుకు ఒక్క ఏడాదినే రూ.3,890 కోట్లు ఖర్చు చేశాం. జూలైలోనే మల్యాల ఎత్తిపోతల నుంచి సీమ జిల్లాలకు నీరు విడుదల చేశాం. ఫేజ్ 2 పనులు త్వరలో పూర్తిచేసి కడప జిల్లాలో 37,500 ఎకరాలకు సాగునీరు అందిస్తాం. గండికోట ప్రాజెక్టు ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తి చేశాను.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**జగన్ ఘరానా మోసగాడు :** 'వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘరానా మోసగాడు. సొంత పత్రిక, టీవీని అడ్డంపెట్టుకుని తప్పుడు ప్రచారాలతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. సాక్షి మీడియాను అనుసరిస్తే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్టే. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడిన మందలించాల్సిందిపోయి...ఇంకా నోటికొచ్చినట్టు మాట్లాడాలని ప్రోత్సహించడాన్ని ఏమనాలి.? పార్టీ అధినేతగా ఉన్న వ్యక్తి తన పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలను క్రమశిక్షణలో ఉంచాలి. వైసీపీ వాళ్లు దుష్ప్రచారం చేస్తుంటారు. ఆనాడు వివేకానందరెడ్డికి గుండెపోటు అని సాక్షిలో వేశారు. తర్వాత గొడ్డలిపోటు అని తేలింది. నా చేతిలో కత్తిపెట్టి నేను చంపించానని రాశారు. బంగారుపాళ్యం పర్యటన దృశ్యాలను నెల్లూరు పర్యటన దృశ్యాలతో కలిపి భారీగా జనం వచ్చినట్లు చూపించారు. జిమ్మిక్కులతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు. ప్రజలను మభ్య పెట్టి, మోసం చేసి అసౌర్యం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం' అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

**సీమ పారిశ్రామికాభివృద్ధికి రోడ్ మ్యాప్ :** 'పారిశ్రామికంగా సీమ అభివృద్ధి కోసం పూర్తిస్థాయి రోడ్ మ్యాప్ తయారుచేశాం. సాగుకు ప్రాధాన్యం ఇస్తూనే పరిశ్రమల రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. ఆటోమొబైల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ఈ ప్రాంతంలో నెలకొల్పేలా అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం.



ఓర్వకల్లు-లేపాక్షి మధ్య ఎలక్ట్రానిక్, డిఫెన్స్, ఏరో స్పేస్ పరిశ్రమలను తెస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్ల కోసం రూ.5,000 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కర్నూలు, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ వస్తే దేశానికి కావాల్సిన డ్రోన్స్ అన్నీ ఇక్కడే తయారవుతాయి. ఆర్ అండ్ బీ రోడ్లన్నీ బాగుచేస్తాం. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ మాత్రమే కాకుండా రూ.43,604 కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. గ్రీన్ ఎనర్జీలో రూ.44 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం రూ.12,441 కోట్లకు పైగా ఖర్చు చేయగా గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. అవుకు, జీడిపల్లి, మారాల, చెర్లోపల్లి, గండికోట, బ్రహ్మంసాగర్, మైలవరం ప్రాజెక్టులు పూర్తి చేసింది టీడీపీనే. సముద్రంలోకి పోయే నీటిని మనం వాడుకుంటే ఏపీ, తెలంగాణలో కరువు ఉండదు. అదృష్టవశాత్తు రాష్ట్రంలో రిజర్వాయర్లు ఉన్నాయి. వాటిలో నీరు నిల్వ పెట్టుకుంటే సాగుకు ఇబ్బంది ఉండదు. సీమను హార్టికల్చర్ హబ్ గా తయారుచేసే కార్యక్రమానికి టీడీపీనే శ్రీకారం చుట్టింది. దీని వల్ల రైతుల ఆదాయం పెరుగుతోంది' అని సీఎం తెలిపారు.

**రేపే అన్నదాత సుఖీభవ :** '2024 ఎన్నికల్లో ప్రజలు అద్భుత విజయం అందించారు. సుపరిపాలనలో తొలిఅడుగు వేశాం. కేంద్ర సాయంతో కలిపి ఒక్కో రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని చెప్పాం. చెప్పినట్టే రేపు అన్నదాత సుఖీభవ కింద రైతులందరికీ డబ్బు జమ చేస్తాం. కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కో రైతుకు రూ.5 వేలు చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేస్తాం. గత ప్రభుత్వం రూ.12,500 ఇస్తామని రూ.7,500 ఇచ్చింది. మన ప్రభుత్వం దాన్ని రూ. 14,000 వేలకు పెంచింది. ఏది రైతు ప్రభుత్వమో, ఏది రైతు వ్యతిరేక ప్రభుత్వమో ప్రజలే నిర్ణయించుకోవాలి. అలాగే 90 శాతం సబ్సీడీతో డ్రిప్ ఇరిగేషన్ ఇస్తే గత ఐదేళ్లలో దాన్ని నిలిపేశారు. ఈనెల 15వ తేదీ నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం' అని సీఎం ప్రకటించారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో 12 చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ కోసం రూ.30 కోట్లు విడుదల చేస్తాం. జమ్మలమడుగు, ఎర్రగుంట్ల మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.30 కోట్లు మంజూరు చేస్తాం. గండికోట రిజర్వాయర్ ముంపు బాధితులను ఆదుకుంటాం' అని భరోసా ఇచ్చారు.

**లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన సీఎం :** జమ్మలమడుగు మండలం, గూడెంచెరువు గ్రామంలో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సీఎం ప్రజావేదిక కార్యక్రమానికి హాజరయ్యే ముందు పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. ఉల్సాల అలివేలమ్మ అనే లబ్ధిదారు ఇంటికెళ్లి వితంతు పెన్షన్ అందించారు. కాసేపు వారితో ముచ్చటించారు. అలివేలమ్మ ఇంట్లో ఉన్న చేనేత మగ్గాన్ని పరిశీలించారు. ఆమెకు పింఛను అందజేసి ఇంటినుంచి బయటకు వస్తున్న సమయంలో పక్షవాతంతో బాధపడుతున్న వెలిగండ్ల మునీంద్ర తనకు పింఛను మంజూరు చేయాలని అభ్యర్థించారు. అతని పరిస్థితిని చూసిన సీఎం చంద్రబాబు తక్షణమే మునీంద్రకు పింఛను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ను ఆదేశించారు. అనంతరం అక్కడి నుంచి ఆటోడ్రైవర్ జగదీష్ ఆటోలో ప్రజావేదికకు చేరుకున్నారు.

# హామీల అమల్లో విఫలమైన కూటమి..

● కూటమి పాలనలో పడకేసిన పాలన ● బ్రిటీష్ పాలన కంటే దుర్మార్గంగా కూటమి ప్రభుత్వం ● ఫీజులు చెల్లించక విద్యార్థులు అవస్థలు ● గత ప్రభుత్వంపై నెపం వేస్తున్న మంత్రులు ● మీ మెడలు వంచి హామీలు అమలు చేయిస్తాం ● ప్రభుత్వాన్ని నిలదీసిన బొత్స



సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : ప్రజలకిచ్చిన హామీల అమల్లో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆగ్రహంవ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బాధ్యతగల ప్రతిపక్షంగా ఒత్తిడి చేస్తే తప్ప హామీలు అమలుకు ముందుకు రావడం లేదని మండిపడ్డారు. విశాఖపట్నం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... కేవలం వైయస్సార్సీపీ ఒత్తిడి ఫలితంగానే అమ్మఒడి అరకొరగా వాయిదాల పద్దతిలో అమలు చేయగా.. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు పథకం అమలుకు మందుకు వచ్చిందని స్పష్టం చేశారు. మరోవైపు రాష్ట్రంలో శాంతిభద్రతలు పరిరక్షణలో ప్రభుత్వం పూర్తిగా విఫలం కాగా, పాలన పూర్తిగా పడకేసిందని ఆక్షేపించారు. వైయస్సార్సీపీ నేతలను అక్రమ కేసుల్లో జైల్లో పెడితే వారిని పరామర్శించడానికి వెళ్లిన జగన్మోహన్ రెడ్డి పర్యటనపై అడుగడుగునా బ్రిటీష్ పాలన తరహాలో ఆంక్షలు విధించాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. అయినా ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తు తరలి రావడంతో భరించుకోలేని మంత్రులు సహనం కోల్పోయి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన తప్పు పట్టారు.రాష్ట్రంలో ఎక్కడ చూసినా మహిళలపై అత్యాచారాలు, హత్యలు సాధారణమయిపోయాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయి. పాలన అనేది ఎక్కడా కనిపించడం లేదు. బ్రిటీష్ పాలన కంటే కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. ఒక వేలు ఎదుట వారిపై చూపిస్తే... మిగిలిన నాలుగు వేళ్లు మీ వైపు చూపిస్తున్నాయన్న విషయం మర్చిపోవద్దు.గతంలో ఎప్పుడూ లేని విధంగా విశాఖలో ఇటీవల కాలంలో డ్రగ్స్ పట్టుబడ్డాయి. . కూటమి పాలనలో ప్రభుత్వంపైనా, పోలీసులపైనా భయం లేకుండా పోయింది. విశాఖలో నడిరోడ్డుపై హత్యలు జరుగుతున్నా చర్యలు ఉండడం లేదు. లూలు సంస్థకి భూమి కేటాయించడం చూస్తుంటే ప్రభుత్వ దోపిడీ కనిపిస్తుంది. ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు భూములు కేటాయిస్తోంది. బహిరంగ మార్కెట్ లో వాళ్లు పెట్టిన పెట్టుబడి చాలా తక్కువ. కానీ వాళ్లకు ఎక్కడా లేని విధంగా 99 సంవత్సరాలకు లీజు ఇస్తున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మేలు చేయాలనుకుంటే బహిరంగ వేలం వేసి లీజు ఇవ్వచ్చు కదా. కానీ లీజుల పేరుతో ప్రభుత్వం దోపిడీ చేస్తోంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఏడాది కావస్తున్నా ఇచ్చిన హామీల అమలుకే ఈ ప్రభుత్వానికి దిక్కు లేకుండా పోయింది. పీ-4 పేరుతో ఉద్యోగులు, ఉపాధ్యాయులను పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలని చెబుతున్నారు. మీరిచ్చిన హామీలను అమలు చేయలేక.. మీ చేతగానితనాన్ని కప్పిపుచ్చు కోవడానికి ఆడలేక మద్దెలు ఓడు అన్నట్టు మా మీద విమర్శలు చేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రూ.143 కోట్లు చెల్లించమన్నందుకే సింగపూర్ కంపెనీ వెళ్లిపోయిందని చెబుతున్నారు. రూపాయి పెట్టుబడి లేకుండా 58 శాతం వాళ్లకు, 42 రాష్ట్ర ప్రభుత్వానికి వాటా చెందేలా మీరు గతంలో అగ్రిమెంట్ చేసుకున్నమాట వాస్తవం కాదా. ఏ కార్యక్రమమైనా ప్రభుత్వం పారదర్శకంగా చేస్తే కచ్చితంగా సమర్థిస్తాం. తప్పుడు విధానాలను ప్రతిపక్షంగా **ఎందుకు సమర్థిస్తాం.?** ఫీజులు చెల్లిస్తే తప్ప సర్టిఫికెట్లు ఇవ్వమని కాలేజీలు చెబుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిందని చెబుతున్నారు. ఈ ఏడాదిన్నర కాలంలో మీ ప్రభుత్వం కేవలం రూ.700 కోట్లు విడుదల చేసింది పిల్లల భవిష్యత్తును పణంగా పెడుతున్నారు. రాజకీయ కారణాలతో పిల్ల భవిష్యత్తును పాడుచేస్తున్నారు. ఈ ప్రభుత్వానికి సొంత డబ్బా కొట్టి ప్రచారం చేసుకోవడం తప్ప ప్రజల బాగోగులు పట్టడం లేదని బొత్స సత్యనారాయణ ఆక్షేపించారు.ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు, శాసనమండలి సభ్యులు పెనుమత్స వీరవెంకట సూర్యనారాయణరాజు (సురేష్ బాబు) తదితరులు పాల్గొన్నారు.

# పునరు జ్జీవం దిశగా గుంటూరు మానస సరోవరం

● పి పి పి పద్ధతిన అభివృద్ధికి సన్నాహాలు ● జిఎంసి ఆధ్వర్యంలోకు ఏర్పాట్లు ● కూటమి ప్రభుత్వ చొరవకు ప్రజలు హర్షం ● గుంటూరు నగరంలో అభివృద్ధి పనులపై కేంద్రమంత్రి. సమీక్ష ● రూ.2 కోట్లతో బిఆర్ స్టేడియం అభివృద్ధి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎన్టీఆర్ మానస సరోవరం.ప్రాజెక్ట్ పునరుజ్జీవం గుంటూరుకు గర్వకారణం కావాలని కేంద్ర కమ్యూనికేషన్, గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు శుక్రవారం గుంటూరు సమీపంలోని మానస సరోవరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా. ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం పర్యావరణ పరిరక్షణకు, పర్యాటక అభివృద్ధికి, ప్రజల జీవనశైలిలో మార్పునకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. గుంటూరు శివారులోని ఎన్టీఆర్ మానసరోవర్ పార్కును స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ గారితో కలిసి పెమ్మసాని చంద్రశేఖర్ శుక్రవారం పరిశీలించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం, పవన్ కళ్యాణ్ , ఐటీ మంత్రి, నారా లోకేష్ కలిసి నిర్మించిన కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అభివృద్ధి లక్ష్యాలు విజయవంతం కావాలని కోరారు గుంటూరులో పలు చారిత్రక ప్రాజెక్టులు తెరమీదికి వస్తున్నాయి.
ప్రజల తరపున, ముఖ్యంగా పేద ప్రజల తరపున ఈ నేతల నిబద్ధతకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను." అని అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బాగానే అభివృద్ధి పొందిన మానససరోవర్, తదుపరి ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల పిచ్చిమొక్కలతో నిండి, నీటి నిల్వలు తగ్గిపోయాయి, రహదారులు మూసుకుపోయాయి. ఒకప్పుడు విజయవాడ నుంచి కూడా ప్రజలు వారాంతం కుటుంబ, స్నేహిత సమేతంగా వచ్చి నందించేవారు. ఉన్న ఈ ప్రాంతాన్ని తిరిగి పునరుద్ధరించేందుకు ఇప్పుడు కూటమి ప్రభుత్వం నూతనంగా కసరత్తు ప్రారంభించింది అని చెప్పారు..గుంటూరు నగరానికి సమీపంలో సుమారు 50 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ చెరువును సుస్థిరంగా అభివృద్ధి చేయాలంటే దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం. ప్రభుత్వాలు మారినా, అభివృద్ధి పనులు ఆగకుండా ఉండాలంటే, ప్రైవేట్ భాగస్వామ్యం మోడ్ లో అమలు చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఈ విధానం ద్వారా ప్రాజెక్టులకు పెట్టుబడిదారులు వస్తే, వారికి తగిన ఆదాయ మార్గాలు, లాంగ్టర్మ్ లీజులు కల్పించాలన్న దిశగా ప్రణాళిక రూపొందిస్తున్నారు.ఈ సందర్భంగా గుంటూరు నగర.కార్పొరేషన్. ఓ ఐ.ప్రక్రియను ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.
నారా చంద్రబాబు నాయుడు ప్రతీ నియోజకవర్గంలో ఐదారు ప్రాజెక్టులను ఈ విధంగా అభివృద్ధి చేయాలని సూచించారు. తాము దాని ప్రకారం ప్రాధాన్య ప్రాజెక్టులపై దృష్టి సారిస్తున్నాం," అని డా. పెమ్మసాని తెలిపారు.పత్రికా సమావేశంలో ఆయన స్పష్టంగా పేర్కొన్నట్లు – "ఇక్కడ అభివృద్ధికి ఆసక్తి ఉన్న ఇన్వెస్టర్లు, బంగారు కుటుంబాల దాతలు, మంచి డి పి ఆర్ లు ఉన్నవారు కమిషనర్ కి లేదా మేయర్ కి సమర్పించాలి చెప్పారు ప్రజామోదం, ప్రభుత్వానికి సానుకూలంగా ఉంటే తప్పకుండా వాటిని ఫెసిలిటేట్ చేస్తాం.
ఇది చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి, గుంటూరు ప్రజలకు ఉపయోగపడే చారిత్రక అవకాశం. ఉందన్నారు "మానససరోవర్ను సిటీలోనే ఉన్న ఒక ఆహ్లాదకరమైన పర్యాటక గమ్యంగా, పర్యావరణ దృష్టికోణంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. బంగారు కుటుంబాల మాదిరిగా దాతలు ముందుకు రావాలి," అని డా. పెమ్మసాని చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసిర్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం లో అధిక శాతం ప్రజలు పేదలు, మధ్యతరగతి వారే నివసిస్తున్నారు. అలాంటి ప్రజల మౌలిక వసతుల ఏర్పాటు కోసం కూటమి ప్రభుత్వం సర్వతా కృషి చేస్తుందన్నారు.. అందులో భాగంగా ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న పెమ్మసాని ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మానసరోవర్ ను పరిశీలించడం జరిగింది.
అభివృద్ధి అనేది నిర్విరామంగా ఇక్కడ కొనసాగాలంటే పి పి పద్ధతినే సాధ్యమవుతుందని అందరూ కలిసి నిర్ణయించాము. అందరం కలిసి మానససరోవర్ ను అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, పలువురు కార్పొరేటర్లు., తెదేపా నాయకులు పాల్గొన్నారు.

**ప్రతి అభివృద్ధి పనిని నిత్యం పర్యవేక్షిస్తా**

గుంటూరు నగరాభివృద్ధి అనేది ఒక లక్ష్యం కాదు, ఇది నా ప్రత్యేక బాధ్యత. ప్రతి 3-4 వారాలకు పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులపై మేయర్ , ఇద్దరు ఎమ్మెల్యేలు, జిఎంసి కమిషనర్, కార్పొరేటర్లు, అధికారులతో కలిసి సమీక్ష నిర్వహిస్తున్నాం.
అని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయమంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు.గుంటూరు నగర అభివృద్ధి కార్యక్రమాల గురించి స్థానిక ఎమ్మెల్యేలైన మహమ్మద్ నసీర్ అహ్మద్ గారు, రామాంజనేయులు గారు గల్లా మాధవి గారితో కలిసి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని జి ఎం సి కార్యాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు.

# లిక్కర్ కేసులో నిందితులకు బెయిల్ నిరాకరణ

## ఆగస్టు 13 వరకు రిమాండ్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : లిక్కర్ కేసులోని నిందితులకు బెయిల్ మంజూరు కాలేదు. వాటి పిటిషన్లు ఏసీబీ కోర్టు పరిశీలించిన తరువాత ఆగస్టు 13వ తేదీ వరకు వారికి రిమాండ్ పొడగించింది. కేసులో 12 మంది నిందితులు శుక్రవారం విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరయ్యారు. తమకు బెయిల్ కావాలని వీరు న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశారు. నిందితులు వేసిన పిటిషన్లపై న్యాయస్థానం ఇవాళ విచారణ చేపట్టింది. 12 మంది నిందితుల పిటిషన్లని కోర్టు వాయిదా వేసింది. ఈ సందర్భంగా నిందితులకి ఈనెల(ఆగస్టు)13 తేదీ వరకు ఏసీబీ కోర్టు రిమాండ్ పొడిగించింది. కోర్టు విచారణ అనంతరం రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డిని రోడ్డు మార్గం ద్వారా రాజమండ్రి కేంద్రకారాగారానికి తరలించారు. బాలాజీ, నవీన్‌లను గుంటూరు సబ్ జైలుకు తరలించారు. మిగిలిన తొమ్మిది మంది నిందితులని విజయవాడ జిల్లా జైలుకి పోలీసులు తరలించారు.అయితే, లిక్కర్ స్కాం కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లని ఏసీబీ కోర్టు వాయిదా వేసింది. ఈ కేసులో ఏ31 ధనుంజయ రెడ్డి, ఏ32 కృష్ణమోహన్ రెడ్డి, ఏ33 బాలాజీ గోవిందప్ప బెయిల్ పిటిషన్లు ఈ నెల 4వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని సిట్‌కు ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో ఏ35 బాలాజీ యాదవ్, ఏ36 నవీన్ కృష్ణ బెయిల్ పిటిషన్లని ఈ నెల 7వ తేదీకి ఏసీబీ కోర్టు వాయిదా వేసింది.అయితే, లిక్కర్ స్కాం కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లని ఏసీబీ కోర్టు వాయిదా వేసింది. ఈ కేసులో ఏ31 ధనుంజయ రెడ్డి, ఏ32 కృష్ణమోహన్ రెడ్డి, ఏ33 బాలాజీ గోవిందప్ప బెయిల్ పిటిషన్లు ఈ నెల 4వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని సిట్‌కు ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో ఏ35 బాలాజీ యాదవ్, ఏ36 నవీన్ కృష్ణ బెయిల్ పిటిషన్లని ఈ నెల 7వ తేదీకి ఏసీబీ కోర్టు వాయిదా వేసింది.

# జగన్‌కు మతిభ్రమించింది

● అభివృద్ధి ,సంక్షేమం వైపు నడుస్తున్న కూటమి ప్రభుత్వం పై జగన్ విమర్శలా? ● మంత్రుల ఇళ్ల పై దాడులు చేయమంటారా, హత్యలు చేయమంటారా ● ఓటమిని జీర్ణించుకోలేని జగన్, రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నాడు ● మహిళా ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వెనకేసుకొస్తావా! ● జగన్ పై మండిపడ్డ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఐదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించడం చేతకాక, ఆర్థిక వ్యవస్థను నాశనం చేసి, ఆనాటి ప్రతిపక్ష పార్టీ నేతలను, సామాన్య ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేసి, 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీ ఘోరంగా ఓటమి చెందటం వలన ఆ పార్టీ అధినేత జగన్ రెడ్డికి మతి భ్రమించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో రాష్ట్ర ప్రజలకు అందిస్తూ ఉంటుంటే అది చూసి ఓర్వలేక, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తుంటే జీర్ణించుకోలేక ప్రజా ప్రభుత్వంపై జగన్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని మంత్రి అచ్చెన్న మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల ఆస్తులను లూటీ చేసి, వేల కోట్లు దోచుకున్న జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు తన అసలైన రూపాన్ని మరోసారి బయటపెట్టారని అన్నారు. రాష్ట్ర మంత్రుల ఇళ్లపై దాడులు చేయండి అనే పిలుపు ఇచ్చిన జగన్ హత్యా రాజకీయాలకే ప్రాతినిధ్యం వహిస్తున్నాడని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

**ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలే తీర్పు చెప్పారు**

వైఎస్ఆర్ కాంగ్రెస్ హయాంలో జరిగిన విపరీతమైన అవినీతిని ప్రజలు మర్చిపోలేరని, ప్రభుత్వ శాఖలన్నింటినీ తన దొంగ రాజకీయాలకు వాడుకున్న జగన్ రెడ్డి ఇప్పుడు ప్రతీకారం తీర్చుకునే దిశగా రాజకీయ అరాచకాన్ని ప్రోత్సహిస్తున్నాడని దుయ్యబట్టారు. సంక్షేమ పథకాలను వెనక్కి తొక్కి, రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి, ఉద్యోగాలు, అభివృద్ధిని మట్టికరిపించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇప్పటికీ గుర్తుండిపోయే దాడుల రాజకీయాలను జగన్ రెడ్డి ప్రోత్సహించాడని, అందుకే ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసారని అన్నారు. గతంలో విశాఖ స్టీల్ ఫ్యాక్టరీను కాపాడిన కార్యకర్తలపై దాడులు చేయించి, హిందూపురం, మంగళగిరి, భీమవరం తదితర చోట్ల ప్రతిపక్ష నాయకుల ఇళ్లపై దాడులు చేయించిన గుండా జగన్ రెడ్డి అని మండిపడ్డారు. మీడియా, సోషల్ మీడియా వేదికల్లో ప్రజల స్వేచ్ఛను అణచివేతకు గురిచేసిన సంగతి ప్రతిఒక్కరికి గుర్తు ఉన్నాయని, ఇప్పుడూ అదే ముద్రతో తిరిగి దాడుల రాజకీయాన్ని తెరపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు అని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

**అవినీతి పాలనకు మరో పేరు జగన్ రెడ్డి**

2024లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు జగన్ రెడ్డికి, ఆయన పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పారు. కూటమిని గెలిపించి, అభివృద్ధికి, సంక్షేమానికి ఓటు వేశారు. అయినా తన పరాజయాన్ని జీర్ణించుకోలేని జగన్, ఇప్పుడు అశాంతిని రెచ్చగొట్టే కుట్రలు చేస్తుండటం దురదృష్టకరం. జగన్మోహన్ రెడ్డి తన వ్యవహార శైలిని మార్చుకోకపోతే ప్రజలు ఓట్లు కాదు కదా కనీసం రోడ్లమీద కూడా తిరగనివ్వరని పరిస్థితి తలెత్తుతుందన్నారు. అవినీతి పరులను, దొంగలను, బెట్టింగ్ ఆడే వారిని, సంస్కారం లేని వ్యక్తులను వెనకేసుకొచ్చే జగన్మోహన్ రెడ్డికి ముఖ్యంత్రి చంద్రబాబును, కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. ఒక మహిళ శాసనసభ్యురాలని అసభ్యకరంగా మాట్లాడి, వ్యక్తిగతంగా దూషించిన ప్రసన్నకుమార్ రెడ్డిని, అవినీతి చేసి జైలు లో ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శించడానికి జగన్మోహన్ రెడ్డి రావడం విడ్డూరంగా ఉందన్నారు. తన కారు కింద పడి మృతి చెందిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించలేని జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ అయిన గంజాయి ముఠా నాయకులను, రౌడీ షీటర్ లను,మదమెక్కి స్త్రీలను అగౌరవంగా మాట్లాడుతున్న సంస్కారం లేని నాయకులను పరామర్శించడం ఏంటని ప్రశ్నించారు. టీ దుకాణాలు మొదలు మల్టీ నేషనల్ కంపెనీల నుంచి వైసీపీ హయాంలో ఆ పార్టీ నాయకులు కలెక్షన్లు వసూలు చేశారని ఇవ్వని కంపెనీలను బెదిరించి రాష్ట్రం వదిలి వెళ్ళే విధంగా చేశారని వారి అవినీతిలో జగన్మోహన్ రెడ్డికి కూడా వాటా వెళ్లిందని ఆరోపించారు.

**శాంతి, భద్రతలకు కట్టుబడి ఉన్నాం**

కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితంగా పని చేస్తోంది. పింఛన్ల పెంపు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్స్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, డ్రోన్ సాయంతో సాగు, విద్యుత్ సరఫరా వంటి మంచి పథకాలను అమలు చేసి, అభివృద్ధి దిశగా ముందుకెళ్తున్న రాష్ట్రంలో అశాంతికి తావు లేదని, శాంతిని భంగం



చేయాలనుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రజలు మమ్మల్ని ఆదరించిన నమ్మకాన్ని వమ్ము చేసుకోకుండా శాంతి, అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పని చేస్తామని, నకిలీ పోరాటాల వెనక దాగి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు వృథా అవుతాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేక బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి తో పాటు ఆ పార్టీ నాయకులకు కూడా తన వ్యవహార శైలిని మార్చుకోకుండా తాము మళ్లీ అధికారంలోకి వస్తే ఎవరిని వదలం, కేసులు పెడతామంటూ బెదిరించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని వారికి ఓట్లు వేసే పరిస్థితి ఉండకపోగా రోడ్ల పైన కూడా తిరగనివ్వరని హెచ్చరించారు.

**రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా అడుగులు**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు అహర్నిశలు ప్రజా సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధిని కోరుకుంటూ దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడులను తీసుకువస్తున్నారని కొనియాడారు. సింగపూర్ పర్యటన వలన కూడా రాష్ట్రానికి 45 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడి రానున్నాయని ఇలాంటి ప్రయత్నం గత ప్రభుత్వంలో జరిగిందా అని జగన్ రెడ్డిని ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం, పల్లె ప్రగతి, పారిశ్రామిక వికాసమే కూటమి ప్రభుత్వ ధ్యేయం. పేదలకు అండగా, యువతకు అవకాశాలుగా, రైతులకు మద్దతుగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రతి నిర్ణయం, ప్రతి ఆర్థిక కేటాయింపు కూడా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదం చేసేలా తీసుకుంటున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రివర్గం, ప్రజాప్రతినిధులు అందరూ కూడా సమిష్టిగా ఒకే దిశగా ముందుకు సాగుతున్నారు. ఎన్నికల హామీలను అమలు చేయడమే కాకుండా, మరిన్ని ప్రజల కొరకు కొత్త పథకాలు రూపొందిస్తూ అభివృద్ధి బాటలో రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. రాష్ట్రంలో మహిళలు, యువతీ యువకులు, వ్యాపారవేత్తలు అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని అయితే జగన్మోహన్ రెడ్డి తన ఉనికి కోసం పరామర్శల పేరుతో తిరుగుతూ రాష్ట్రంలో అలజడి సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు.

AU SMALL FINANCE BANK

**Registered Office:19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001. www.aubank.in**

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **07 AUGUST 2025 between 11:00 AM – 3:00 PM (Time)** at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in)**

**AMALAPURAM - 24660002357501 | ANANTHAPUR - 24660002352600 | BADVEL - 24660002380346 24660002411100 | BHAVANIPURAM-VIJAYAWADA - 24660002331110 | CHIRALA - 24660001737824 | DEVARAPALLI - 24660002405542 25660000044733 | GUDUR - 24660001757455 24660001807143 | JANGAREDDIGUDEM - 24660002397104 | KURNOOL - 24660002292462 24660002400061 | MACHILIPATNAM - 23660001630616 | MULAKALACHERUVU- KADIRI ROAD - 21660000579652 21660000809901 23660000401955 | NAIDUPETA - 24660002410502 | NANDIKOTKUR - 25660000125951 | NANDYALA - 24660002303934 | NARASANNAPETA - 24660002356343 24660002327028 24660002420323 | NUZVID - 24660001628819 | PALAMANER - 24660002322157 | PIDUGURALLA - 24660001815617 | RAJAHMUNDRY - 24660000324248 | RAMANAYYAPETA-KAKINADA - 24660000652470 | SUJATHA NAGAR-ONGOLE - 24660002370745 | TADPATRI - 24660002393762 | VKOTA - 24660002369078 |**

**Note:** The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

**Sd/-
Manager
AU Small Finance Bank Limited**



# మూడు హైవేలను కలుపుతూ మరో గ్రీన్‌ఫీల్డ్ రహదారి

● రూ.600 కోట్లతో అభివృద్ధి ● గుడివాడ-కంకి పాడు మధ్య 4 వరుసల గ్రీన్ఫీల్డ్ నేష నల్ హైవే ● నిధులు మంజూరుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అంగీకారం

గుడివాడ కంకిపాడు నుంచి గుడివాడ మధ్యలో 27 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల గ్రీన్ఫీల్డ్ నేషనల్ హైవే పనులు పట్టాలెక్కబోతున్నాయి. ప్రధానమంత్రి గతిశక్తి పథకం కింద 600 కోట్ల రూపాయలతో నిధులను ఈ రహదారి కోసం మంజూరు చేసేందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అంగీకారం తెలిపారు. విజయవాడ నుంచి గుడివాడకు చేరుకునేందుకు అత్యంత కీలకమైన ఈ రోడ్డు ప్రాధాన్యం గురించి బందరు ఎంపీ బాలశౌరి స్పెషల్ రిపోర్టుని రూపొందించి కేంద్ర మంత్రి గడ్కరీని కలిసి వివరించారు.కృష్ణా జిల్లాలో ప్రస్తుతం అత్యంత ప్రమాదకర రహదారి అంటే గుడివాడ- కంకిపాడు మధ్య ఉన్నదే. %చీం 165, 65, 216ం% ఈ మూడు నేషనల్ హైవేలను కలిపే అత్యంత కీలకమైన రహదారి ఇది. అందుకే ఇక్కడ గ్రీన్ఫీల్డ్ జాతీయ రహదారిని ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే అలైన్మెంట్ సర్వే సైతం పూర్తయిందనీ, వీలైనంత త్వరగా పీఎం గతిశక్తి పథకం కింద నిధులు మంజూరు చేయాలని ఎంపీ బాలశౌరి కోరారు.మచిలీపట్నం, మంగినపూడి బీచ్ మధ్యలో 11.07 కిలోమీటర్ల రోడ్డుని 4 వరుసలుగా విస్తరించడంతో పర్యాటకానికి ఊతం ఏర్పడుతుందని ఎంపీ బాలశౌరి వివరించారు.పోర్టు నుంచి రాకపోకలకు కీలకం: మచిలీపట్నం పోర్టు పూర్తయితే దానికి అనుసంధానంగా 350 కోట్ల రూపాయలతో ప్రతిపాదించిన 18.5 కిలోమీటర్ల 6 వరుసల గ్రీన్ఫీల్డ్ రహదారి చాలా అవసరమని ఎంపీ బాలశౌరి వివరించారు. 7 అండర్పాస్లు, 4 పైవంతెనల నిర్మాణం దీనిలో భాగంగా చేపట్టనున్నారు. వీటిలో ఫ్లైఓవర్ బీచ్ రోడ్డులో నిర్మించనున్నారు. 65 జాతీయ రహదారి నుంచి సరకు రవాణా వాహనాలు పోర్టుకు తరలించడానికి, తిరిగి తీసుకెళ్లడానికి ఈ గ్రీన్ఫీల్డ్ రహదారి ఎంతో కీలకమని తెలియజేశారు.

# తెలుగు చిత్రాలకు జాతీయ అవార్డుల పంట







## ఉత్తమ తెలుగు చిత్రం 'భగవంత్ కేసరి'.. ఉత్తమ పాట 'ఊరు పల్లెటూరు' (బలగం)

న్యూఢిల్లీ : 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను కేంద్రం ప్రకటించింది. ఈ సారి తెలుగు చిత్రాలకు అవార్డుల పంట పండింది. ఉత్తమ తెలుగు చిత్రంగా బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి'ని అవార్డు వరించింది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీలో శ్రీలీల, కాజల్, అర్జున్ రాంపాల్ కీలక పాత్రలు పోషించారు. వినోదం, యాక్షన్, సందేశం మేళవించి అనిల్ రావిపూడి ఈ మూవీని తీర్చిదిద్దారు.

**జాతీయ స్థాయిలో అదరగొట్టిన హను-మాన్..**

చిన్న చిత్రంగా విడుదలై బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షాన్ని కురిపించిన చిత్రం 'హను-మాన్' . తేజ సజ్జా కథానాయకుడిగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీకి రెండు కేటగిరిల్లో అవార్డులు దక్కాయి. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ), ఉత్తమ యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగాల్లో 'హను-మాన్'కు అవార్డులకు ఎంపికైంది. ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్కు జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. తెలంగాణ పల్లె వాతావరణం, అనుబంధాల నేపథ్యంలో వేణు యెల్దండి దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'బలగం' . భీమ్స్ సిసిరోలియో స్వరాలు సమకూర్చగా, 'ఊరు పల్లెటూరు' అంటూ అందరి హృదయాలను హత్తుకునేలా సాహిత్యం అందించిన కాసర్ల శ్యామ్కు అవార్డు దక్కింది.

**అవార్డుల్లోనూ సంచనలమే..**

తెలుగులో యువతను విశేషంగా ఆకట్టుకున్న మూవీ 'బేబీ' . వైష్ణవి చైతన్య, ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్ కీలక పాత్రల్లో రూపొందిన రొమాంటిక్ డ్రామా ఇది. ఉత్తమ స్క్రీన్ప్లేకి గానూ దర్శకుడు సాయి రాజేశ్ను జాతీయ అవార్డు వరించింది. అలాగే ఇందులో 'ప్రేమిస్తున్నా' పాట పాడిన నేపథ్య గాయకుడు పీవీఎన్ ఎస్ రోహిత్ కూడా ఉత్తమ గాయకుడిగా ఎంపికయ్యారు. విజయ్ బుల్గానిన్ సంగీత దర్శకత్వం ఇందులోని పాటలు యూత్ను మెస్మరైజ్ చేశాయి. ఇక 'గాంధీతాత చెట్టు'లో నటనకు గానూ ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి జాతీయ చలన చిత్ర అవార్డుకు ఎంపికైంది. పద్మావతి మల్లాది దర్శకత్వం వహించిన ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది.

**జాతీయ చలన చిత్ర అవార్డులు**

ఉత్తమ మ్యూజిక్ దర్శకత్వంబీ వాతి (తమిళ్) జీవీ ప్రకాశ్ కుమార్
ఉత్తమ సంగీతం (నేపథ్యం): యానిమల్: హర్షవర్ధన్ రామేశ్వర్:
బెస్ట్ మేకప్: సామ్ బహాదర్ (హిందీ) శ్రీకాంత్దేశాయ్
బెస్ట్ కాస్ట్యూమ్ డిజైనర్: సామ్ బహదూర్ (హిందీ)
బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్: 2018 - ఎవ్రీ వన్ ఈజ్ ఏ హీరో (మలయాళం) మోహన్దాస్
బెస్ట్ ఎడిటింగ్: పూక్కాలమ్ (మలయాళం) మిధున్ మురళి
బెస్ట్ సౌండ్ డిజైన్: యానిమల్ (హిందీ) సచిన్ సుధాకరన్, హరి హరన్ మురళీ ధరన్
బెస్ట్ స్క్రీన్ప్లే (ఒరిజినల్): బేబీ (తెలుగు) సాయి రాజేశ్ నీలం
బెస్ట్ స్క్రీన్ప్లే (ఒరిజినల్): పార్కింగ్ (తమిళ్) రామ్కుమార్ బాలకృష్ణన్
ఉత్తమ సంభాషణలు: సిర్ఫ్ ఏక్ బందా కాఫీ హై (హిందీ) దీపక్ కింగ్రానీ
ఉత్తమ సినిమాటోగ్రఫీ: ది కేరళ స్టోరీ (హిందీ): పసంతను మొహపాత్రో
ఉత్తమ నేపథ్య గాయని: జవాన్ (చెలియా) శిల్పారావు
ఉత్తమ నేపథ్య గాయకుడు: బేబీ( పీవీన్ ఎస్ రోహిత్)
బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్: గాంధీతాత చెట్టు (సుకృతివేణి), జిప్సీ (మరాఠీ) కబీర్ ఖందారీ, నాల్ 2 (మరాఠీ) త్రిష థోసర్, శ్రీనివాస్ పోకలే, భార్గవ్ జగ్దీప్
ఉత్తమ సహాయ నటి: ఉల్లుకు (మలయాళం) ఊర్వశి, వష్ (గుజరాతీ) జానకీ బోడివాలా
ఉత్తమ సహాయ నటుడు: పూక్కాలం (మలయాళం) విజయ రాఘవన్,, పార్కింగ్ (తమిళ్) ముత్తుపెట్టాయ్ సోము భాస్కర్
ఉత్తమ నటి: మిస్సెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే (హిందీ):రాణీ ముఖర్జీ
ఉత్తమ నటుడు: జవాన్ (హిందీ) షారుకా?న్, 12%ష్ర% ఫెయిల్ (హిందీ) విక్రాంత్ మస్సే
ఉత్తమ దర్శకత్వం: ది కేరళ స్టోరీ (హిందీ) సుదీప్తో సేన్
ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ మూవీ: హనుమాన్ (తెలుగు)
ఉత్తమ బాలల చిత్రం: నాల్ (మరాఠీ)
ఉత్తమ జాతీయ సమగ్రత, సామాజిక విలువల చిత్రం: సామ్ బహదూర్ (హిందీ)
ఉత్తమ ప్రజాదరణ చిత్రం: రాకీ ఔర్ రాణి కి ప్రేమ్ కహానీ (హిందీ)
ఉత్తమ పరిచయ దర్శకుడు: ఆత్మపాంప్లెట్ (మరాఠీ) ఆశిష్ బెండే
ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: 12 ఫెయిల్
నాన్ ఫీచర్ ఫిల్మ్స్ కేటగిరి
స్పెషల్ మెన్షన్ చిత్రాలు
నేకల్: క్రానికల్ ఆఫ్ ప్యాడీ మ్యాన్ (మలయాళం)
ది సీ అండ్ సెవెన్ విలేజెస్ (ఒడియా)
బెస్ట్ స్క్రిప్ట్: సన్ ఫ్లవర్స్ వోర్ ది ఫస్ట్ వన్స్ టు నో (కన్నడ)
బెస్ట్ వాయిస్ ఓవర్: ది సేక్రెడ్ జాక్ - ఎక్స్ప్లోరింగ్ ది ట్రీస్ ఆఫ్ విషెస్ (ఇంగ్లీష్)
బెస్ట్ మ్యూజిక్ డైరెక్షన్: ది ఫస్ట్ ఫిల్మ్ (హిందీ)
బెస్ట్ ఎడిటింగ్: మూవీంగ్ ఫోకస్ (ఇంగ్లీష్)
బెస్ట్ సౌండ్ డిజైన్: దుందగిరి కే ఫూల్ (హిందీ)
బెస్ట్ సినిమాటోగ్రఫీ: లిటిల్ వింగ్స్ (తమిళ్)
బెస్ట్ డైరెక్షన్: ది ఫస్ట్ ఫిల్మ్ (హిందీ)
బెస్ట్ ఎడిటింగ్: మూవీంగ్ ఫోకస్ (ఇంగ్లీష్)
బెస్ట్ సౌండ్ డిజైన్: దుందగిరి కే ఫూల్ (హిందీ)
బెస్ట్ సినిమాటోగ్రఫీ: లిటిల్ వింగ్స్ (తమిళ్)
బెస్ట్ డైరెక్షన్ : ది ఫస్ట్ ఫిల్మ్ (హిందీ)
బెస్ట్ ఆర్ట్స్/కల్చర్ ఫిల్మ్: టైమ్లెస్ తమిళనాడు (ఇంగ్లీష్)
బెస్ట్ బయోగ్రాఫికల్ ఫిల్మ్: మా బావు, మా గావ్ (ఒడిశా), లెంటినో ఓవో ఏ లైట్ ఆన్ ది ఈస్టర్న్ హారిజాన్ (ఇంగ్లీష్
ఉత్తమ పరిచయ దర్శకుడు: మావ్: ది స్పిరిట్ డ్రీమ్స్ ఆఫ్ చెరా (మిజో
బెస్ట్ నాన్ ఫీచర్ ఫిల్మ్: ఫ్లవరింగ్ మ్యాన్ (హిందీ)

# భారత్‌పై ట్రంప్‌కు ఇంత ద్వేషమెందుకు?

●రష్యాతో పాటు అమెరికాను కూడా మిత్ర దేశంగానే భావిస్తున్న భారత్ ● రష్యా- భారత్, రష్యా-చైనా లది ఇప్పటికీ విడదీయలేని బంధమే
●అమెరికాతో సాంకేతిక సహకారాన్ని పంచుకుంటున్న భారతావని ●అమెరికా లోని అనేక కంపెనీలలో భారతీయులకే ప్రథమస్థానం
●తమ దేశీయుల ఉద్యోగాలు భారతీయులు ఆక్రమించుకుంటు న్నారని ట్రంప్ ఆక్రోసం ●అందుకే నియామకాలు చేపట్టవద్దని అమెరికన్ కంపెనీలపై వత్తిళ్లు



న్యూఢిల్లీ : అసలు ట్రంప్ మనస్సులో ఏముంది.. భారత్ విషయంలోనే ట్రంప్ ఇలా వ్యవహరిస్తున్నారా.. లేక ట్రంప్ తీరే ఇంత. ప్రపంచంలో మిత్రదేశాల మధ్య కొన్ని బంధాలు ఉంటాయి. వాటి వల్ల తాత్కాలిక ప్రయోజనాల కంటే దీర్ఘకాల ప్రయోజనాలపైనే దృష్టిపెట్టి .. ఆయా దేశాలు ఒకదానికొకటి మద్దతు ప్రకటించుకుంటాయి. రష్యా- భారత్, రష్యా-చైనా విషయంలో ఇలాంటి బంధమే ఉంటుంది. అమెరికా వంటి దేశాల నుంచి ఎలాంటి ఒత్తిడులు ఎదురైనా అవి కలిసే ఉంటాయి. అయితే ఇప్పటి వరకు రష్యానే కాకుండా.. అమెరికా కూడా భారత్ కు మిత్ర దేశంగానే భావించాం. కాని ట్రంప్ తీరు.. అమెరికా కుటిల బుద్ధిని మరోసారి బయటపెట్టింది. భారత్ అంటే కడుపులో ఎంత కుట్ర ఉందో ఇప్పుడు అర్థమైంది. మరి ఇలాంటి సమయంలో భారత్ ఏం చేయాలి..? టారిఫ్ ల పేరుతో ట్రంప్ మనల్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు.. మనమే ట్రంప్ ను బ్లాక్ మెయిల్ చేయాలంటే ఏం చేయాలి..? ట్రంప్ టారిఫ్ ల విషయంలో భారత్ నుంచి రియాక్షన్స్ ఎలా ఉన్నాయి..? ట్రంప్ కు బుద్ధి చెప్పాలంటే మనం ఏం చేయాలి..?

డొనాల్డ్ ట్రంప్.. మోదీ తనకు మంచి మిత్రుడు అంటూనే పెద్ద ఫిట్టింగ్ పెట్టారు. భారత్ ఉత్పత్తులపై 25 శాతం సుంకాలు విధించారు. పైగా రష్యా ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నందుకు అదనంగా ఫైన్ కూడా ఉందని చెప్పారు. ఇదే సమయంలో మన శత్రుదేశమైన పాకిస్థాన్ తో చమురు ఒప్పందం కుదుర్చుకున్నట్టు ప్రకటించారు. భారత్ పై సవితి తల్లి ప్రేమ కురిపిస్తూ.. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలను భారతీయులు అసలు ఏ మాత్రం సహించడం లేదు. ఇప్పటి వరకు అమెరికాను ప్రపంచ దేశాల పెద్దన్నగా భావించి.. అందరూ స్నేహాన్ని కొనసాగించారు. కానీ ట్రంప్ రెండో సారి అధికారంలోకి వచ్చాక.. ఇతర దేశాలను తక్కువ చేయడం.. చీప్ గా చూడటం.. తమ దయతోనే ఈ దేశాలు బతుకుతున్నట్టు చూడటం ఎక్కువైపోయింది. దీనికి అమెరికాపై ఇతర దేశాలు ఎక్కువ ఆధారపడటం కూడా ఒక కారణం. అయితే ఇప్పటి వరకు ఉన్న అమెరికా అధ్యక్షులు తమపై ఇతర దేశాలు ఆధారపడినా .. ఎవరూ ఇలా బ్లాక్ మెయిల్ చేయలేదు. సమాన గౌరవం ఇచ్చారు.. కానీ ట్రంప్ మాత్రం.. అమెరికన్ ప్రజలను సంతృప్తి పర్చడానికి అవసరమైతే ఇతర దేశాల అధ్యక్షులను పబ్లిక్ గా అవమానించడానికి కూడా వెనకడాటం లేదు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్ స్కీని ట్రంప్ ఈ విధంగానే అవమానించారు. అసలు ట్రంప్ తీరు ఏంటి..? ఇతడికి ఎలా బుద్ధి చెప్పాలి%ా%?

**ఇప్పుడు భారత్ ఏం చేయాలి..?**

రష్యా- భారత్ మధ్య బంధం ఎంతో గొప్పది. ఒకదేశానికి అవసరమైనప్పుడు మరోదేశం సహాయ పడతాయి. ఎంతో నమ్మకమైన భాగస్వామ్యులు. అయితే అమెరికా మనతో మంచిగా ఉన్నా .. అంతనమ్మే పరిస్థితి లేదు. మనకు మిత్రుడిగా నటిస్తూనే మన శత్రుదేశమైన పాకిస్థాన్ కు అమెరికా సహకరిస్తోంది. ఇది ఇప్పటి విషయం కాదు. భారత్ అణుబాంబు తయారు చేసినప్పటి నుంచి అమెరికా ప్రతీ విషయంలోనూ మనకు అడ్డుపడుతూనే ఉంది. ప్రపంచంలోని ఏ దేశమూ అమెరికా కంటే పెద్దదిగా, బలంగా ఉండకూడదు. ఒక వేళ ఏ దేశమైన అలా ఎదుగుతోందని అనిపిస్తే కుట్రలు చేయడం అమెరికాకు కొత్తేం కాదు. ఎప్పుడూ తమ మోచేతి నీళ్లు తాగాలని అమెరికా భావిస్తుంది. ఒక వేళ దేశమైన తమ ఆధిపత్యానికి అడ్డుపడితే ఆంక్షలు విధించడం.. ఇతర దేశాలను పురిగొల్పి యుద్ధాలు సృష్టించడం.. అణుబాంబు తయారు చేస్తోందనే బూచి చూపించి.. ఆ దేశాలను నాశనం చేయడం అమెరికా చరిత్రలోనే ఉంది. చాలా ముస్లిం దేశాలు ఇలానే అమెరికా ఒత్తిడిలకు లొంగిపోయాయి. కొన్ని ఎదిరించి వెనక్కు తగ్గాయి. అయితే అమెరికాను మొదటినుంచి గట్టిగా ఎదుర్కొంటున్న దేశాల్లో రష్యా, చైనా ముందు వరుసలా ఉంటాయి. అమెరికా ఎన్ని కుట్రలు పన్నినా.. రష్యా, చైనా ఏ మాత్రం తగ్గలేదు. రష్యా, అమెరికాకు ఎప్పటి నుంచో కోల్డ్ వార్ నడుస్తూనే ఉంది. ప్రపంచ దేశాల నుంచి రష్యాను దూరం చేయాలని అమెరికా ఎన్నో కుట్రలు చేసింది. వాటిని తట్టుకుని రష్యా నిలబడింది. ఈ విషయంలో భారత్ కూడా రష్యాకు సహకరించింది. చైనా కూడా అమెరికా ఆధిపత్యాన్ని వ్యతిరేకించింది. అందుకే చుట్టు పక్కల దేశాలతో చైనాపై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తుంది అమెరికా. చైనా విషయంలో భారత్ ను అమెరికా ఓ పావుగా వాడుకుంది..

భారత్, చైనా మధ్య అసలు గొడవలు ఏంటి. సరిహద్దు సమస్యలు తప్ప రెండు దేశాల మధ్య ఎటువంటి ప్రాబ్లమ్స్ లేవు. రెండు దేశాలు ఆర్థిక శక్తులుగా ఎదిగేందుకు పోటీపడుతున్నాయి. ఇలాంటి విషయాల్లో విభేదాలు తప్ప వేరే గొడవలు లేవు. ఇవే సమస్యలు చాలా సంవత్సరాల నుంచి భారత్, చైనా మధ్య అడ్డుగోడలు కట్టాయి. ఇవే సమస్యలు చైనాను పాకిస్థాన్ కు దగ్గర చేశాయి. రష్యా- భారత్ మంచి మిత్రులు, రష్యా- చైనా చాలా మంచి మిత్రులు, కాని భారత్ మాత్రం చైనాకు అంత దగ్గర కాలేదు. దీనికి చైనా పాకిస్థాన్ కు దగ్గర కావడం, అమెరికా వెనక నుంచి భారత్ ను ఎగదొయ్యడం కారణం కావొచ్చు. అమెరికా తర్వాత ఆ స్థాయిలో ఆ దేశాన్ని సవాలు చేసే దేశాల్లో చైనా, భారత్ ఉంటాయి. జనాభా ఎక్కువగా ఉండటం ఈ రెండు దేశాలకు ఒక అదనపు బలం. అందుకే చైనాను నేరుగా ఎదుర్కొంటూ.. భారత్ తో మాత్రం మంచిగా ఉంటున్నట్టు అమెరికా వ్యవహరిస్తుంది. ఏవో చిన్నచిన్న లాభాలు తప్ప.. భారీ స్థాయిలో అమెరికా ఇది మనకు చేసిన మేలు అనేలా ఒక్కటి కనిపించదు. ఈ సహాయాలు కూడా చైనా విషయంలో వ్యూహాత్మకంగా భారత్ ను వాడుకోవాలనే ఆలోచనే అమెరికా విషయంలో కనిపిస్తుంది. అయితే ఇప్పుడు టారిఫ్ విషయంలో రష్యా నుంచి భారత్ లబ్ధి పొందడాన్ని కారణంగా చూపిస్తున్న ట్రంప్.. చైనాకు దగ్గరగా ఉన్న పాకిస్థాన్ విషయంలో ఎందుకు లేదు. ఎందుకంటే పాకిస్థాన్ కంటే భారత్ వల్లే అమెరికాకు ఆధిపత్య సమస్య వస్తుంది కాబట్టి. పాకిస్థాన్ అమెరికాను ఢీకొట్టే స్థాయికి ఏ మాత్రం ఎదగలేదు. కాని భారత్ విషయం అలా కాదు.. ఆర్థికంగా చాలా ఎదుగుతోంది. మరో పదేళ్లలో భారత ప్రగతి ఊహించని స్థాయిలో ఉంటుంది. దీనికి రష్యా సహకారం కూడా ఉంది. అందుకే ట్రంప్ ఇలా భారత్ ఎదుగుదలను చూసి అసూయపడుతున్నారనే మాట వినిపిస్తోంది.

**భారత్ ఇప్పుడు ఏం చేయాలి..?**

అమెరికా ఆధిపత్యాన్ని.. పొగరును అణచివేయాలంటే ఒకటే పరిష్కారం. చైనా, భారత్ తమ మధ్య ఉన్న మనస్పర్థలను పక్కన పెట్టి ఏకం కావాలి. అంటే భారత్, రష్యా, చైనా కలిసి ఓ బలమైన శక్తిగా ఎదగాలి. అప్పుడే అమెరికా ఆటలు కట్టించ వచ్చు. ఇధి ఆర్థికంగా, సైనికంగా మూడు దేశాలకు ఎంతో బలం. అయితే ఇది అంత సామన్య విషయం కాదు. చైనా, భారత్ మధ్య పూర్తిగా గొడవలు చల్లారి.. ధృడమైన బంధం ఏర్పడాలంటే చాలా మార్పులు జరగాలి. ముఖ్యంగా చైనా సరిహద్దు ఆక్రమణలు వంటి చిల్లర పంచాయితీలను మానుకోవాలి. ఎంత ఎదిగినా చైనా చుట్టు పక్కల దేశాల భూభాగాలను ఆక్రమించుకోవడం పనిగా పెట్టుకుంటుంది. ఈ విషయంలోనే ఇతర సరిహద్దు దేశాలతో చైనాకు శత్రుత్వాన్ని పెంచుతోంది. భారత్ తో చైనాకు గొడవలు రావడానికి కూడా ఇదే కారణం. అయితే భారత్, చైనా రెండు తమ ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు పోటాపోటీగా ఎగుమతి చేస్తున్నాయి. ఇది కూడా రెండు దేశాల మధ్య కాస్త దూరాన్ని పెంచాయి. దీని వల్ల ఆర్థిక ప్రగతిపై రెండు దేశాల మధ్య కాస్త పోటీతత్వం దూరాన్ని పెంచుతోంది. అయితే సరిహద్దు సమస్యలకంటే అమెరికాను ఎదుర్కోవడమే పెద్ద అంశమని.. దీని కోసం భారత్ తో కలవాలనే ఆలోచన చైనా మదిలో రావాలి. పాకిస్థాన్ కు సహాయం చేస్తోందనే కారణంతో చైనాను దూరంగా పెట్టకుండా.. నేరుగా చైనాతో చర్చలు జరిపి దగ్గర కావాలి. అప్పుడు అమెరికా ఎలాగైన దారికొస్తుంది. ఎందుకంటే భారత్, రష్యా, చైనా కలిస్తే అమెరికా ఆధిపత్యం సాగదు.

# ఎఫ్ -35 యుద్ధ విమానాల కొనుగోలు

● అమెరికాతో చర్చలు జరగలేదు..! ● లోక్సభ్‌లో స్పష్టం చేసిన కేంద్ర మంత్రి



న్యూఢిల్లీః ఎఫ్ -35 యుద్ధ విమానాల కొనుగోలుపై అమెరికాతో ఎటువంటి చర్చ జరగలేదని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం పార్లమెంటుకు తెలియజేసింది. కాంగ్రెస్ ఎంపీ బల్వంత్ బస్వంత్ వాంఖడేకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి ఈ అంశంపై భారతదేశం ఇంకా అమెరికాతో "అధికారిక చర్చ" నిర్వహించలేదని అన్నారు.అమరావతికి చెందిన కాంగ్రెస్ ఎంపీ వాంఖడే ఐదవ తరం స్టెల్త్ ఎయిర్క్రాఫ్ట్ అయిన ఎఫ్ -35 ఫైటర్ జెట్లను విక్రయించడానికి అమెరికా భారతదేశానికి అధికారిక ప్రతిపాదన చేసిందా అని అడిగారు. "ఫిబ్రవరి 13, 2025న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్తో ప్రధానమంత్రి సమావేశం తర్వాత భారతదేశం-అమెరికా సంయుక్త ప్రకటనలో ఐదవ తరం యుద్ధ విమానాలు, సముద్రగర్భ వ్యవస్థలను భారతదేశానికి విడుదల చేయడంపై అమెరికా తన విధానాన్ని సమీక్షిస్తుందని పేర్కొంది. ఈ అంశంపై ఇంకా అధికారిక చర్చలు జరగలేదు అని ఆయన అన్నారు.న్యూఢిల్లీపై 25 శాతం సుంకాలను విధించాలని డోనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్న తర్వాత %ఖీ%-35 ఫైటర్ జెట్లను కొనుగోలు చేయాలనే అమెరికా ప్రతిపాదనను భారతదేశం తిరస్కరించిందని బ్లూమ్బెర్గ్ నివేదిక అంతకుముందు పేర్కొంది. స్టీల్త్ విమానాలను కొనుగోలు చేయడంలో భారత్ తన ఆసక్తి లేకపోవడాన్ని తెలియజేసిందని నివేదిక పేర్కొంది.ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ట్రంప్ ఐదవ తరం ఎఫ్ -35 యుద్ధ విమానాలను భారతదేశానికి విక్రయించడానికి ముందుకొచ్చారు. భారతదేశంపై 25 శాతం సుంకాలను విధిస్తూనే, మాస్కోతో న్యూఢిల్లీకి ఉన్న సాన్నిహిత్యాన్ని, ముఖ్యంగా రష్యా చమురును కొనుగోలు చేయాలనే మాజీ నిర్ణయంపై ట్రంప్ విమర్శలు గుప్పించారు. ట్రూత్ సోషల్లో పోస్ట్ చేసిన ట్రంప్.. భారత్, రష్యా గురించి తాను పట్టించుకోనని, రెండు దేశాలవి మృత ఆర్థిక వ్యవస్థలంటూ ట్రంప్ విమర్శించారు.మేము భారతదేశంతో చాలా తక్కువ వ్యాపారం చేసాం, వారి సుంకాలు చాలా ఎక్కువగా ఉన్నాయి, ప్రపంచంలోనే అత్యధికం అని ట్రంప్ అన్నారు. అదేవిధంగా రష్యా, యుఎస్ఏ దాదాపుగా కలిసి ఎటువంటి వ్యాపారం చేయవు అని పేర్కొన్నారు. భారత్ తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని భారత ప్రభుత్వం తెలిపింది. గురువారం లోక్సభలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్, అమెరికా విధించిన 25 శాతం సుంకాల చిక్కులను కేంద్ర ప్రభుత్వం కూడా పరిశీలిస్తోందని అన్నారు.తన వ్యాఖ్యలలో భారతదేశం మూడవ అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా ఉందని, ప్రపంచ వృద్ధిలో దాదాపు 16 శాతం వాటాను కలిగి ఉందని ఆయన పార్లమెంటుకు తెలియజేశారు. ఒక దశాబ్దంలో భారతదేశం ఫ్రాజిల్ 5లో ఒకటి నుండి ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా వేగంగా రూపాంతరం చెందింది. మన సంస్కరణలు, మన రైతులు, ఎంఎస్ ఎంఈ లు, వ్యవస్థాపకుల కృషి కారణంగా మనం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి టాప్ 5 ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఎదిగాం అని ఆయన అన్నారు.



# కొత్త బార్ పాలసీపై మంత్రుల బృందం కీలక భేటీ

● ఆగస్టు 31తో ముగియనున్న ప్రస్తుత పాలసీ గడువు
● హైబ్రిడ్ మోడ్‌లో సమావేశం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :ప్రస్తుత బార్ పాలసీ గడువు ఈ నెల 31తో ముగియనున్న నేపథ్యంలో, నూతన ఎక్సైజ్ విధానంపై మంత్రుల బృందం శుక్రవారం ఒక కీలక సమావేశం నిర్వహించింది. మంగళగిరి ఎక్సైజ్ కమీషనర్ కార్యాలయం నుంచి హైబ్రిడ్ మోడ్లో జరిగిన ఈ సమావేశంలో రాబోయే కొత్త బార్ పాలసీ రూపకల్పన పై లోతైన చర్చ జరిగింది. సమావేశానికి ఎక్సైజ్, ఖనిజ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యక్షంగా హాజరయ్యారు. ఆహారం, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, సెర్ప్ మరియు ఎన్ఆర్ఐ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్గా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ డైరెక్టర్ నిషాంత్ కుమార్ ప్రస్తుతం అమలులో ఉన్న 2022-25 బార్ పాలసీపై సమగ్రంగా వివరించారు. ప్రస్తుత పాలసీ క్రింద రాష్ట్రంలో 840 స్టాండలోన్ బార్లు, 50 స్టార్ హొటల్స్, మైక్రోబ్రూరీస్ లాంటి సంస్థలకు లైసెన్సులు మంజూరయ్యాయని చెప్పారు. అలాగే 44 బార్ లైసెన్సులు గడువు ముగిసిన తర్వాత రిన్యువల్ కాలేదని తెలియజేశారు. పక్కటి రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ మరియు కేరళల బార్ విధానాలపై పోలికలు కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చాయి.సాధారణ పరిపాలన (రాజకీయం), ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా వివిధ సంఘాల నుంచి వచ్చిన అభిప్రాయాలను మంత్రులకు వివరించారు.పర్యాటక అభివృద్ధికి అనుకూలంగా పాలసీ రూపొందించాలని సూచనలు వచ్చాయి.. పాలసీ రూపకల్పనను ముందుకు తీసుకెళ్తుందని ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. తదుపరి సమావేశంలో నూతన విధానాన్ని సమీక్షించి, తుది నిర్ణయం తీసుకోవలసి ఉందన్నారు. ఈ సమావేశానికి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, అదనపు కమిషనర్ దేవకుమార్, జాయింట్ కమిషనర్లు, ఇతర అధికారులు హాజరయ్యారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

## సెప్టెంబర్ 9న పోలింగ్




న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి ఎన్నికకు భారత ఎన్నికల సంఘం(ఈసీ) షెడ్యూల్ విడుదల చేసింది. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్, కౌంటింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు వచ్చే నెల 9న ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఇందుకోసం ఆగస్టు 7న ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ను విడుదల చేయనుంది. ఆగస్టు 21 లోపు నామినేషన్ల సమర్పించవచ్చని ఈసీ ప్రకటించింది.

**షెడ్యూల్ వివరాలు :**

ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్- ఆగస్టు 7,నామినేషన్ల సమర్పణకు తుది గడువు - ఆగస్టు 21,నామినేషన్ల పరిశీలన ప్రక్రియ- ఆగస్టు 22,నామినేషన్ల ఉపసంహరణకు గడువు - ఆగస్టు 25,పోలింగ్ -సెప్టెంబర్ 9 (ఉదయం 10 నుంచి సాయంత్రం 5వరకు),కౌంటింగ్, రిజల్ట్ - సెప్టెంబర్ 9

**ఎలక్టోరల్ కాలేజ్ ఖరారు:**మరోవైపు ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎలక్టోరల్ కాలేజీ జాబితా ఖరారైనట్లు గురువారం ఈసీ ప్రకటించింది. అలాగే నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ఈసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లో ఎలక్టోరల్ కాలేజీ జాబితా కొనుగోలుకు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. త్వరలోనే ఎలక్టోరల్ కాలేజీ జాబితా ప్రకటిస్తామని తెలిపింది.

**రిటర్నింగ్ అధికారిగా పీసీ మోదీ:**ఇక ఉపరాష్ట్రపతి ఎన్నిక నిర్వహణకుగాను రిటర్నింగ్ అధికారిగా రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ ఇటీవల నియమితులయ్యారు. న్యాయ మంత్రిత్వశాఖను సంప్రదించడంతో పాటు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ సమ్మతి మేరకు ఈసీ నిర్ణయం తీసుకుంది. రాజ్యసభ సెక్రటేరియట్ జాయింట్ సెక్రటరీ గరిమా జైన్, సెక్రటేరియట్ డైరెక్టర్ విజయ్ కుమార్ సహాయ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారు.అభ్యర్థిపై ఆసక్తి ఇదిలా ఉండగా, ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ కూటమి ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వస్తున్నాయి. జేడీయూ నేత, కేంద్రమంత్రి రామ్నాథ్ ఠాకూర్ను ఎంపిక చేసే అవకాశాలున్నట్లు ప్రచారం మొదలైంది. అయితే, దీన్ని బీజేపీ విశ్వసనీయ వర్గాలు తోసిపుచ్చాయి. తదుపరి ఉప రాష్ట్రపతిగా బీజేపీ చెందిన నేతనే ఎన్నుకోనున్నట్లు వెల్లడించాయి. విపక్షాలు కూడా ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టనున్నాయని ప్రచారం జరుగుతోంది.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజే మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?డ్ అనూహ్యంగా పదవికి రాజీనామా చేశారు. రెండేళ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ ధన?డ్ ముందుగానే వైదొలిగారు. అనారోగ్య కారణాలతో తప్పుకుంటున్నట్లు రాష్ట్రపతికి లేఖ రాసిన ఆయన తక్షణమే రాజీనామా అమల్లోకి వచ్చేలా చూడాలని కోరారు. ధన?డ్ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదం లభించగా తాజాగా ఈసీ ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల చేసింది.

# అనిల్ అంబానీపై లుక్ అవుట్ నోటీసులు

## 5న విచారణకు హాజరు కావాలని ఈడీ ఆదేశాలు




న్యూఢిల్లీః ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ ధీరూభాయ్ అంబానీ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీపై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేయబడింది. ఇటీవల ఈడీ అనిల్ అంబానీ ఇంట్లో దాడులు చేసింది. ఆగస్టు 5న విచారణ కోసం ఆయనను ఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయానికి పిలిచింది. రూ.17,000 కోట్ల రూపాయల రుణ కుంభకోణంపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేస్తోంది. గత వారం అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్తో సంబంధం ఉన్న అనేక కంపెనీలు మరియు వ్యక్తుల ప్రాంగణాలపై ఈడీ దాడులు చేసింది. ముంబైలోని 35 ప్రదేశాలలో ఈ చర్య తీసుకోబడింది. ఇందులో 50 కంపెనీలు, 25 మంది పాల్గొన్నారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈ దర్యాప్తు జరుగుతోంది. ఈ కేసు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# సెప్టెంబర్ 9న కొత్త ఉప రాష్ట్రపతి ఎన్నిక

●ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ ●నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21● సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి




న్యూఢిల్లీ : నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. జగదీప్ ధన?డ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ ప్రక్రియ అనివార్యమైంది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన?డ్ తన పదవిని వీడారు. ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన?డ్కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన?డ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి.ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం.ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# కంత్రీగాళ్ల పని ఖతం.. రంగంలోకి ఖాకీల త్రినేత్రం!



ఏలూరుః పాత నేరస్థులను పట్టుకునేందుకు ఏలూరు జిల్లా పోలీసులు ఒక కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చారు. నేరస్థులను గుర్తించేందుకు నగరంలో పలు ప్రాంతాల్లో ఫేస్రికగ్నిషన్ ఫీచర్ కలిగిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరా కంటపడిన పాత నేరస్థులు ఇట్టే పోలీసులకు దొరికి పోతున్నారు. నగరంలో ఏర్పాటు చేసిన కెమెరాలకు పాత నేరస్థుల ఫోటోలతో పాటు డేటాను యాడ్ చేసి ఉండడంతో.. నిందితులు ఆ కెమెరా ముందుకు వచ్చినప్పుడు పేస్రికగ్నిస్ ద్వారా వాళ్లను గుర్తుపట్టి ఆ కెమెరాలు వెంటనే పోలీసు కమాండ్ కంట్రోల్ రూంకు సమాచారం అందిస్తుంది. దీంతో, పోలీసులు అప్రమత్తమై ఆ ప్రదేశానికి వెళ్లి పాత నేరస్థులను అదుపులోకి తీసుకుంటున్నారు. ఇలానే 24 కేసుల్లో నిందితుడిగా ఉన్న కాకినాడ జిల్లాకు చెందిన పల్లి లక్ష్మణ్కుమార్ అనే పాత నేరస్థుడు పోలీసులకు పట్టుబడ్డాడు.కాకినాడ జిల్లాకు చెందిన పల్లి లక్ష్మణ్కుమార్పై ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఇంటి దొంగతనాలు, ఇతర దొంగతనాలు కలిసి మొత్తం 24 పైగా కేసులు ఉన్నాయి. దీంతో పోలీసులు వెంటనే అక్కడికి ఒక కానిస్టేబుల్ను పంపించారు. అయితే లక్ష్మణ్ అక్కడ కనిపించలేదు.. దీంతో తమ దగ్గర ఉన్న ఫోన్ నెంబర్తో లక్ష్మణ్కు ఫోన్ చేసి అడగ్గా అతను మొదట పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినా.. తర్వాత ఏలూరు ఉన్నట్టు తెలిపాడు. దీంతో ఫోన్ సిగ్నల్ ఆధారంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# "టైర్-IIహౌసింగ్ మార్కెట్ ₹3.6 లక్షల కోట్ల మైలురాయిని తాకింది"

CREDAI

భారతదేశం యొక్క టైర్-%×% రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ మార్కెట్ హెచ్1 సివై25లో ₹3.6 లక్షల కోట్ల కొత్త గరిష్ట స్థాయికి చేరుకుంది, గత సంవత్సరంతో పోలిస్తే ఇది 9% పెరుగుదల, అమ్మకాల మొత్తం యూనిట్లలో 4% తగ్గుదల ఉన్నప్పటికీ. కొనుగోలుదారులు ప్రీమియం మరియు లగ్జరీ గృహాల వైపు మారడం కొనసాగిస్తున్నందున సగటు టిక్కెట్ పరిమాణంలో 14% పెరుగుదల ఈ పెరుగుదలకు కారణమని చెప్పవచ్చు. ఎన్‌సిఆర్ 26% ఆదాయ వాటాతో ముందుంది, ప్రధానంగా ₹3 కోట్ల కంటే ఎక్కువ లగ్జరీ గృహాలు నడిచాయి, ఎంఎంఆర్ 23% వాటాతో మరియు అత్యధిక సంఖ్యలో యూనిట్లు అమ్ముడయ్యాయి (75,000). చెన్నై 23% విలువతో అత్యధిక వృద్ధితో నిలిచింది, అయితే అమ్మకాలలో అహ్మదాబాద్ ఎన్‌సిఆర్ తో సమానంగా ఉంది.ప్రాంతీయ ధోరణులు స్పష్టమైన వైవిధ్యాన్ని చూపించాయి. హైదరాబాద్ కొత్త లాంచ్‌లలో పెరుగుదలను చూసింది కానీ అమ్మకాలలో తగ్గుదల, ఆశావాద సరఫరా-వైపు కార్యకలాపాలను సూచిస్తుంది. దీనికి విరుద్ధంగా, పూణే అమ్మకాలు మరియు విలువ క్షీణతలను ఎదుర్కొంది, కొత్త లాంచ్‌లలో తగ్గుదల కూడా ఉంది. ఇంతలో, కోల్‌కతా మరియు బెంగళూరు వంటి నగరాలు మధ్యస్థ వృద్ధిని కనబరిచాయి, ధరలు పెరిగినప్పటికీ కొనుగోలుదారులు పెద్ద ఇళ్ల వైపు ఆకర్షితులవుతున్నారు. ముఖ్యంగా, కోల్‌కతాలో లగ్జరీ గృహాల మార్కెట్ వాటాలో 14% నుండి 26%కి పెరిగాయి.పెరుగుతున్న వినియోగదారుల ఆకాంక్షలు, మెరుగైన స్తోమత మరియు జీవనశైలి ఆధారిత గృహాల పట్ల పెరుగుతున్న అభిరుచి ఈ రంగం యొక్క ఊపును నడిపిస్తోంది. పెరుగుతున్న ఖర్చుల కారణంగా తక్కువ ప్రారంభాలు ఉన్నప్పటికీ, బలమైన విలువలు మార్కెట్ స్థితిస్థాపకతను ప్రతిబింబిస్తాయి. క్రెడాయ్ మరియు సిఆర్ఇ మ్యాట్రిక్స్ భారతదేశ గృహ కథ ఇప్పుడు పూర్తి పరిమాణం కంటే విలువ, విశ్వాసం మరియు నాణ్యత గురించి నొక్కిచెప్పాయి. ప్రీమియమైజేషన్, స్థానం మరియు దీర్ఘకాలిక పెట్టుబడి సామర్థ్యంపై దృష్టి సారించిన పరిపక్వ గృహ పర్యావరణ వ్యవస్థను నివేదిక సూచిస్తుంది.

## ఐఐఐటీ-హెచ్ లో వీకెండ్ ఎఐ/ఎంఎల్ శిక్షణ ప్రారంభం



హైదరాబాద్‌లోని ఐఐఐటీ - హెచ్ పరిధిలో 24 వారాల ప్రత్యేక వీకెండ్ శిక్షణ కార్యక్రమాన్ని ఐహబ్-డేటా ప్రారంభిస్తోంది. ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్ రంగాల్లో ప్రాథమిక అవగాహనతోపాటు ప్రాక్టికల్ నైపుణ్యాలను విద్యార్థులకు అందించేందుకు రూపొందించబడింది. సెప్టెంబర్ 28, 2025 నుంచి ప్రారంభమయ్యే ఈ శిక్షణ, ప్రతి ఆదివారం గచ్చిబౌలిలోని ఐఐఐటీ-హెచ్ క్యాంపస్‌లో జరుగనుంది. ఈ కార్యక్రమం హైదరాబాద్ పరిసరాల్లో ఉన్న ఎ.ఐ.సి.టి.ఇ.-ఆమోదిత బి.టెక్ కళాశాలల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అందించబడుతుంది. క్యూరికులం భావనాత్మక స్పష్టత, ట్యూటోరియల్స్, ప్రాజెక్టుల సమన్వయంతో రూపొందించబడింది. శిక్షణ ద్వారా విద్యార్థులు మెషిన్ లెర్నింగ్‌కు సంబంధించిన ప్రధాన కాన్సెప్ట్‌పై బలమైన అవగాహనతో పాటు అమలులో ఉపయోగించే విధానాలను నేర్చుకోవచ్చు.డా. సీ.కె. రాజు ప్రకారం, ఈ కార్యక్రమం విద్యార్థులకు వీకెండ్‌లలో తమ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకునే అరుదైన అవకాశంగా ఉంటుంది. ప్రస్తుతానికి ప్రవేశాలు ప్రారంభమయ్యాయిబీ సీట్లు పరిమితంగా ఉండటంతో త్వరగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచిస్తున్నారు. మరిన్ని వివరాలు అధికారిక లింక్‌లో అందుబాటులో ఉన్నాయి.

## సంతోర్ రాయల్ సాండల్ - త్రిముఖ చందన శ్రద్ధతో వెలుగు



సంతోర్ రాయల్ సాండల్ తన తాజా త్రిపాటి చందన కిట్ ద్వారా చర్మ సంరక్షణలో కొత్త ఆవిష్కరణను తీసుకువచ్చింది. ఇందులో సబ్బు, ఫేస్ ప్యాక్, ఫేస్ సీరమ్ వంటి మూడు ఉత్పత్తులు ఒకే ప్యాకులో లభ్యమవుతున్నాయి. ఈ త్రిముఖ సంరక్షణ విధానం ద్వారా చర్మ వర్ణం మెరుగుపడటం, మచ్చలు తగ్గడం వంటి మార్పులు మొదటి వారంలోనే కనిపించడం క్లినికల్‌గా నిరూపితమైంది.

ఈ ప్రారంభానికి తోడుగా, నటీమణి మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రలో నటించిన కొత్త టీవీ ప్రకటన విడుదలైంది. షూటింగ్ సెట్లో కెమెరా వెనుక ఆమె నిత్య చర్మ సంరక్షణా రహస్యం ఏంటో చూపిస్తుంది %-% సంతోర్ రాయల్ సాండల్ సబ్బు, సీరమ్, మరియు ఫేస్ ప్యాక్. ఇది ఆమె నిజమైన వైభవాన్ని, తేజస్సును ప్రతిబింబిస్తుంది. ప్రకటన ద్వారా, ఆమె ఒక నటిగా కాకుండా సాధారణ అమ్మాయిగా ఉన్న నిజమైన రూపాన్ని చూపిస్తారు.

విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్. ప్రసన్న రాయ్ మాట్లాడుతూ, నేటి యువతకు సరళమైన, సమర్థవంతమైన చర్మ సంరక్షణ అవసరమని, అలాంటి అవసరాలను తీర్చేందుకు ఈ త్రిపాటి చందన ప్యాక్ రూపొందించామని చెప్పారు. సాంప్రదాయ గుణాలను ఆధునికతతో కలిపిన ఈ ప్యాక్, ఆన్‌లైన్ మరియు రిటైల్ మార్కెట్లలో అందుబాటులో ఉంది.

## అమెజాన్ గ్రేట్ ఫ్రీడమ్ సేల్‌లో ఐక్యూఓ ఫోన్లపై భారీ ఆఫర్లు!




అధునాతన పనితీరు గల స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూఓ, అమెజాన్ గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్ సేల్ 2025 సందర్భంగా తన పాపులర్ మోడళ్లపై ఆకట్టుకునే డీల్స్ ప్రకటించింది. జూలై 31, 2025 మధ్యాహ్నం 12 గంటలకు ఈ సేల్ అమెజాన్.ఇన్ లో లైవ్ అవుతుంది. ఐక్యూఓ జెడ్10 సిరీస్, నియో 10 సిరీస్‌తో పాటు ఐక్యూఓ13పై ప్రత్యేక డిస్కౌంట్లు, ఎక్స్చేంజ్ ఆఫర్లు, బ్యాంక్ డీల్స్ అందుబాటులో ఉంటాయి.ప్రత్యేకంగా ఐక్యూఓ జెడ్ 10 లైట్ 6000ఎంఏహెచ్ భారీ బ్యాటరీతో మరింత వినోదానికి సరిపోయేలా డిజైన్ చేయబడింది. జెడ్10ఎక్స్ మోడల్ 6500ఎంఏహెచ్ బ్యాటరీ, 44డబ్ల్యూ ఫాస్ట్ చార్జింగ్, 120హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్, 240హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్‌తో గేమింగ్ అనుభవాన్ని బలపరుస్తుంది. విద్యార్థులు, మల్టీటాస్కింగ్ యూజర్ల కోసం జెడ్10 మరియు జెడ్10ఎక్స్ ఉత్తమ ఎంపికలుగా నిలుస్తున్నాయి.ఫ్లాగ్‌షిప్ వాడకానికి అనువైన ఐక్యూఓ నియో 10 స్నాప్‌డ్రాగన్ 8లు జెన్4చిప్‌సెట్‌తో వస్తోంది, ఇది దేశంలో మొదటిసారిగా అందుబాటులోకి వచ్చింది. నియో 10ఆర్ 6.78 అంగుళాల అమోలేడ్ డిస్‌ప్లే తో వస్తూ విజువల్ అనుభూతిని పెంచుతుంది. ఐక్యూఓ 13 2కె 144హెర్ట్జ్ డిస్‌ప్లే మరియు డైనమిక్ మాన్స్టర్ హాలో ఫీచర్‌తో, వినియోగదారులకు ప్రీమియమ్ అనుభూతిని అందించనుంది. ప్రైమ్ మెంబర్లు ముందే కొనుగోలుకు అవకాశం పొందుతారు.

## ఏడబ్ల్యూఎస్ డెవ్ స్పియర్: సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో ఏఐ విప్లవం




ఏడబ్ల్యూఎస్ డెవ్ స్పియర్ 2025లో, కొత్తగా ప్రవేశపెట్టిన ఏఐ ఆధారిత అభివృద్ధి జీవనచక్రం (ఏఐ-డీఎల్సీ) సాఫ్ట్‌వేర్ అభివృద్ధిని వేగవంతం చేయడంలో కీలకంగా మారింది. ఈ విధానం ద్వారా కోడింగ్, టెస్టింగ్, డిప్లాయ్‌మెంట్ లాంటి పనులను ఏఐ ఏజెంట్లు నిర్వహించగలుగుతున్నాయి. కైరో, యమజాన్ క్యూ డెవలపర్, స్ట్రాండ్ వంటి టూల్స్‌తో ఈ చట్రం అమలు అవుతోంది.

ఇది అభివృద్ధి బృందాలకు వ్యూహాత్మక పనిపై దృష్టి పెట్టేందుకు అవకాశమిస్తోంది.ఈ కార్యక్రమం ద్వారా విప్రో, ఎస్ అండ్ పి గ్లోబల్, ధన్, హ్యాకర్‌రాంక్ వంటి సంస్థలు సాఫ్ట్‌వేర్ తయారీ సమయంలో తీసుకునే సమయాన్ని నెలల నుంచి గంటలకే తగ్గించగలుగుతున్నాయని వివరించారు. దీనితో పాటు ఏఐ-నేటివ్ బిల్డర్స్ సంఘం కూడా ప్రారంభించబడింది. ఇది వ్యక్తులు, అభ్యాసాలు మరియు సంస్థలపై దృష్టి సారించి, ఏఐ ఆధారిత మార్పులను మరింత వేగవంతం చేస్తోంది.భవిష్యత్తులో ఏఐ సామర్థ్యాలపై ఆధారపడే కెరీర్ల కోసం విద్యార్థులు సిద్ధమవ్వాలని లక్ష్యంగా, ఏడబ్ల్యూఎస్ అకాడమీ ద్వారా ఉచిత శిక్షణ, స్కిల్ బిల్డర్, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్లు అందిస్తోంది. అంతేకాక, ఏఐ లీగ్ ద్వారా అభివృద్ధికర్తలు నిజ జీవిత సవాళ్లపై పోటీ పడి, %వి%2 మిలియన్ విలువైన క్రెడిట్లు గెలుచుకునే అవకాశం కలుగుతోంది.

## సన్ ఫార్మా క్యూ1 ఫలితాలు - బలమైన వృద్ధి

సన్ ఫార్మా జూన్ 2025 తో ముగిసిన ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం (క్యూ1 ఆర్థిక సంవత్సరం 26)లో ₹1,37,861 మిలియన్ల స్థూల అమ్మకాలు నమోదు చేసింది, ఇది ఏడాది తేడాతో 10.1% వృద్ధిని సూచిస్తుంది. ₹29,961 మిలియన్ల సవరించిన నికర లాభంతో 5.7% వృద్ధి సాధించింది. భారత మార్కెట్‌లో అమ్మకాలు ₹47,211 మిలియన్లకు చేరగా (13.9% వృద్ధి), అమెరికా మార్కెట్‌లో యుఎస్ డాలర్లు 473 మిలియన్ల అమ్మకాలు జరిగాయి. ఇన్నొవేటివ్ మెడిసిన్స్ అమ్మకాలు యుఎస్ డాలర్లు 311 మిలియన్లు (16.9% వృద్ధి) కాగా, ఎమర్జింగ్ మార్కెట్లు మరియు మిగతా ప్రపంచ మార్కెట్లలోనూ మంచి వృద్ధి కనిపించింది. ఎపిఐ అమ్మకాలు 9.3% పెరిగి ₹5,404 మిలియన్లు అయ్యాయి. ఇబిఐటిడిఎ ₹43,017 మిలియన్లుగా నమోదై 19.2% వృద్ధిని నమోదు చేసింది.కంపెనీ ప్రధానంగా భారత్, అమెరికా, మరియు గ్లోబల్ మార్కెట్లలో స్థిరమైన ప్రదర్శనను కొనసాగిస్తోంది. లెక్సెల్వి ఔషధం అమెరికాలో విడుదల కావడం సంస్థకు కీలక ఘట్టంగా మారింది.

# భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు..



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ వారాంతాన్ని నష్టాలతో ముగించాయి. భారత్‌పై 25 శాతం సుంకం విధించడంతోపాటు ఇతర వాణిజ్య భాగస్వాములపైనా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌లు విధించడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. మరోవైపు విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతుండడం, బలహీన త్రైమాసికాలు వంటివి సూచీలపై ప్రభావం చూపాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలూ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్కరోజులోనే దాదాపు రూ.6 లక్షల కోట్లు ఆవిరై రూ.444 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ 81,074.41 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,185.58) వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వెళ్లినప్పటికీ ఎంతోసేపు నిలవలేదు. ఆపై సూచీ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. చివరికి 585.67 పాయింట్ల నష్టంతో 80,599.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 203 పాయింట్ల నష్టంతో 24,565.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.53గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, టాటా స్టీల్, మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ట్రెంట్, ఏషియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.49 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3346 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# బోష్ హెచ్‌విఏసి రంగంలో ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది

బోష్ హెచ్‌విఏసి రంగంలో ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది



బోష్ కంపెనీ తన ఇప్పటి వరకు అతి పెద్ద కంపెనీ కొనుగోలును విజయవంతంగా పూర్తిచేసింది. జాన్సన్ కంట్రోల్స్ నుంచి హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండిషనింగ్ (హెచ్‌విఏసి) వ్యాపారం మరియు హిటాచీ జాయింట్ వెంచర్‌ను బోష్ స్వాధీనం చేసుకుంది. దీని విలువ సుమారుగా 8 బిలియన్ అమెరికన్ డాలర్లు. ఈ ద్వారా హోమ్ కంఫర్ట్ విభాగం ఆదాయాన్ని 8 బిలియన్ యూరోలు మించనంతగా పెంచుకుంది. 25,000 మందికి పైగా ఉద్యోగులు ఈ విభాగంలో చేరారు. బోష్ కంపెనీ ఇప్పుడు హెచ్‌విఏసి రంగంలో గ్లోబల్ స్థాయిలో ప్రధాన పోటీదారుగా ఎదుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా శీతలీకరణ పరికరాలపై పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో బోష్ వ్యాపారాన్ని వేగంగా విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. అమెరికా, ఆసియా, మధ్యప్రాచ్యం మరియు యూరప్ ప్రాంతాల్లో వేర్వేరు పరిష్కారాలను అందించేందుకు ప్రత్యేకమైన వ్యూహాలతో ముందుకు సాగుతోంది. వాహిక, వాహిక లేని మరియు వీఆర్ఎఫ్ సాంకేతికతల ద్వారా వివిధ ప్రాంతీయ అవసరాలను తీర్చేందుకు ప్రయత్నిస్తోంది. ఈ విస్తరణ ద్వారా 33 తయారీ యూనిట్లు మరియు 26 అభివృద్ధి కేంద్రాలను బోష్ సాధించింది.

కొత్త నాయకత్వ బృందం ఈ విభాగాన్ని మూడు ప్రాంతీయ విభాగాలుగా నడిపించనుంది: అమెరికా, ఆసియా మరియు యూరప్/మిడిల్ ఈస్ట్/ఆఫ్రికా. జాన్ బ్రాక్‌మన్న్ హోమ్ కంఫర్ట్ డివిజన్‌కి అధ్యక్షుడిగా నియమితులయ్యారు. డేవిడ్ బుడ్జిన్స్ అమెరికా బాధ్యతలు చేపడుతారు, ఉల్రిచ్ లిస్మన్ ఆసియాకు బాధ్యత వహిస్తారు. సంస్థ అంతటా సమన్వయం మరియు విలీన ప్రక్రియను ఒలివర్ కౌకల్ ఆధ్వర్యంలో పూర్తి చేయనున్నారు. బోష్ లక్ష్యం 2030 నాటికి హెచ్‌విఏసి మార్కెట్‌ను అధిగమిస్తూ, శక్తి సామర్థ్య పరంగా ప్రపంచానికి ఆదర్శంగా నిలవడం.

# 127 ఏళ్ల తర్వాత భారత్‌కి తిరిగొచ్చిన పిప్రావా బుద్ధ అవశేషాలు



న్యూఢిల్లీ : భారత సాంస్కృతిక వారసత్వానికి గర్వకారణమైన ఈ సందర్భంలో, భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ పవిత్రమైన పిప్రావా బుద్ధ అవశేషాలను విజయవంతంగా తిరిగి దేశానికి తీసుకువచ్చింది. ఇవి భగవాన్ బుద్ధుని భౌతిక అవశేషాలకు సంబంధించినవిగా విశ్వసించబడుతున్నాయి. ఈ అవశేషాలు సుమారు కొన్ని మిలియన్ల డాలర్ల విలువగలవిగా అంచనా వేయబడుతున్నాయి. హాంకాంగ్‌లో జరిగిన ఒక వేలంలో ఇవి కనుగొనబడ్డాయి, అక్కడ ప్రైవేట్ సేకరణదారులు కొనుగోలు చేసే ప్రమాదం ఏర్పడింది.

గాడ్‌రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ సహకారంతో, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ వెంటనే జోక్యం చేసుకొని వేలాన్ని ఆపివేసి, ఈ అపురూప విలువైన అవశేషాలను భారత భూభాగానికి తీసుకువచ్చింది.

ఈ అవశేషాలు 1898లో బ్రిటిష్ సివిల్ ఇంజినీర్ విలియం క్లాక్సన్ పెప్పే చేత పిప్రావాలో (ఇప్పటి ఉత్తర ప్రదేశ్‌లో) కనుగొనబడ్డాయి. సుమారు క్రీస్తుపూర్వం 3వ శతాబ్దంలో బుద్ధుని అనుచరులు వీటిని స్థాపించినట్లు నమ్మబడుతుంది. ఇవి గ్లోబల్ బౌద్ధ సమాజానికి అత్యంత ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగినవిగా, మరియు భారత పురావస్తు చరిత్రలో అత్యంత విలువైన పురావస్తు సంపదల్లో ఒకటిగా పరిగణించబడుతున్నాయి.

సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ శేఖావత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఇది మన కోల్పోయిన వారసత్వాన్ని తిరిగి పొందిన అత్యంత ముఖ్యమైన ఘట్టాల్లో ఒకటి. ఇది మన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి దృష్టి, నాయకత్వం వలన సాధ్యమైంది" అని పేర్కొన్నారు.

ప్రధానమంత్రి మోదీ కూడా సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో తన భావాలను పంచుకుంటూ పేర్కొన్నారు:

"మన సాంస్కృతిక వారసత్వానికి ఇది గర్వకారణమైన రోజు! పవిత్రమైన పిప్రావా భగవాన్ బుద్ధ అవశేషాలు 127 సంవత్సరాల తర్వాత తిరిగి భారత్‌కు రావడం ప్రతి భారతీయుడినీ గర్వపడేలా చేస్తోంది... ఇది మన మహత్తరమైన సంస్కృతిని పరిరక్షించేందుకు, కాపాడేందుకు మన కట్టుబాటును తెలియజేస్తోంది."

ఈ అవశేషాలను త్వరలో ప్రజల దర్శనార్థం ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రదర్శించనున్నారు. 2016 నుండి ఇప్పటివరకు, భారత ప్రభుత్వం 578 పురావస్తువులను కేవలం అమెరికా నుంచే తిరిగి పొందినట్లు సమాచారం. ఇది విదేశాంగ మంత్రిత్వ శాఖ , సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, భారత రాయబార కార్యాలయాలు మరియు పురావస్తు పరిశోధనా విభాగం పరస్పర సమన్వయంతో సాధ్యమైంది. భారత పురాతన వారసత్వాన్ని తిరిగి పొందేందుకు ఈ కార్యాలయాలు నిరంతరం కృషి చేస్తున్నాయి.

# పూనావాల ఫిన్‌కార్ప్ ఏఐ ఆధారిత నాలుగు సొల్యూషన్లు ప్రారంభం



జూలై 2025, ముంబయి: పూనావాల ఫిన్‌కార్ప్ తన డిజిటల్ మార్పిడి ప్రయాణంలో భాగంగా నాలుగు కీలక ఏఐ ఆధారిత పరిష్కారాలను ప్రారంభించింది. వీటిలో ఒకటి ఏజెంటిక్ ఏఐ ఆధారిత డేటా క్వాలిటీ ఇండెక్స్ , మిగిలిన మూడు ఇన్ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్, ఫిన్-బాట్ ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ టూల్, మరియు ఇన్వాయిస్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలు. ఈ పరిష్కారాలన్నీ సంస్థ కార్యకలాపాలు, ఫైనాన్స్, గవర్నెన్స్ మరియు డేటా నాణ్యతలో వేగం, ఖచ్చితత్వం మరియు స్కేలబిలిటీని మెరుగుపరచడంలో దోహదపడతాయి.

పీఎఫ్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ అర్వింద్ కపిల్ ప్రకారం, ఏఐను ఒక మామూలు నవీకరణగా కాకుండా, సంస్థ కార్యకలాపాల్లో భాగంగా దీర్ఘకాలికంగా నిర్మిస్తున్న సామర్థ్యంగా చూస్తున్నారు. కంపెనీ ప్రస్తుతం 35 ఏఐ ప్రాజెక్టులపై పని చేస్తోంది,పూనావాల ఫిన్‌కార్ప్ అందించిన ఏజెంట్ ఏఐ ఆధారిత డిక్యూఐ సిస్టమ్ సంస్థలోని డేటా నాణ్యతను స్వయంగా విశ్లేషించి, వ్యత్యాసాలను గుర్తించి, మారుతున్న వ్యాపార అవసరాలు మరియు నియంత్రణ ప్రమాణాలకు అనుగుణంగా తన లాజిక్‌ను అప్‌డేట్ చేసుకునే సామర్థ్యం కలిగి ఉంది.

ఇది మానవ జోక్యం లేకుండానే ఆడిట్‌కు సిద్ధమైన పారదర్శకతను కలిగిస్తుంది. ఇదే విధంగా, ఏఐ ఆధారిత ఇన్ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్ ద్వారా రీజినల్ లీగల్ డాక్యుమెంట్లను చదివి, మల్టీలాంగ్వేజ్ అనువాదంతో మరియు ఇంటెలిజెంట్ డేటా ఎక్స్‌ట్రాక్షన్‌తో చట్టపరమైన ప్రమాణాలు పూర్తిగా పరీక్షిస్తుంది. గతంలో 2-3 రోజులు పట్టే ప్రాసెస్‌ను, ఇప్పుడు కేవలం 5 నిమిషాల్లో పూర్తి చేయగలుగుతోంది.

ఫిన్-బాట్ అనే ఏఐ ఆధారిత ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ టూల్, సంస్థలోని అనేక సిస్టంల నుంచి డేటాను ఏకీకృతంగా సేకరించి, స్పష్టమైన మరియు అనుకూలంగా ఉండే ఫైనాన్షియల్ రిపోర్టులు తయారు చేస్తుంది.

ఇది అంతర్గత గవర్నెన్స్‌ను మెరుగుపరచడమే కాకుండా, నిర్ణయాల వేగాన్ని పెంచుతుంది. అలాగే, ఇన్వాయిస్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ సగటున వచ్చే వాణిజ్య ఇన్వాయిస్లను స్కాన్ చేసి, పాలసీ ప్రాతిపదికన వాటిని ఆటోమేటెడ్‌గా చదివి, వాలిడేట్ చేసి, ఖచ్చితత్వాన్ని పెంచుతుంది. దీని ద్వారా ఆర్థిక బృందం ఎక్కువ వాల్యూమ్ ఉన్న ఇన్వాయిస్లను తక్కువ సమయంలో, ఎక్కువ స్పష్టతతో ప్రాసెస్ చేయగలుగుతోంది.

# భారతదేశం వ్యాప్తంగా షాప్సీ బలోపేతం, వినియోగదారుల విశ్వాసం

భారతదేశం వ్యాప్తంగా షాప్సీ బలోపేతం, వినియోగదారుల విశ్వాసం

షాప్సీ నాలుగు సంవత్సరాల్లో 450 మిలియన్లకు పైగా యాప్ డౌన్లోడ్లు సాధించి, భారతదేశంలోని టైర్ 4ం పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాల్లో తన ఉనికిని బలపరిచింది. ఈ కాలంలో 11.5 మిలియన్ల కొత్త వినియోగదారులు షాప్సీ ద్వారా తమ మొదటి ఇ-కామర్స్ అనుభవాన్ని పొందారు. భాగల్పూర్, మేదినీపూర్, దుండా, రాజ్‌నగర్ వంటి ప్రాంతాల్లో డిమాండ్ భారీగా పెరిగింది. షాప్సీ 19,000కు పైగా పిన్ కోడ్లకు డెలివరీ చేస్తూ, 1,300 విభాగాలలో 16 మిలియన్లకు పైగా ఉత్పత్తులను అందిస్తోంది. ప్రాంతీయ భిన్న అభిరుచులకు అనుగుణంగా తన ఎంపికలను రూపొందించి వినియోగదారుల విశ్వాసాన్ని పెంచింది.డిజిటల్ ప్రపంచంలో కొత్తగా ప్రవేశించే వినియోగదారుల కోసం సులభమైన ఇంటర్‌ఫేస్, స్థానికీకృత ఎంపికలు, %ూ×% ఆధారిత వ్యక్తిగతీకరణ వంటి సౌకర్యాలు షాప్సీ అందిస్తోంది. తక్కువ బ్యాండ్‌విడ్త్ ఉన్న ప్రాంతాల్లో కూడా యాప్ నిష్పత్తిగా పనిచేస్తుంది.గ్రాండ్ షాప్సీ మేళా, ఎండ్ ఆఫ్ సీజన్ సేల్ వంటి వేడుకలు డిజిటల్ కుటుంబాలకు ప్రత్యేకమైన షాపింగ్ సంబరాలుగా మారాయి. వీటివల్ల విక్రేత వ్యాపారం పెరిగి, వినియోగదారులకు మంచి అనుభవం లభిస్తోంది.షాప్సీ దేశ వ్యాప్తంగా 1.4 మిలియన్లకు పైగా విక్రేతలకు మద్దతు ఇస్తూ, నాణ్యతా నియంత్రణతో పాటు ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఐదవ సంవత్సరంలోకి అడుగు వేసిన షాప్సీ, భారతదేశంలోని ప్రతీ వినియోగదారుని, విక్రేతను చేరేందుకు నిబద్ధతగా పనిచేస్తోంది.భారతదేశం నలుమూలలలోకి షాప్సీ విస్తరణ: టైర్ 1 నుంచి టైర్ 4 పట్టణాల వరకుప్రారంభించిన నాటి నుండి, షాప్సీ తన శ్రేణిని రెండు రెట్లు విస్తరించి, టైర్ 1 నుంచి టైర్ 4 పట్టణాల వరకు భారతదేశంలోని ప్రతి మూలకు చేరుకుంది. సీతామఢీలో చీరలు అయినా, మోకోక్చుంగ్లో మిక్సర్లు అయినా ఈ ప్లాట్‌ఫామ్‌ను భారతదేశం యొక్క లోతైన భూభాగాల్లోని వినియోగదారుల రోజువారీ వాణిజ్య అవసరాలకు శక్తినిస్తుంది. ఉత్తర మరియు తూర్పు ప్రాంతాల్లో జమ్మూ కాశ్మీర్, మిజోరం, సిక్కిం వృద్ధిలో ముందుండగా, దక్షిణ మరియు పశ్చిమ భారతంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గోవా వంటి రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లుగా అవతరించాయి.

## డీసీబీ బ్యాంక్ క్యూ1 ఫలితాలు - లాభాల్లో 20% వృద్ధి

డీసీబీ బ్యాంక్ 2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో (క్యూ1 ఆర్థిక సంవత్సరం 26) ₹157 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది, ఇది గత సంవత్సరం ఇదే త్రైమాసికంలో ₹131 కోట్లు ఉండగా 20% వృద్ధిని సూచిస్తుంది. బ్యాంక్ అడ్వాన్సులు సంవత్సరానికిసంవత్సరం 21% పెరిగాయి, ముఖ్యంగా కో-లెండింగ్ 162% వృద్ధి, మోర్టేజ్ లోన్లు 17%, కన్స్ట్రక్షన్ ఫైనాన్స్ 34%, అగ్రి & ఇన్‌క్లూజివ్ బ్యాంకింగ్ 12% వృద్ధిని చూపించాయి. డిపాజిట్లు 20% పెరిగాయి. జూన్ 30, 2025 నాటికి స్థూల ఎన్‌పిఎ 2.98% కాగా నికర ఎన్‌పిఎ 1.22% గా ఉంది.

ప్రీవెన్ కుట్టీ మాట్లాడుతూ, బ్యాంక్ నిరంతరం టాప్ లైన్, బాటమ్ లైన్ వృద్ధిలో స్థిరత్వాన్ని చూపుతోందని చెప్పారు. క్యాపిటల్ అడిక్వసీ రేషియో 16.66% ఉండగా, టియర్ I 14.20%, టియర్ II 2.46% ఉంది. నెట్ ఇంట్రెస్ట్ ఇన్‌కమ్ ₹581 కోట్లు కాగా, నాన్-ఇంట్రెస్ట్ ఇన్‌కమ్ ₹236 కోట్లు నమోదైంది. మొత్తంగా బ్యాంక్ ఆస్తులు ₹77,395 కోట్లకు పెరిగాయి. బ్యాంక్ తన ఖర్చులను నియంత్రిస్తూ మెరుగైన వృద్ధిని సాధించడానికి కట్టుబడి ఉంది.

## సియట్ నూతన ఖనిజ రేడియల్ టైర్ 'రాక్‌రాడ్' ఆవిష్కరణ




31 జూలై 2025, ముంబయి: భారతీయ టైర్ తయారీ సంస్థ సీఏఏటీ (సియట్) 'రాక్‌రాడ్' అనే తన తొలి రేడియల్ టైర్‌ను లాంచ్ చేసింది. ఇది ప్రత్యేకంగా మైనింగ్ మరియు గట్టి భూమి కోసం రూపుదిద్దిన టైర్. ఒడిశా బార్బిల్ గనులు నుండి ఇండోనేషియా అరణ్యాల వరకు పరీక్షలు నిర్వహించగా, దీని పటిష్టత, ట్రాక్షన్ మరియు మైలేజ్ విశేషంగా మెరుగ్గా ఉన్నట్లు తేలింది. 'ఎస్-టైప్' ట్రెడ్ డిజైన్‌తో రూపొందిన ఈ టైర్ అసమానమైన భూములపై మంచి గ్రిప్ ఇస్తుంది. ప్రత్యేకమైన సైడ్వాల్ కాంపౌండ్ ద్వారా కట్ రెసిస్టెన్స్ పెరుగుతుందని సియట్ పేర్కొంది. ఇతర కంపెనీలతో పోలిస్తే బీట్ డ్యూరబిలిటీ 7% ఎక్కువగా ఉందని వారి అంతర్గత పరీక్షల్లో తేలిందని తెలిపింది. తొలుత 11.00ఆర్20 సైజులో లభించే ఈ టైర్ ఒడిశా, ఝార ండ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, గుజరాత్, కర్ణాటక, తమిళనాడు వంటి ప్రాంతాల్లో అందుబాటులో ఉంటుంది.

ఈ లాంచ్‌తో మైనింగ్ టైర్ మార్కెట్లో రేడియలైజేషన్‌కు సియట్ మద్దతు తెలిపింది. దీని ద్వారా తక్కువ వ్యర్థాలు, ఎక్కువ జీవితకాలంతో పాటు స్థిరమైన ప్రదర్శన కూడా సాధ్యమవుతుందని కంపెనీ పేర్కొంది.

## టయోటా కిర్లోస్కర్ - బిడ్‌కిన్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఒప్పందం



మహారాష్ట్ర బిడ్‌కిన్‌లో ఉన్న 100 ఏళ్ల చరిత్ర గల ప్రభుత్వ పాఠశాల జిల్లా పరిషత్ కేంద్ర ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి టయోటా కిర్లోస్కర్ మోటార్ మరియు జిల్లా పరిపాలన మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ప్రస్తుతం 800 మందికి పైగా విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు, ఆధునిక వసతులతో కూడిన బలమైన మౌలిక సదు-పాయాలను నెలకొల్పే ప్రయత్నంలో భాగంగా ఈ ఒప్పందం కుదిరింది. 2025 నుంచి 2028 వరకు మూడు సంవత్సరాల పాటు ఈ ప్రాజెక్ట్‌ను దశలవారీగా అమలు చేయనున్నారు.

ఈ చర్యతో విద్యారంగం పై తమ నిబద్ధతను నిరూపిస్తూ, టయోటా సంస్థ సమాజ అభివృద్ధి కోసం విద్యా రంగాన్ని కీలక స్తంభంగా భావిస్తోంది. విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచడమే కాకుండా, సమాజాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో టయోటా "సముదాయ వికాస్" అనే తత్వాన్ని అనుసరిస్తోంది. టయోటా ఇప్పటికే దేశవ్యాప్తంగా 42 లక్షలకు పైగా జీవితాలను తన %జూ=% కార్యక్రమాల ద్వారా ప్రభావితం చేసింది. ఈ కొత్త చొరవతో బిడ్‌కిన్ ప్రాంత విద్యార్థులకు మంచి భవిష్యత్తు నిర్మాణానికి బలమైన మౌలికాధారాలు సిద్ధం కానున్నాయి.

## 23 కోట్ల ట్రేడింగ్ ఖాతాల మైలురాయిని అధిగమించింది




జూలై 2025 నాటికి ఎన్ఎస్ఇ దేశవ్యాప్తంగా ట్రేడింగ్ ఖాతాల సంఖ్య 23 కోట్లకు చేరుకుంది. ఈ మైలురాయిని కేవలం మూడు నెలల్లోనే చేరుకోవడం విశేషం. మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, గుజరాత్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలు కలిపి సుమారు సగం ఖాతాల వాటా కలిగి ఉన్నాయి. యువత, మొదటిసారి పెట్టుబడిదారులలో అధిక స్థాయిలో మార్కెట్ ప్రవేశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో, ఎన్ఎస్ఇ పెట్టుబడిదారుల ఆర్థిక అవగాహన కోసం దేశవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

ఇన్వెస్టర్ అవగాహన కార్యక్రమాల ద్వారా ఎన్ఎస్ఇ8 లక్షల మందికి పైగా చేరుకోవడం, ఐపిఎఫ్ ఫండ్ 2,573 కోట్లకు చేరడం, స్టాక్ మార్కెట్ ద్వారా సంపద సృష్టి పెరగడం వంటి అంశాలు మార్కెట్ అభివృద్ధిని సూచిస్తున్నాయి. డిజిటలైజేషన్, ఫిన్‌టెక్ విస్తరణ, ప్రభుత్వ విధానాల వల్ల రిటైల్ పెట్టుబడిదారుల వృద్ధికి దోహదపడుతోంది. ఎన్ఎస్ఇ బిజినెస్ డెవలప్మెంట్ అధికారి శ్రీరామ్ కృష్ణన్ ప్రకారం, ఈ వృద్ధి స్థిరమైన పెట్టుబడిదారుల విశ్వాసాన్ని, మౌలిక మార్పుల ప్రభావాన్ని, టెక్నాలజీ ఆధారిత పరిష్కారాల విజయాన్ని స్పష్టంగా చూపిస్తోంది.

## శామ్‌సంగ్, స్టార్టప్ ఇండియా ఏకం యువ ఆవిష్కర్తలకు సాధికారత



సామ్‌సంగ్ మరియు స్టార్టప్ ఇండియా మధ్య సమగ్ర భాగస్వామ్య ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం 'Solve for Tomorrow' కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలను, ముఖ్యంగా రెండో, మూడో స్థాయి నగరాల్లోని విద్యార్థులను, ప్రోత్సహించడానికి దోహదపడుతుంది. డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా మరియు ఆత్మనిర్భర్ భారత్ వంటి కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలకు అనుగుణంగా, య-ువతలో సాంకేతిక విజ్ఞానం, ఆవిష్కరణ శక్తిని పెంపొందించడమే లక్ష్యం.

ఈ భాగస్వామ్యం ద్వారా స్టార్టప్ ఇండియా యొక్క దేశవ్యాప్తంగా ఉన్న ఇన్క్యుబేటర్ల నెట్‌వర్క్‌ను సామ్‌సంగ్ వినియోగిస్తుంది. విద్యార్థులకు మెంటార్షిప్, ప్రోటోటైప్ డెవలప్‌మెంట్, మార్కెట్ లింకేజ్, పెట్టుబడి అవకాశాలు లభిస్తాయి. యువత తాము నివసించే ప్రాంతాల్లోని సమస్యలను గుర్తించి, వాటికి టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలు అందించేలా ప్రోత్సహించబడతారు. ముఖ్యంగా సమస్తిపూర్ (బిహార్), గుంటూరు (ఆంధ్రప్రదేశ్), బారాముల్లా (జమ్మూ కాశ్మీర్), కాచార్ (అస్సాం) లాంటి జిల్లాల నుండి వచ్చిన యువత టాప్ 100 జాబితాలో చోటుదక్కించుకోవడం గమనార్హం.

2025 ఎడిషన్‌లో నలుగురు విజేతలకు రూ.1 కోటి గ్రాంట్, టాప్ 20 జట్లకు రూ.20 లక్షలు, టాప్ 40 జట్లకు రూ.8 లక్షల బహుమతులు లభిస్తాయి. ఆరోగ్యం, విద్య, పర్యావరణం, కృత్రిమ మేధస్సు వంటి నాలుగు కీలక రంగాల్లో యువత నుండి వచ్చిన ఆవిష్కరణలు దేశ భవిష్యత్తు మార్గాన్ని సూచిస్తున్నాయి. ఈ కార్యక్రమం భారత యువతను ప్రపంచ వేదికల వైపు నడిపించే పునాది వేస్తోంది.

## వైజాగ్ నిపుణులకు ట్యాలీ గౌరవ



వైజాగ్‌లోని టాక్స్ మరియు అకౌంటింగ్ నిపుణులు ఎంఎస్ఎంఈల డిజిటల్ పరివర్తనలో కీలక పాత్ర పోషించినందుకు ట్యాలీ సొల్యూషన్స్ ప్రత్యేక కార్యక్రమం ద్వారా సత్కరించింది. 'టాక్స్ అండ్ అకౌంటింగ్ టైటాన్స్' కార్యక్రమం ద్వారా 9 మందికి వివిధ విభాగాలలో అవార్డులు లభించాయి. వీరంతా టెక్నాలజీ వినియోగంతో వ్యాపారాలను ఆధునీకరించడంలో ముందుండారు.ఈ కార్యక్రమం ద్వారా టెక్నాలజీ స్వీకరణకు నిపుణుల కృషిని గౌరవిస్తూ, వృద్ధి, సామర్థ్యం, అనుగుణ్యతలకు తోడ్పాటు ఇచ్చినందుకు గుర్తింపు లభించింది. ట్యాలీ ప్రతినిధులు కమ్యూనిటీ సహకారాన్ని అభినందిస్తూ, ఎంఎస్ఎంఈలకు బలమైన డిజిటల్ పునర్నిర్మాణ వాతావరణం కల్పించేందుకు తమ కట్టుబాటును తెలిపారు.



# ఏఐ రాకతో ఉద్యోగాలు హుష్....!

## 40 శాతం వరకు కోతలు తప్పదంటున్న నిపుణులు రానున్న రోజుల్లో మరింత హవా చాటడం ఖాయంగా పరిస్థితులు

### ఏఐతో రీప్లేస్ అయ్యే అవకాశం ఉన్న టాప్ 40 ఉద్యోగాలు

ఇంటర్ప్రెటర్స్, ట్రాన్స్లేటర్స్ / హిస్టోరియన్స్/ ప్యాసింజర్ అటెండెంట్స్/ సేల్స్ రిప్రజెంటేటివ్స్ ఆఫ్ సర్వీసెస్ / రైటర్స్, ఆథర్స్/ కస్టమర్ సర్వీస్ రిప్రజెంటేటివ్స్ / సీఎన్సీ టూల్ ప్రోగ్రామర్స్ / టెలిఫోన్ ఆపరేటర్స్ /టికెట్ ఏజెంట్స్, ట్రావెల్ క్లర్క్స్/ బ్రాడ్కాస్ట్ అనౌన్సర్స్, రేడియో డిజెలు / బ్రోకరేజ్ క్లర్క్స్/ ఫార్మ్, హోం మేనేజ్మెంట్ ఎడ్యుకేటర్స్/ టెలిమార్కెటర్స్ కాన్సియర్జెస్ / పొలిటికల్ సైంటిస్ట్స్/ న్యూస్ అనాలిస్ట్స్, రిపోర్టర్లు, జర్నలిస్టులు/ మాథమెటిక్షియన్స్/ టెక్నికల్ రైటర్స్ / ప్రూఫ్రెడర్స్, కాపీ / మార్కర్స్/ హోస్టు / ఎడిటర్లు/ బిజినెస్ టీచర్స్ (పోస్ట్సెకండరీ) / పబ్లిక్ రిలేషన్స్ స్పెషలిస్ట్స్ / డెమోన్స్ట్రేటర్స్, ప్రొడక్ట్ ప్రమోటర్స్ / అడ్వర్టైజింగ్ సేల్స్ ఏజెంట్స్ / న్యూ అకౌంట్స్ క్లర్క్స్ / స్టాటిస్టికల్ అసిస్టెంట్స్/ కౌంటర్, రెంటల్ క్లర్క్స్ / డేటా సైంటిస్టులు / పర్సనల్ ఫైనాన్షియల్ అడ్వైజర్స్ / ఆర్కైవిస్ట్స్ / ఎకనామిక్స్ టీచర్స్ (పోస్ట్సెకండరీ) / వెబ్ డెవలపర్స్ / మేనేజ్మెంట్ అనాలిస్ట్స్ / జియోగ్రాఫర్స్ / మోడల్స్ / మార్కెట్ రీసెర్చ్ అనాలిస్ట్స్ / పబ్లిక్ సేఫ్టీ టెలికమ్యూనికేటర్స్ / స్విచ్బోర్డ్ ఆపరేటర్స్ / లైబ్రరీ సైన్స్ టీచర్స్ (పోస్ట్సెకండరీ)

### )ఏఐ ప్రభావం ఈ ఉద్యోగాల్లో ఉండదు

**మానవ శ్రమ–ఆధారంగా చేసే ఉద్యోగాలను ఏఐ రిప్లేస్ చేయలేదు. ఈ కింది ఉద్యోగాలు చేసేవారు–సేఫ్..**

ఫ్లెబొటమిస్ట్స్ / నర్సింగ్ అసిస్టెంట్స్ / హాజర్డస్ మెటీరియల్స్ రిమూవల్ వర్కర్స్ / హెల్పర్స్ %–% పెయింటర్స్, ప్లాస్టర్స్/ ఎంబాల్మర్స్/ ప్లాంట్, సిస్టమ్ ఆపరేటర్స్/ ఒరల్, మ్యాక్సిలోఫేషియల్ సర్జన్లు / ఆటో గ్లాస్ ఇన్స్టాలర్స్ / షిప్ ఇంజనీర్స్ / టైర్ రిపేరర్స్/ ప్రోస్తోడాంటిస్ట్స్ / హెల్పర్స్ %–% ప్రొడక్షన్ వర్కర్స్ / హైవే మెయింటెనెన్స్ వర్కర్స్ / మెడికల్ ఎక్విప్మెంట్ ప్రిపేరర్స్/ ప్యాకేజింగ్, ఫిల్లింగ్ మెషిన్ ఆపరేటర్స్ / మెషిన్ ఫీడర్స్ / డిష్వాషర్లు / సిమెంట్ మేసన్స్ / ఫైర్ఫైటర్స్ సూపర్వైజర్లు / ఇండస్ట్రియల్ ట్రక్ ఆపరేటర్స్ / ఫ్తాల్మిక్ మెడికల్ టెక్నీషియన్స్ / మసాజ్ థెరపిస్టులు / సర్జికల్ అసిస్టెంట్స్ / టైర్ బిల్డర్స్ / హెల్పర్స్ – రూఫర్స్/ గ్యాస్ కంప్రెసర్ ఆపరేటర్స్ / రూఫర్స్ / రౌస్టబౌట్స్ (ఐల్, గ్యాస్)/ మైడ్స్, హౌస్కీపింగ్ వర్కర్స్ / పేవింగ్, ట్యాంపింగ్ ఎక్విప్మెంట్ ఆపరేటర్స్ / లాగింగ్ ఎక్విప్మెంట్ ఆపరేటర్స్ / మోటర్బోట్ ఆపరేటర్స్ / ఆర్డర్లీస్ /ఫ్లోర్ సాండర్స్ / పైల్ డ్రైవర్ ఆపరేటర్స్/ రైలు ట్రాక్ లేయింగ్ వర్కర్స్/ ఫౌండ్రీ మోల్డ్ మేకర్స్ / వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఆపరేటర్స్ / బ్రిడ్జ్, లాక్ టెండర్స్/ డ్రెజ్ ఆపరేటర్స్

**ఏఐకు సంబంధించిన ఆదాయ అసమానత ప్రభావం, అధిక జీతం పొందే ఉద్యోగులను ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా కంపెనీల ఉత్పాదకత ఏఐ ద్వారా పెరగడంతో కచ్చితంగా ఆయా కంపెనీలు ఏఐ వాడకాన్ని పెంచుతాయి. తద్వారా ఉద్యోగ కల్పన ప్రభావితం అవుతుంది. అయితే పెరిగిన టెక్నాలజీ గురించి భయపడకుండా ఏఐపై పని చేసేలా ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణనిస్తే ఉద్యోగాలు ఉండే పరిస్థితి ఉంటుందని మరికొందరి అభిప్రాయం. ఈ విశ్లేషణ కొన్ని ఉద్యోగాలను పూర్తిగా భర్తీ చేయగల సామర్థ్యాన్ని ఏఐ సూచించినప్పటికీ ఇది మానవ పనిని పూర్తి చేసే అవకాశం ఉందని మాత్రం తెలుస్తుంది. అభివృద్ధి చెందుతున్న, తక్కువ-ఆదాయ దేశాలపై ఈ ప్రభావాన్ని అధిగమించి, అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు దాదాపు 60 శాతం ఉద్యోగాలపై ప్రభావం చూపుతాయని భావిస్తున్నారు.. స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ లో ఏఐ పై జరుగుతున్న చర్చలు ఈ వాదనను బలపరుస్తున్నాయి. మరిన్ని వివరాలలోకి వెళితే..**



అంతర్జాతీయ ద్రవ్య నిధి విశ్లేషణ ప్రకారం దాదాపు 40 శాతం ప్రపంచ ఉద్యోగాలు ఏఐ ద్వారా ప్రభావితమవుతాయని అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు, తక్కువ-ఆదాయ దేశాల కంటే అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు మరింత ప్రభావితమవుతాయని పేర్కొంటున్నారు. ఏఐ మొత్తం అసమానతను పెంచే అవకాశం ఉందని, సాంకేతికత సామాజిక ఉద్రిక్తతలకు ఆజ్యం పోయకుండా నిరోధించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు నిపుణులు పేర్కొంటున్నారు.ఇటీవల కాలంలో కంపెనీలు ఏఐలో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి, ఇది ఉద్యోగులలో వారి పాత్రల భవిష్యత్ గురించి ఆందోళనలకు తెరలేపేలా ఉంది. ఏఐ కోసం రెగ్యులేటరీ ఫ్రేమ్వర్క్లు ప్రపంచవ్యాప్తంగా పరిగణించబడుతున్న సమయంలో ఐఎంఎఫ్ తాజా విశ్లేషణ ఏఐ వృద్ధిని సూచిస్తుంది. ఏఐ కోసం రక్షణలను ఏర్పాటు చేయడానికి యూరోపియన్ యూనియన్ డిసెంబర్లో ఒక తాత్కాలిక ఒప్పందానికి చేరుకుంది. అయితే యునైటెడ్ స్టేట్స్ ఇప్పటికీ దాని సమాఖ్య నియంత్రణ వైఖరిని అధ్యయనం చేస్తుంది.

**ఏఐ సంబంధిత నైపుణ్యాలు ఉన్నవారికి పెద్దపీట**

టెక్ కంపెనీలు ఒకవైపు ఉద్యోగులను తొలగిస్తున్నప్పటికీ, మరోవైపు ఏఐ సంబంధిత నైపుణ్యాలు ఉన్నవారికి పెద్దపీట వేస్తున్నాయి. చాలా కంపెనీలు ఏఐ, ఆటోమేషన్, మెషిన్ లెర్నింగ్ ఆధారంగా తమ కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించుకుంటున్నాయి. దీంతో సాధారణ ఉద్యోగాలకు గండిపడుతోందని, ఏఐ ఆధారిత ఉద్యోగాలకు డిమాండ్ పెరుగుతోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

**వైద్య రంగంలో ఏఐ సామర్థ్యాలు.. కానీ ప్రమాదకరమే..**

సామ్ ఆల్ట్మన్ తన విస్తృతమైన ఏఐ దృష్టిని కేవలం కాల్ సెంటర్లకు మించి, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ వరకు విస్తరింపజేశారు. తన కంపెనీ సృష్టించిన ఏఐ ఇప్పటికే ప్రపంచ స్థాయి వైద్యుడిగా పనిచేయగలదని ఆయన వాదించారు."చాట్జీపీటీ ఈ రోజు చాలావరకు, ప్రపంచంలోని చాలా మంది వైద్యుల కంటే మెరుగైన నిర్ధారణ చేయగలదు," అని ఆయన చెప్పారు. ఏఐ రోగ నిర్ధారణలో మానవుల కంటే మెరుగ్గా పనిచేయగలదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.



**ఏఐ,–ఆటోమేషన్–దెబ్బకు లక్ష ఉద్యోగాలకు కోత**

ఈ ఏడాది మొత్తంగా చూస్తే, ఇప్పటి వరకు లక్షకు పైగా ఉద్యోగాలు కోల్పోయినట్లు అంచనా. కంపెనీలు తమ వ్యయాలను తగ్గించడంలో భాగంగా ఏఐ ఆధారిత టూల్స్, ఆటోమేషన్ పరిజ్ఞానాన్ని పెరిగించడంతో మానవ శక్తిపై ఆధారపడే ఉద్యోగాలు తగ్గిపోతున్నాయి. పనితీరు మెరుగుదల పేరుతో సాంకేతిక మార్పులు తీసుకువచ్చిన సంస్థలు, అదే సమయంలో అనేక మంది ఉద్యోగులను విడిచిపెడుతుండటంతో తీవ్ర ఆందోళన నెలకొంది. ఇది కేవలం ఐటీ రంగానికే పరిమితం కాకుండా, మార్కెటింగ్, కస్టమర్ సపోర్ట్, కంటెంట్ క్రియేషన్ వంటి విభాగాలపై కూడా ప్రభావం చూపుతోంది. %ూ×% ఎదుగుదలతో పాటు, ఉద్యోగ భద్రతపై ఈ ప్రభావం పునరాలోచనకు దారి తీస్తోంది.

### ఏఐతో రీప్లేస్ అయ్యే అవకాశం ఉన్న టాప్ 40 ఉద్యోగాలు ఇవే..

కృత్రిమ మేధతో ఇప్పటికే చాలా మంది ఉద్యోగాలు పోతున్నాయి. ఇక సమీప భవిష్యత్తులో ఏఐ మరింత అభివృద్ధి చెందాక పరిస్థితి ఎలా ఉంటుంది? ఏయే రంగాల్లో ఉద్యోగాలు ఊడిపోతాయి?ఏఐ అప్లికబిలిటీ ఎక్కువగా ఉన్న ఉద్యోగాలు అత్యధిక ప్రమాదంలో ఉన్నాయి. అంటే కృత్రిమ మేధ సులభంగా ఆ పనిని చేస్తుంది). ముఖ్యంగా ఐటీ, రైటింగ్, కస్టమర్ సపోర్ట్ వంటి రంగాల్లో ఇది ఎలా ప్రభావితం చేస్తుందో ఈ అధ్యయనంలో తేల్చింది.ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చుల తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. కరోనా వైరస్ వ్యాప్తి కారణంగా 2019లో మొదలైన ఈ కోతలు.. ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఈ ఏడాది కూడా వందలాది కంపెనీలు.. లక్షలాది మంది ఉద్యోగులను తొలగించాయి. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ లాంటి దిగ్గజ కంపెనీలు విడతల వారీగా లేఆఫ్స్ ప్రకటించాయి. ఖర్చుల తగ్గింపు, కంపెనీల పునర్వ్యవస్థీకరణ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వ్యాప్తి వంటి కారణాలతో ఈ ఏడాది ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా లక్షకు పైగా టెక్ ఉద్యోగాలకు కోత పడింది. దిగ్గజ ఐటీ సంస్థ మైక్రోసాఫ్ట్ కూడా నిన్న వేలాది మందిపై వేటు వేసింది. ప్రధానంగా %ఎఔ%, గేమింగ్ యూనిట్లలో 9,100 మంది ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోనున్నారు.



### ఇంటెల్లో

మరోవైపు, చిప్ తయారీ దిగ్గజం ఇంటెల్ తన గ్లోబల్ వర్క్ఫోర్స్లో 20 శాతం వరకు కోత విధించేందుకు సిద్ధమవుతోంది. జూలై మధ్యలో ఈ తొలగింపులు ఉండనున్నట్లు తెలిసింది. చిప్ డిజైన్, క్లౌడ్ ఆర్కిటెక్చర్, ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు లేఆఫ్లు ప్రభావితం కానున్నారు. సమర్థతను పెంచి, చిన్న బృందాలతో వేగంగా పని చేయ డమే తమ లక్ష్యమని కంపెనీ నూతన సీఈవో లిప్–బు టాన్ పేర్కొన్నారు. అమెజాన్, గూగుల్, మెటా వంటి ఇతర అగ్రశ్రేణి ఐటీ కంపెనీలు కూడా ఇదే బాటలో పయనిస్తున్నాయి. అమెజాన్ తన బుక్స్, కిండిల్ విభాగాలతో పాటు పలు ఇతర టీమ్లలో వంద మంది వరకూ ఉద్యోగులను తగ్గించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రానున్న రోజుల్లో మరింత మందిని తొలగించేందుకు అమెజాన్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఖర్చు తగ్గింపు ప్రణాళికలో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 14,000 మందిని తగ్గించాలని యోచిస్తోంది. అంటే దాదాపు 13 శాతం అన్నమాట.

### మైక్రో సాఫ్ట్ లో

వ్యయ నియంత్రణలో భాగంగా సాఫ్ట్వేర్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ మరోసారి భారీగా ఉద్యోగుల తొలగింపును చేపట్టింది. మొత్తం ఉద్యోగుల సంఖ్యలో 4 శాతానికి తక్కువ కాకుండా తొలగించాలని నిర్ణయించింది. దీంతో సుమారు 9 వేల మంది ఉద్యోగాలు కోల్పోనున్నారు. ఈ తొలగింపులు %ఎఔ%, గేమింగ్ విభాగాల్లో ఉండనున్నాయి. గత 18 నెలల కాలంలో మైక్రోసాఫ్ట్ చేపట్టనున్న నాల్గో అతిపెద్ద ఉద్యోగాల కోత ఇదే కావొచ్చని టెక్ వర్గాలు భావిస్తున్నాయి. కాగా, మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది మే నెల మధ్యలో వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తమ సిబ్బందిలో మూడు శాతం మందికి లేఆఫ్ ఇచ్చింది. అంటే దాదాపు 6వేల మందిని తొలగించింది. 2023లో 10 వేలమందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు. మేనేజ్మెంట్ స్థాయిలను తగ్గించడం, సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడమే ముఖ్య లక్ష్యమని సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఇక ఈ ఏడాది జనవరి, జూన్ నెల్లో కూడా పనితీరు ఆధారంగా కొంతమందిని సంస్థ తొలగించిన విషయం తెలిసిందే. డైనమిక్ మార్కెట్లో పోటీదారుగా నిలవడానికి, కంపెనీ పునర్ నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవడానికి కోతలు తప్పడం లేదని మైక్రోసాఫ్ట్ పేర్కొంది. 'మార్కెట్లో పైచేయి సాధించేలా సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తున్నాం' అని మైక్రోసాఫ్ట్ తెలిపింది.

### ఐబిఎంలో

టెక్ దిగ్గజం ఐబీఎం కూడా పెద్ద సంఖ్యలో ఉద్యోగులను తొలగించినట్లు సమాచారం. దాదాపు 8 వేల మంది ఉద్యోగులపై వేటు వేసినట్లు తెలిసింది. లేఆఫ్లు గురైన వారిలో ఎక్కువ భాగం హెచ్ఆర్ విభాగం (%=% నుంచే ఉన్నట్లు తెలిసింది. ఆటోమేషన్ ప్రచారంలో భాగంగా ఐబీఎమ్ ఇటీవలే హెచ్ఆర్ సిబ్బందిలో కొంత భాగాన్ని ఏఐ (%ూ×%) వ్యవస్థలతో భర్తీ చేసినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దాదాపు 200 మంది స్థానాలను ఏఐతో భర్తీ చేశారు.

సూర్య స్పోర్ట్స్
సూర్య
విజయవాడ
శనివారం
2 ఆగస్టు 2025


# ఆఖిరి టెస్ట్‌లో జస్ప్రీత్ బుమ్రా విశ్రాంతి



టీమిండియా పేస్ దళ నాయకుడు జస్ప్రీత్ బుమ్రా ను ఐదో టెస్టు జట్టు నుంచి రిలీజ్ చేశారు. ఇందుకు సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. ఇంగ్లండ్తో ఓవల్ టెస్టు రెండో రోజు ఆట సందర్భంగా బీసీసీఐ ఈ మేరకు తమ నిర్ణయాన్ని వెల్లడించింది. ఇక జట్టును వీడిన బుమ్రాకు సెప్టెంబరులో జరిగే ఆసియా కప్-2025 వరకు సుదీర్ఘ కాలం విశ్రాంతి లభించనుంది. కాగా టీమిండియా ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. స్టోక్స్ బృందంతో ఆండర్సన్- టెండుల్కర్ ట్రోఫీలో భాగంగా ఐదు టెస్టులు ఆడుతోంది. ఈ క్రమంలో ఇంగ్లండ్ గిల్ సేనపై 2-1తో ఆధిక్యంలో కొనసాగుతుండగా.. ఆఖరిదైన ఓవల్ టెస్టులో గెలిస్తేనే టీమిండియా సిరీస్ను కనీసం డ్రా చేసుకోగలుగుతుంది. అయితే, పనిభారం తగ్గించే క్రమంలో ప్రధాన పేసర్ బుమ్రాను ఇంగ్లండ్లో కేవలం మూడు టెస్టుల్లోనే ఆడిస్తామని మేనేజ్మెంట్ ముందుగానే ప్రకటించింది. అందుకు తగ్గట్లుగానే లీడ్స్లో జరిగిన తొలి టెస్టులో ఆడిన బుమ్రా.. ఎడ్జ్బాస్టన్లో విశ్రాంతి తీసుకున్నాడు. లార్డ్స్ టెస్టుతో తిరిగి వచ్చి.. వెంటనే మాంచెస్టర్ టెస్టు కూడా ఆడాడు. అయితే, కీలకమైన ఐదో టెస్టులో ఆడతాడని భావించినా.. ఫిట్నెస్ సమస్యల దృష్ట్యా యాజమాన్యం అతడికి రెస్ట్ ఇచ్చింది. తాజాగా జట్టు నుంచి రిలీజ్ చేసింది. కాగా ఇంగ్లండ్తో ఆడిన మూడు టెస్టుల్లో ఈ రైటార్మ్ పేసర్ ఐదు ఇన్నింగ్స్లో కలిపి 119.4 ఓవర్లు బౌలింగ్ చేసి.. 14 వికెట్లు కూల్చాడు. శుభమన్ గిల్ (కెప్టెన్), కేఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్. సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, కుల్దీప్ యాదవ్, అన్షుల్ కాంబోజ్, అర్ష్దీప్ సింగ్, ఎన్ జగదీశన్ (వికెట్ కీపర్). ఆసియాకప్ పురుషుల క్రికెట్ టోర్నమెంట్ ఈ ఏడాది సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో నిర్వహించనున్నట్లు.. ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) చైర్మన్ మొహసిన్ నఖ్వీ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రణాళిక ప్రకారం భారత్, పాకిస్తాన్ మధ్య సెప్టెంబరు 14న గ్రూప్ దశ మ్యాచ్, 21న 'సూపర్ ఫోర్' మ్యాచ్లు జరిగే అవకాశం ఉంది. ఈ టోర్నీలో మొత్తం 19 మ్యాచ్లు జరగనుండగా... దుబాయ్, అబుదాబిలో మ్యాచ్లు నిర్వహించనున్నారు. యూఏఈ, ఒమాన్, పాకిస్తాన్తో కలిసి భారత్ గ్రూప్ 'ఎ' నుంచి బరిలోకి దిగనుండగా... శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్తాన్, హాంకాంగ్ గ్రూప్ 'బి'లో పోటీపడనున్నాయి. ఈసారి టీ20 ఫార్మాట్లో నిర్వహించే ఈ టోర్నీకి భారత్ ఆతిథ్యమివ్వాల్సి ఉండగా... సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్, పాకిస్తాన్ కేవలం తటస్థ వేదికల్లోనే తలపడాలని నిర్ణయించుకున్న నేపథ్యంలో మ్యాచ్లను యూఏఈలో నిర్వహించనున్నారు. ప్రసారదారులతో ఏసీసీ కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్తాన్ ఒకే గ్రూప్ నుంచి పోటీపడనున్నాయి. దీంతో గ్రూప్ స్థాయిలో, 'సూపర్ ఫోర్' దశతో పాటు ఫైనల్లో ఇరు జట్లు పోటీపడే అవకాశాలున్నాయి. వచ్చే ఏడాది భారత్, శ్రీలంక వేదికగా ఐసీసీ టి20 ప్రపంచకప్ జరగనుండటంతో... ఆసియాకప్ను అదే ఫార్మాట్లో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మెగా టోర్నీ నాటికి బుమ్రా తిరిగి వస్తాడో లేదో చూడాలి.

# రికార్డు తిరగరాసిన టీమిండియా

ఓవల్ వేదికగా ఇంగ్లండ్తో జరుగుతున్న ఐదో టెస్టో టీమిండియా ఓ రికార్డును తిరగరాసింది. ఓ టెస్ట్ సిరీస్లో అత్యధిక పరుగుల విభాగంలో భారత్ తమ పూర్వపు రికార్డును బద్దలు కొట్టింది. 1978-79 వెస్టిండీస్ సిరీస్లో భారత్ ఆరు టెస్ట్ మ్యాచ్లు ఆడి 3270 పరుగులు చేసింది. ప్రస్తుత ఇంగ్లండ్ సిరీస్కు ముందు ఓ సిరీస్లో భారత జట్టు చేసిన అత్యధిక పరుగులు ఇవే. ప్రస్తుత సిరీస్తో టీమిండియా తమ పాత రికార్డును బద్దలు కొట్టి కొత్త రికార్డును నెలకొల్పింది. ఈ ఇంగ్లండ్ సిరీస్లో భారత్ ఐదో టెస్ట్ మ్యాచ్ తొలి రోజు పాత రికార్డును చెరిపేసింది. తొలి రోజు భారత్ తొలి ఇన్నింగ్స్లో 6 వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. ఈ స్కోర్తో ఈ సిరీస్లో భారత్ పరుగుల సంఖ్య 3393 పరుగులకు చేరింది. ఈ సిరీస్ మొత్తంలో భారత్ చేసిన ఈ పరుగులు 1995 నుంచి ఓ సిరీస్లో ఓ జట్టుచే చేయబడిన అత్యధిక పరుగులు కూడా కావడం మరో విశేషం. 204/6 స్కోర్ వద్ద రెండు రోజు ఆట ప్రారంభించిన భారత్.. సెషన్ ప్రారంభమైన గంటలోపే 224 పరుగులకు ఆలౌటైంది. ఓవర్నైట్ బ్యాటర్లు కరుణ్ నాయర్, వాషింగ్టన్ సుందర్ పెద్దగా పరుగులేమీ జోడించకుండానే పెవిలియన్కు చేరారు. ఆతర్వాత వచ్చిన సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ కనీసం ఖాతా కూడా తెరవకుండానే ఔటయ్యారు. ఇవాల్టి ఆటలో అట్కిన్సన్ వీర లెవెల్లో విజృంభించాడు. చివరి నాలుగు వికెట్లలో మూడు వికెట్లు (సుందర్, సిరాజ్, ప్రసిద్ధ్) అతనే తీశాడు. చాలాకాలం తర్వాత అర్ధసెంచరీతో రాణించిన కరుణ్ను టంగ్ బోల్తా కొట్టించాడు. ఇంగ్లండ్ పేసర్ గస్ అట్కిన్సన్ (21.4-8-33-5) ధాటికి భారత ఇన్నింగ్స్ పేకమేడలా కూలింది. అట్కిన్సన్కు జోష్ టంగ్ (16-4-57-3), క్రిస్ వోక్స్ (14-1-46-1) సహకరించారు. భారత ఇన్నింగ్స్లో యశస్వి జైస్వాల్ 2, కేఎల్ రాహుల్ 14, సాయి సుదర్శన్ 38, శుభ్మన్ గిల్ 21, కరుణ్ నాయర్ 57, రవీంద్ర జడేజా 9, ధ్రువ్ జురెల్ 19, వాషింగ్టన్ సుందర్ 26, సిరాజ్, ప్రసిద్ధ్ డకౌట్ అయ్యారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ రెండో రోజు రెండో సెషన్ సమయానికి 2 వికెట్ల నష్టానికి 134 పరుగులు చేసింది. జాక్ క్రాలే (64), బెన్ డకెట్ (43) ఔట్ కాగా.. ఓలీ పోప్ (18), జో రూట్ (4) క్రీజ్లో ఉన్నారు. భారత బౌలర్లలో ఆకాశ్దీప్, ప్రసిద్ధ్ కృష్ణ తలో వికెట్ తీశారు. కాగా, ఐదు మ్యాచ్ల ఈ సిరీస్లో భారత్ 1-2తో వెనుకపడిన విషయం తెలిసిందే.




# టెన్నిస్ స్టార్ మాంట్రియల్ ఓటమితో వీడ్కోలు



మాంట్రియల్: కెనడాకు చెందిన టెన్నిస్ ప్లేయర్ జెనీ బుచార్డ్ ఆటకు వీడ్కోలు పలికింది. సొంతగడ్డపై అభిమానుల సమక్షంలో కెరీర్లో చివరి మ్యాచ్ ఆడేసింది. నేషనల్ బ్యాంక్ ఓపెన్లో భాగంగా గురువారం మహిళల సింగిల్స్ రెండో రౌండ్లో బుచార్డ్ 2-6, 6-3, 4-6తో 17వ సీడ్ బెలిండా బెన్సిచ్ (స్విట్జర్లాండ్) చేతిలో ఓడింది. తొలి రౌండ్లో పోరాడి గెలిచిన బుచార్డ్... రెండో రౌండ్లో అదే ఆటతీరు కనబర్చలేకపోయింది. 2 గంటల 16 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్లో... తొలి సెట్లో ఓడిన బుచార్డ్... ఆ తర్వాత పుంజుకుంది. రెండో సెట్ గెలిచి... మూడో సెట్లోనూ చక్కటి పోరాటం కనబర్చినా... కీలక సమయాల్లో ఆధిక్యం కనబర్చిన బెన్సిచ్ విజయం సాధించింది. 'మాంట్రియల్తో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. కెరీర్ ఆరంభించినప్పటి నుంచి ఏదో ఒక రోజు ఇదే మైదానంలో ఆటకు వీడ్కోలు పలకాలని బలంగా అనుకునే దాన్ని. ఇప్పుడు ఆ రోజు వచ్చేసింది. ఇదో భావోద్వేగ సందర్భం. కెరీర్లో సాధించిన దాంతో సంతృప్తిగా ఉన్నా' అని బుచార్డ్ పేర్కొంది. 2014లో కెరీర్ అత్యుత్తమ దశలో ఉన్న సమయంలో బుచార్డ్ ప్రపంచ ర్యాంకింగ్స్లో అత్యుత్తమంగా 5వ స్థానానికి చేరింది. ఆ ఏడాదే కెరీర్లో ఏకైక డబ్ల్యూటీఏ సింగిల్స్ టైటిల్ నెగ్గిన ఆమె.... ఆస్ట్రేలియన్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్స్లామ్ టోర్నీల్లో సెమీఫైనల్కు చేరింది. 2014లో వింబుల్డన్ టోర్నీలో రన్నరప్గా నిలిచింది. ఆ తర్వాత ఆ స్థాయి ప్రదర్శన కనబర్చలేకపోయిన బుచార్డ్... తిరిగి పుంజుకోలేకపోయింది. 'ఎన్నో కష్టనష్టాలు ఓర్చి ఇక్కడి వరకు వచ్చా. టెన్నిస్ ధ్యాసలో పడి చదువుకు దూరమయ్యా. ఇష్టాలను వదులుకొని ఎంతో కష్టపడితేనే ఈ స్థాయికి చేరుకున్నా. నేను ఆటకు ఎంతో ఇచ్చాను. ఇక ఆటకు వీడ్కోలు పలికి ఇతర విషయాలపై దృష్టి పెట్టాలనుకుంటున్నా. టెన్నిస్ నాకు తిరిగిచ్చిన దాంతో సంతృప్తిగా ఉన్నా. చిన్నప్పుడు ఈ మైదానంలో కూర్చొని మ్యాచ్లు వీక్షించేదాన్ని. ఏదో ఒక రోజు ఈ కోర్టులో అడుగు పెట్టాలని కలలు కనేదాన్ని. అది నిజం చేసుకొని సగర్వంగా ఇక్కడే ఆటకు వీడ్కోలు పలుకుతున్నా' అని మ్యాచ్ అనంతరం బుచార్డ్ కన్నీటి పర్యంతమైంది.

# 13 సంవత్సరాల తర్వాత భారత ఫుట్‌బల్ జట్టు ప్రధాన కోచ్‌గా ఖలీద్ జమీల్




శుక్రవారం, ఖలీద్ జమీల్ 13 సంవత్సరాల తర్వాత జాతీయ ఫుట్బాల్ జట్టుకు ప్రధాన కోచ్గా బాధ్యతలు స్వీకరించిన తొలి భారతీయుడిగా నిలిచాడు. స్టీఫెన్ కాన్స్టాంటైన్ మరియు స్టీఫన్ టార్కోవిక్లను అధిగమించి ఈ గౌరవనీయమైన పదవిని చేపట్టారు. జాతీయ పురుషుల జట్టుకు ప్రధాన కోచ్గా పనిచేసిన చివరి భారతీయుడు సావియో మెదీరా, ఆయన 2011 నుండి 2012 వరకు ఈ పదవిలో ఉన్నారు. 48 ఏళ్ల జమీల్ 2017లో ప్రకటించని ఐజ్వాల్ ఫుట్బాల్ క్లబ్ను ప్రసిద్ధ ఐ-లీగ్ టైటిల్కు నడిపించాడు మరియు క్షీణిస్తున్న భారత జట్టు అదృష్టాన్ని మార్చడం అతని చేతిలో చాలా కష్టమైన పని. మాజీ భారత అంతర్జాతీయ ఆటగాడు మరియు ప్రస్తుతం ఇండియన్ సూపర్ లీగ్ జట్టు జంషెడ్పూర్ %ఖీజ%కి బాధ్యత వహిస్తున్న జమీల్ను ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎంపిక చేసింది. కాన్స్టాంటైన్ మాజీ భారత ప్రధాన కోచ్ కాగా, టార్కోవిక్ గతంలో స్లోవేకియా జాతీయ జట్టును నిర్వహించాడు. లెజెండరీ స్ట్రైకర్ %×వీ% విజయన్ నేతృత్వంలోని %ూ×ఖీఖీ% టెక్నికల్ కమిటీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ తుది నిర్ణయం కోసం ముగ్గురు అభ్యర్థులను షార్ట్లిస్ట్ చేసింది. ప్రో లైసెన్స్ డిప్లొమా హోల్డర్ అయిన జమీల్, భారతదేశం యొక్క ఇటీవలి ఇబ్బందుల కారణంగా గత నెలలో నుండి విడిపోయిన స్పానిష్ మనోలో మార్క్వెజ్ స్థానంలో నియమితులయ్యారు."%ూ×ఖీఖీ జుఇజశీ% కొత్త ప్రధాన కోచ్గా ఖలీద్ జమీల్ను ఎంపిక చేసింది కానీ అతని పదవీకాలం ఇంకా నిర్ణయించబడలేదు. మేము అతనితో మరియు మాలో చర్చించిన తర్వాత అలా చేస్తాము. అతని జీతం గురించి కూడా మేము అతనితో చర్చించాలి" అని అధ్యక్షుడు కళ్యాణ్ చౌబే సమావేశం తర్వాత %ుు×%కి తెలిపారు."జమీల్ మూడు సంవత్సరాల పదవీకాలం కోరుకున్నారు. కొంతమంది %జుఇజశీ% సభ్యులు అది ఒక సంవత్సరం లేదా రెండు సంవత్సరాలు కావచ్చు అని చెప్పారు. కానీ అది దీర్ఘకాలిక పదవీకాలం, రెండు లేదా మూడు సంవత్సరాలు కావచ్చు మరియు పనితీరు ఆధారంగా ఉంటుంది" అని చౌబే అన్నారు. జమీల్ పూర్తి సమయం జాతీయ జట్టు ప్రధాన కోచ్గా ఉంటారని మరియు మరే ఇతర క్లబ్తో సంబంధం కలిగి ఉండరని అధ్యక్షుడు కూడా స్పష్టం చేశారు. జమీల్ యొక్క పూర్వీకుడు మనోలో తన ఒక సంవత్సరం పదవీకాలంలో ద్వంద్వ పాత్ర పోషించాడు, జాతీయ జట్టు మ్యాచ్లు లేనప్పుడు %×ూా% జట్టు గోవాకు బాధ్యత వహించాడు."జామీల్ జాతీయ జట్టుకు ప్రధాన కోచ్గా మాత్రమే ఉంటాడు" అని మనోలో లాగా జమీల్ కూడా ద్విపాత్రాభినయం చేస్తారా అని అడిగినప్పుడు చౌబే సమాధానమిచ్చారు. జమీల్ తన కొత్త పాత్రలో మొదటి నియామకం ఆగస్టు 29 నుండి తజికిస్తాన్ మరియు ఉజ్బెకిస్తాన్లో జరగనున్న సెంట్రల్ ఆసియన్ ఫుట్బాల్ అసోసియేషన్ షన్స్ కప్. ఇటీవల కాలంలో భారతదేశం యొక్క పేలవమైన ప్రదర్శనలను తిప్పికొట్టడం అతని కష్టమైన పని. జూన్ 10న జరిగిన ఆసియా కప్ క్వాలిఫయర్స్లో అవే మ్యాచ్లో దిగువ ర్యాంక్లో ఉన్న హాంకాంగ్ చేతిలో 0-1 తేడాతో ఓడిపోయిన తర్వాత, 2027లో జరిగే ఖండాంతర షోపీస్కు అర్హత సాధించే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. నేషన్స్ కప్ తర్వాత, భారతదేశం అక్టోబర్ 9 మరియు 14 తేదీల్లో సింగపూర్తో స్వదేశంలో మరియు అవేలో తమ ఆసియా కప్ క్వాలిఫైయింగ్ రౌండ్ ఆటలను ఆడుతుంది. జమీల్ చాలా కాలంగా భారత ఫుట్బాల్లో ముందంజలో ఉన్నాడు. దశాబ్దానికి పైగా తన మేనేజర్ కెరీర్లో అతిపెద్ద విజయం ఐజ్వాల్తో 2016-17 %×%-లీగ్ టైటిల్ను గెలుచుకోవడం, ఇది మోహన్ బగన్, తూర్పు బెంగాల్ మరియు బెంగళూరు %ఖీజ% వంటి భారీ ఖర్చుతో కూడిన దిగ్గజాలను ధిగమించింది. ఈశాన్య క్లబ్ వార్షిక బడ్జెట్ కేవలం రూ. 2 కోట్లు మాత్రమే, ఈ నిరాడంబరమైన ముంబైకర్ రెండు తక్కువ అంచనా వేసిన జట్లను ప్లే-ఆఫ్లకు మార్గనిర్దేశం చేశాడు - 2020-21లో నార్త్ఈస్ట్ యునైటెడ్ మరియు 2024-25లో జంషెడ్పూర్ %ఖీజ%. విజయన్ మరియు షబీర్ అలీతో సహా లెజెండ్లు భారత కోచ్ను కోరుకున్నారు == సుఖ్విందర్ సింగ్ మరియు సయ్యద్ నయీముద్దీన్ వంటి వారు ప్రధాన కోచ్లుగా ఉండటంతో, దేశానికి ఫిఫా ర్యాంకింగ్ చాలా ఎక్కువగా ఉందని విజయన్ చెప్పారని, ఆయనను భారత కోచ్గా సమర్థించారని తెలిపింది."ఖలీద్ జమీల్కు ఇప్పటికే రెండు సందర్భాలలో (2023-24 మరియు 2024-25) పురుషుల కోచ్ ఆఫ్ ది ఇయర్ అవార్డును ప్రదానం చేసినందున, ఆయన (విజయన్) అతన్ని గట్టిగా సిఫార్సు చేశారు" అనిఒక ప్రకటనలో తెలిపింది. కోలాకో మరియు అలీ కూడా భారత ప్రధాన కోచ్ కోసం పోటీ పడ్డారు."కోలాకో మరియు మిస్టర్ అలీ సీనియర్ పురుషుల జాతీయ జట్టుకు భారతీయ కోచ్ను ఎంపిక చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు... వారి సంబంధిత కోచింగ్ కెరీర్లో, వారు కూడా ఒకప్పుడు జాతీయ జట్టు అనుభవం లేని భారతీయ కోచ్లే. అయితే, భారత కోచ్లకు తమను తాము నిరూపించుకోవడానికి న్యాయమైన అవకాశం ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు విశ్వసిస్తున్నారు" అని తెలిపింది."ఆ తర్వాత, హౌస్లోని ఎక్కువ మంది %ఇజ% సిఫార్సులను అంగీకరించారు." భారత మాజీ క్రీడాకారులు మరియు ప్రస్తుత కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పింకీ బొంపాల్ మాగర్, థోంగమ్ తబాబి దేవి మరియు క్లైమాక్స్ లారెన్స్ కూడా భారతీయ కోచ్కు అవకాశం ఇవ్వడాన్ని సమర్థించారు."స్టీఫెన్ కాన్స్టాంటైన్ సూచనలు %జుజ%లోని కొంతమంది సభ్యుల నుండి కూడా వచ్చాయి. అయితే, వివరణాత్మక చర్చల తర్వాత, హౌస్ ఖలీద్ జమిల్కు అనుకూలంగా నిర్ణయించింది."ఈ నెల చివర్లో భారతదేశం %జూఖీూ% నేషన్స్ కప్ 2025లో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నందున, అక్టోబర్లో సింగపూర్తో వరుసగా %ూఖీజ% ఆసియా కప్ ఫైనల్ రౌండ్ క్వాలిఫైయర్ మ్యాచ్లు జరగనున్నందున, జమిల్ మంచి ఎంపిక అని హౌస్ భావించింది, ఎందుకంటే అతను క్రమం తప్పకుండా భారతీయ ఆటగాళ్లతో కలిసి పనిచేస్తున్నాడు.

# గురువును గుర్తు చేసుకున్న దివ్య దేశ్ముఖ్



నాగ్పూర్: దివ్య దేశ్ముఖ్... ప్రస్తుత చెస్ సంచలనం. 19 ఏళ్ల వయసులో మహిళల ప్రపంచకప్ను గెలుచుకొని సత్తా చాటిన ఘనాపాటీ. జార్జియాలో జరిగిన ఫైనల్లో కోనేరు హంపిని ఓడించిన అనంతరం చాంపియన్గా నిలిచిన అనంతరం దివ్య బుధవారం రాత్రి స్వదేశానికి తిరిగి వచ్చింది. సొంత ఊరు నాగ్పూర్ విమానాశ్రయంలో ఆమె తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు, సన్నిహితులతో అంతా సందడిగా ఉంది. దివ్య రాగానే వారంతా బాజా భజంత్రీలతో ఆమెకు ఘన స్వాగతం పలికారు. అప్పుడే దివ్య తన వద్ద ఉన్న ఒక ఫోటో ఫ్రేమ్ను బయటకు తీసి ప్రదర్శించింది. అది ఆమె మొదటి కోచ్ రాహుల్ జోషి చిత్రం. దానిని చూపిస్తూ దివ్య భావోద్వేగానికి లోనైంది. చెస్లో రాహుల్ వద్దే దివ్య ఓనమాలు నేర్చుకుంది. కేవలం కోచ్గానే కాకుండా తన సొంత ఇంట్లో మనిషిగా చూస్తూ రాహుల్ ఆమెకు శిక్షణనందించాడు. కెరీర్ ఆరంభంలో అండర్%-%9 స్థాయి నుంచి అండర్%-%14 వరకు పలు విజయాలు రాహుల్ కోచ్గా ఉండగానే వచ్చాయి. ఆమె మరింత ఎదుగుతున్న దశలో 2020లో కరోనా మహమ్మారి వచ్చింది. దీనికి 40 ఏళ్ల వయసులోనే జోషి బలయ్యాడు. కొన్ని విజయాలు సాధించగానే గతాన్ని మరిచిపోయే క్రీడాకారులు మనకు ఎంతో మంది కనిపిస్తుంటారు. కానీ ఆదిగురువును ఆమెకు గౌరవించిన తీరు దివ్యను ప్రత్యేకంగా చూపించింది. 'నేను ఈ స్థాయికి చేరడంతో మొదటి కోచ్ రాహుల్ జోషి సర్ పాత్ర ఎంతో ఉంది. నేను గ్రాండ్మాస్టర్ కావాలని ఆయన ఎంతో కోరుకునేవారు. ఈ విజయం ఆయనకే అంకితం' అని దివ్య తన మనసులో భావాన్ని వెల్లడించింది. హంపితో జరిగిన ఫైనల్ మ్యాచ్లో తనపై ఎలాంటి ఒత్తిడీ లేదని, తాను ఓడినా కోల్పోయేదేమీ లేదనే ఆలోచనతోనే బరిలోకి దిగినట్లు దివ్య పేర్కొంది. ప్రత్యర్థికి ఎంతో అనుభవం ఉన్నా... దాని గురించి ఆందోళన చెందకుండా తన ఆటపైనే దృష్టి పెట్టానని ఆమె వెల్లడించింది. 'నేను ఓడిపోతాననే ఆలోచన కూడా ఎప్పుడూ రాలేదు. నిజానికి హంపి చేసిన పెద్ద తప్పుతోనే విజయం నా సొంతమైంది. నేను వేయబోయే ఎత్తుల గురించే తప్ప తుది ఫలితం ఎలా వస్తుందని పట్టించుకోలేదు. కాబట్టి ఒత్తిడికి లోను కాలేదు. అంతర్జాతీయ చెస్లో భారత మహిళలు సాధించే విజయాలు ఇక్కడ మరింత మంది అమ్మాయిలు ఈ ఆట వైపు ఆకర్షితులయ్యేందుకు స్ఫూర్తినిస్తాయి. అయితే నా ఉద్దేశం ప్రకారం తల్లిదండ్రుల మద్దతే అన్నింటికంటే అవసరం. ముఖ్యంగా విజయాలు సాధించినప్పుడు కాకుండా ఓటములు ఎదురైనప్పుడు కూడా అండగా నిలవాల్సి ఉంటుంది' అని దివ్య అభిప్రాయ పడింది. ప్రపంచకప్ను గెలుచుకోవడంతో తనకు దక్కిన కొత్త గుర్తింపు పట్ల దివ్య దేశ్ముఖ్ సంతోషం వ్యక్తం చేసింది. ముమ్ముందు ఇలాంటి విజయాలను కొనసాగిస్తానని ఆమె ఆత్మవిశ్వాసంతో చెప్పింది. స్వస్థలం నాగపూర్లో లభించిన ఘన స్వాగతాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని దివ్య పేర్కొంది. 'నా కోసం ఇంత మంది ఇక్కడికి రావడం చాలా ఆనందంగా ఉంది. వారంతా నన్ను సన్మానించిన తీరు చూస్తే గర్వంగా అనిపిస్తోంది. నాతో పాటు చెస్కు లభించిన గుర్తింపుగా దీనిని భావిస్తున్నాను. తల్లిదండ్రులు నాకు అండగా నిలిచి ప్రోత్సహించడంతోనే ఇది సాధ్యమైంది. నా విజయంలో వారి పాత్ర గురించి ఎంత చెప్పినా తక్కువే. నెల రోజుల పాటు విశ్రాంతి తీసుకొని మళ్లీ బరిలోకి దిగుతాను. సెప్టెంబర్ 2 నుంచి ఉజ్బెకిస్తాన్లో జరిగే గ్రాండ్ స్విస్ నా తర్వాతి టోర్నీ కానుంది' అని దివ్య వెల్లడించింది. తాను వరల్డ్ కప్ గెలుచుకోవడంలో సహకరించిన మాజీ ఆటగాళ్లు, కోచ్లు అభిజిత్ కుంతే, అభిమన్యు పురాణిక్, సబా బలోగ్ (హంగేరీ)లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# మెకింటోష్ 'హ్యాట్రిక్'

సింగపూర్: ఈత కొలనులో తనకు తిరుగులేదని కెనడా టీనేజ్ స్టార్ స్విమ్మర్ సమ్మర్ మెకింటోష్ మరోసారి చాటుకుంది. ప్రపంచ స్విమ్మింగ్ చాంపియన్షిప్లో తన జోరు కొనసాగిస్తూ 18 ఏళ్ల మెకింటోష్ మూడో స్వర్ణ పతకాన్ని తన ఖాతాలో జమ చేసుకుంది. గురువారం జరిగిన మహిళల 200 మీటర్ల బటర్ఫ్లయ్ ఫైనల్లో మెకింటోష్ 2 నిమిషాల 01.99 సెకన్లలో గమ్యానికి చేరి విజేతగా నిలిచింది.






ఈ చాంపియన్షిప్లో ఇప్పటికే మెకింటోష్ 400 మీటర్ల ఫ్రీస్టయిల్, 200 మీటర్ల వ్యక్తిగత మెడ్లీ విభాగాల్లో బంగారు పతకాలు సొంతం చేసుకుంది. 800 మీటర్ల ఫ్రీస్టయిల్, 400 మీటర్ల మెడ్లీ ఈవెంట్స్లో మెకింటోష్ బరిలోకి దిగాల్సి ఉంది. ఈ రెండింటిలోనూ మెకింటోష్ స్వర్ణాలు సాధిస్తే... ఒకే ప్రపంచ చాంపియన్షిప్లో అత్యధికంగా 5 స్వర్ణ పతకాలు సాధించిన స్విమ్మర్గా మైకేల్ ఫెల్ప్స్ (అమెరికాబీ 2007లో) పేరిట ఉన్న ప్రపంచ రికార్డును మెకింటోష్ సమం చేస్తుంది. గత ఏడాది జరిగిన పారిస్ ఒలింపిక్స్లో మెకింటోష్ 200 మీటర్ల బటర్ఫ్లయ్, మెడ్లీ, 400 మీటర్ల మెడ్లీ ఈవెంట్స్లో స్వర్ణాలు గెలిచి, 400 మీటర్ల ఫ్రీస్టయిల్లో రజతం సాధించింది. 2022 ప్రపంచ చాంపియన్షిప్లో రెండు స్వర్ణాలు, ఒక రజతం, ఒక కాంస్యం నెగ్గిన మెకింటోష్ ... 2023 ప్రపంచ చాంపియన్షిప్లో రెండు స్వర్ణాలు, రెండు కాంస్యాలు సాధించింది. మూడోసారి ప్రపంచ చాంపియన్షిప్లో పోటీపడుతున్న మెకింటోష్ ఇప్పటి వరకు మొత్తం ఏడు స్వర్ణాలు, ఒక రజతం, మూడు కాంస్యాలతో కలిపి 11 పతకాలు గెలిచింది. మరోవైపు పురుషుల 200 మీటర్ల వ్యక్తిగత మెడ్లీలో ఫేవరెట్ లియోన్ మర్చండ్ స్వర్ణ పతకాన్ని గెల్చుకున్నాడు. బుధవారం సెమీఫైనల్ రేసులో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పిన 23 ఏళ్ల మర్చండ్... గురువారం జరిగిన ఫైనల్ రేసును 1 నిమిషం 53.68 సెకన్లలో ముగించి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. పురుషుల 100 మీటర్ల ఫ్రీస్టయిల్లో డేవిడ్ పాపోవిచి (రొమేనియాబీ 46.51 సెకన్లు)... మహిళల 50 మీటర్ల బ్యాక్స్ట్రోక్లో కేథరీన్ బెర్కోఫ్ (అమెరికాబీ 27.08 సెకన్లు) బంగారు పతకాలు గెలిచారు. మహిళల 4%-%200 మీటర్ల ఫ్రీస్టయిల్ రిలేలో ఆస్ట్రేలియా బృందం స్వర్ణ పతకం సొంతం చేసుకుంది. మరో మూడు రోజులపాటు కొనసాగనున్న ఈ మెగా ఈవెంట్లో పతకాల పట్టికలో ఆస్ట్రేలియా (5 స్వర్ణాలు, 1 రజతం, 5 కాంస్యాలు) 11 పతకాలతో అగ్రస్థానంలో... అమెరికా (4 స్వర్ణాలు, 10 రజతాలు, 4 కాంస్యాలు) 18 పతకాలతో రెండో స్థానంలో... కెనడా (3 స్వర్ణాలు, 2 కాంస్యాలు) ఐదు పతకాలతో మూడో స్థానంలో ఉన్నాయి. గెలిచిన స్వర్ణాల సంఖ్య ఆధారంగా ర్యాంకింగ్స్ను నిర్ణయిస్తారు.

# రచన, అశ్విని బంగారం





ఏథెన్స్ (గ్రీస్): అంతర్జాతీయ స్థాయిలో మరోసారి భారత 'పట్టు' చాటుకుంటూ... ప్రపంచ అండర్%-%17 రెజ్లింగ్ చాంపియన్షిప్లో మహిళా రెజ్లర్లు ఐదు పతకాలతో అదరగొట్టారు. ఇందులో రెండు స్వర్ణాలు, రెండు రజతాలు, ఒక కాంస్యం ఉన్నాయి. 43 కేజీల విభాగంలో రచన... 65 కేజీల విభాగంలో అశ్విని విష్ణోయ్ బంగారు పతకాలు సొంతం చేసుకోగా... 57 కేజీల విభాగంలో మోనీ, 73 కేజీల విభాగంలో కాజల్ రజత పతకాలు గెలిచారు. 49 కేజీల విభాగంలో కోమల్ వర్మ కాంస్య పతకాన్ని హస్తగతం చేసుకుంది. గురువారం జరిగిన ఫైనల్స్లో రచన 3%-%0తో జిన్ హువాంగ్ (చైనా)పై, అశ్విని 3%-%0తో ముఖాయో రఖిమ్జొనోవా (ఉజ్బెకిస్తాన్)పై విజయం సాధించారు. మది?యా ఉస్మనోవా (కజకిస్తాన్)తో జరిగిన తుది పోరులో మోనీ 5%-%6 పాయింట్ల తేడాతో... వెన్జిన్ కియు (చైనా)తో జరిగిన ఫైనల్లో కాజల్ 5%-%8 పాయింట్ల తేడాతో ఓడిపోయారు. కాంస్య పతక బౌట్లో కోమల్ వర్మ 8%-%3 పాయింట్ల తేడాతో అన్జెలీనా బుర్కినా (రష్యా)పై గెలిచింది. మరోవైపు భారత్కే చెందిన యశిత (61 కేజీలు) స్వర్ణ పతకం కోసం... మనీషా (69 కేజీలు) కాంస్య పతకం కోసం ఈ రోజు పోటీపడనున్నారు.

సూర్య
విజయవాడ
శనివారం
2 ఆగస్ట్ 2025
10
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# కీర్తి డిమాండ్



మహానటి సినిమాతో జాతీయ అవార్డు అందుకున్న కీర్తి సురేశ్‌కు సినీ పరిశ్రమలో మంచి డిమాండ్ ఉంది. అయితే సినిమా కెరీర్ పీక్స్‌లో ఉం డగానే ఆమె వివాహం చేసుకుంది. అయితే ఇది కీర్తి సినిమా కెరీర్ పై ఏ మాత్రం ప్రభావం చూపదని తెలుస్తోంది. ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతుంది ఈ చిన్నది. నేను శైలజ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయ్యింది అందాల భామ కీర్తిసురేష్. తొలి సినిమాతోనే మంచి హిట్ అందుకున్న కీర్తిసురేష్ ఆతర్వాత మహానటి సినిమాతో మంచి విజయాన్ని అందు కుంది. మహానటి సినిమాతో ఏకంగా నేషనల్ అవార్డు అందుకుంది. ఇక ఇప్పుడు తెలుగు, తమిళ్ భాషల్లో సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. తెలుగులో చివరగా మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న భోళాశంకర్ సినిమాలో చిరు చెల్లెలిగా కనిపించింది. అలాగే నాని నటిస్తున్న దసరా సినిమాలో హీరోయిన్‌గా నటించింది. ఇటీవలే బాలీవుడ్ లోకి కూడా అడుగుపెట్టింది. కానీ అక్కడ మొదటి సినిమాతోనే ఫ్లాప్ అందుకుంది.. ఇప్పుడు వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది ఈ చిన్నది. స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్‌గా నటిస్తూనే.. లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లోనూ నటించి మెప్పిస్తుంది.

## 'వచ్చిన వాడు గౌతమ్' అదిరిపోయే పోస్టర్



యంగ్ ట్యాలెంటెడ్ హీరో అశ్విన్ బాబు మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ 'వచ్చినవాడు గౌతమ్' టీజర్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రానికి మామిడాల ఎం .ఆర్. కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని నిర్మాత టి. గణపతి రెడ్డి గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ప్రవల్లిక యోగి కో - ప్రొడ్యూసర్. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు పెంచింది.

ఆగస్ట్ 1 హీరో అశ్విన్ బాబు బర్త్ డే సందర్భంగా ఆయనకి విషెష్ అందిస్తూ మేకర్స్ ఒక పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. అశ్విన్ బాబు ఇంటెన్స్ లుక్‌లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది.ఇటివలే భారీ బడ్జెట్‌తో హైవోల్టేజ్ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ షూట్ పూర్తి చేశారు. హై టెక్నాలజీని వాడి ఈ యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేశారు. నిర్మాత గణపతి రెడ్డి ఎలాంటి రాజీ లేకుండా, పెద్ద చిత్రాలకు ఏమాత్రం తీసిపోని ప్రొడక్షన్ విలువలతో సినిమాను తెరకెక్కిస్తున్నారు. రియా సుమన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్ ఖేడేకర్, అజయ్, గణేష్, కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## హైదరాబాద్‌కు మరో కొత్త సినిమా ప్రపంచం

హైదరాబాద్‌లో ఉన్న అత్యంత విలాసవంతమైన అనుభవానికి.. వినోదానికి మరో చిరునామా చేరింది... అదే యూకే సినీ ప్లెక్స్. హైదరాబాద్‌లోని నాచారంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ యూకే సినీ ప్లెక్స్‌ను బుధవారం ప్రముఖ నిర్మాతలు దిల్‌రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్, శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైంది. ఈసందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ యూకే సినీప్లెక్స్ మల్టీప్లెక్స్ థియేటర్ ఎంతో ఉన్నతంగా ఉంది. సౌండ్ సిస్టమ్, స్క్రీన్, సీట్లు ఎంతో బాగున్నాయి. ఉప్పల్, హబ్సిగూడ, నాచారంలో ఉండేవారికి ఈ మల్టీప్లెక్స్ వినోదాన్ని పంచడంలో సరికొత్త ఎక్స్ పీరియన్స్ ఇస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదు. అన్నారు. ఈ ప్రారంభోత్సవ



వేడుకలో శ్రీమతి పృతికా ఉదయ్ , శ్రీ రుషిల్ ఉదయ్‌లతో పాటు రాజకీయ ప్రము ఖులు కూడా ఈ వేడుకలో పాల్గొంటున్నారు. అత్యంత విలాసవంతమైన అనుభవం. వినోదానికి నూతన శిఖరం. హైదరాబాద్ సిద్ధంగా ఉండండి! నగరంలో వినోదానికి సంబంధించిన దృశ్యం మరో మెట్టు పైకి వెళుతోంది %-% నాచారంలో హృదయంలో నూతనంగా ప్రారంభమవుతున్న యు.కె. సినీప్లెక్స్, ఒక విలాసవంతమైన 4-స్క్రీన్ మల్టిప్లెక్స్.



# బాలీవుడ్ భామతో స్పెషల్ సాంగ్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న మోస్ట్ అవెయిటెడ్ సినిమా విశ్వంభర. బింబిసార ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాపై ముందు చాలానే అంచనాలున్నాయి. సోషియో ఫాంటసీ డ్రామాగా తెరకెక్కుతున్న సినిమా కావడంతో విశ్వంభరతో చిరూ మరోసారి హిట్ అందుకోవడం పక్కా అనుకున్నారంతా. కానీ మధ్యలో వచ్చిన టీజర్ వారి ఆశలపై నీళ్లు చల్లింది. వీఎఫ్ఎక్స్‌పై విమర్శలు టీజర్‌లోని విజువల్ ఎఫెక్ట్స్ ఆడియన్స్ ను మెప్పించకపోగా చిరాకు తెప్పించాయి. ఇంత నాసిరకం వీఎఫ్ఎక్స్ ఎక్కడా చూడలేదంటూ టీజర్ రిలీజైన సమయంలో విపరీతమైన విమర్శలు రావడంతో మేకర్స్ ఏకంగా ఆ బాధ్యతల్ని మరొకరికి అప్పగించడంతో సినిమా లేటవుతూ వచ్చింది. దీంతో విశ్వంభర కోసం ఆడియన్స్ ఎదురుచూపులు అలానే కొనసాగుతున్నాయి. గ్యాప్ లో సెట్స్ పైకి మెగా157 ఆ పనులు జరుగుతుండటంతో చిరూ ఖాళీగా ఉండటం ఇష్టం లేక అనిల్ రావిపూడితో కలిసి మెగా157ను సెట్స్ పైకి తీసుకెళ్లి దాని షూటింగ్ ను ఎంతో ఫాస్ట్ గా పూర్తి చేస్తున్నారు. అయితే విశ్వంభర వీఎఫ్ఎక్స్ వర్క్స్ ఓ కొలిక్కి వస్తుండటంతో సినిమాకు సంబంధించిన షూటింగ్ ను కూడా పూర్తి చేయాలని భావించి మేకర్స్ పెండింగ్ షూటింగ్ ను కూడా పూర్తి చేశారు. బాలీవుడ్ భామతో స్పెషల్ సాంగ్ బాలీవుడ్ భామ మౌనీ రాయ్‌తో ఓ స్పెషల్ సాంగ్ తో పాటూ మరికొంత టాకీ పార్ట్ ను కూడా షూట్ చేశారు. గురువారం(జులై 31)తో విశ్వంభరకు సంబంధించిన షూటింగ్ మొత్తం పూర్తవడంతో గుమ్మడికాయ కొట్టేశారని తెలుస్తోంది.

# రెహమానే ఎందుకు?



ఉప్పెనతో తొలి సినిమాతోనే సెన్సేషనల్ హిట్ అందుకున్నాడు డైరెక్టర్ బుచ్చి బాబు. సుకుమార్ శిష్యుడిగా బుచ్చి బాబు వచ్చీ రాగానే ఒక మెమొరబుల్ హిట్ కొట్టాడు. ఉప్పెన కథ, టేకింగ్, ఎమోషన్, మ్యూజిక్ వీటన్నిటితో బుచ్చి బాబు టాలెంట్ ఏంటన్నది ఆడియన్స్ కి అర్థమైంది. ఉప్పెన హిట్ తర్వాత ఈసారి గ్లోబల్ స్టార్ రాం చరణ్ తో సినిమా లాక్ చేసుకున్నాడు బుచ్చి బాబు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లో పెద్ది అంటూ చాలా పెద్ద ప్లానింగ్ తోనే వస్తున్నారు. ఫస్ట్ షాట్ తోనే సినిమా హై.. పెద్ది నుంచి వచ్చిన ఫస్ట్ షాట్ తోనే సినిమా హై ఇచ్చింది. మెగా ఫ్యాన్స్ కోరుకునే మెగా మాస్ ఎంటర్టైనర్ గా పెద్ది రాబోతుంది. ఐతే ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్షన్ విషయంలో రెహమాన్ ఎంపిక ఆడియన్స్ ని థ్రిల్ చేసింది. బుచ్చి బాబుకి తొలి హిట్ ఇచ్చింది దేవి శ్రీ ప్రసాద్. ఎలాగు సుకుమార్ శిష్యుడు కాబట్టి దేవితో మంచి ర్యాపో ఉంటుంది. రెండో సినిమాకు కూడా డీఎస్పీని తీసుకోవచ్చు కానీ అతన్ని కాదని అకడమీ విన్నర్ రెహమాన్ ని సెలెక్ట్ చేశాడు. తను తీసే విలేజ్ పాలిటిక్స్, స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ కి రెహమాన్ సంగీతం ఎలా ఊహించాడో కానీ బుచ్చి బాబు అడిగిన దాని కన్నా ఎక్కువ ఇస్తున్నాడని పెద్ది ఫస్ట్ షాట్ తోనే అర్థమైంది. శంకర్ డైరెక్షన్ లో చేసిన గేం ఛేంజర్ కి థమన్ మ్యూజిక్ ఇచ్చాడు. ఆ సినిమాకు ఇవ్వాల్సిన రెహమాన్ పెద్ది మ్యూజిక్ ఇస్తున్నాడు. రెహమాన్ మ్యూజిక్ గురించి డౌట్.. పెద్ది మ్యూజిక్ ఒక పెద్ద ఛాలెంజ్ అనే చెప్పాలి. సినిమా అంతా రా అండ్ రస్టిక్ గా ఉండబోతుంది. రెహమాన్ మ్యూజిక్ గురించి డౌట్ పడే ఛాన్స్ ఉండదు. బుచ్చి బాబు ఎంత వరకు అతని నుంచి రాబడతాడు అన్నది చూడాలి. పెద్ది సినిమాలో రాం చరణ్ తో జాన్వి కపూర్ హీరోయిన్ గా నటిస్తుంది. రెహమాన్ మ్యూజిక్ పట్ల బుచ్చి బాబు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాడ. ఈ సినిమాను 2026 మార్చి 28న రిలీజ్ అనుకున్నారు. అదే తేదీన నాని ప్యారడైజ్ కూడా రిలీజ్ చేస్తున్నారు.

# 'బన్ బటర్ జామ్' టీజర్

రాజు జెయమోహన్, ఆధ్య ప్రసాద్, భవ్య త్రిఖ హీరో హీరోయిన్లుగా రాఘవ్ మిర్‌దత్ దర్శకత్వంలో.. సురేష్ సుబ్రమణియన్ సమర్పకుడిగా రెయిన్ ఆఫ్ ఎరోస్, సురేష్ సుబ్రమణియన్ నిర్మించిన ఫన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'బన్ బటర్ జామ్' ఔట్ అండ్ ఔట్ కామెడీ గా తమిళ లో రిలీజ్ అయ్యి సూపర్ హిట్ అయ్యింది. ఈ మూవీని తెలుగులో ఆగస్టు 8న శ్రీ విఘ్నేశ్వర ఎంటైన్మెంట్స్ బ్యానర్ పైన సిహెచ్ సతీష్ కుమార్ ఆగస్ట్ 8న గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం టీజర్‌ను టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు మెహర్ రమేష్ విడుదల చేసి సినిమా పెద్ద సక్సెస్ కావాలని చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలియజేశారు.



'బన్ బటర్ జామ్' టీజర్‌ను గమనిస్తే తల్లిదండ్రులైన చార్లి, శరణ్య పొన్ వనన్ తమ కొడుకు గొప్పతనం గురించి మరొకరితో ఫోన్‌లో చెబుతుంటారు. మరో వైపు హీరో క్యారెక్టర్‌ను ఫన్నీగా ప్రజెంట్ చేశారు. అలాగే హీరో, హీరోయిన్ మధ్య లవ్ ట్రాక్‌ను కూడా ఎంటర్‌టైనింగ్ వేలోనే చూపించటం కొస మెరుపు. సునిశితమైన ఎమోషన్, అన్‌స్టాపబుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో మూవీ ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టమవుతోంది.రాఘవ్ మిర్‌దత్ ఫన్నీగా సినిమాను తెరకెక్కించిన తీరు, నివాస్ కె.ప్రసన్న సంగీతం, బాబు కుమార్ సినిమాటోగ్రఫీతో పాటు ప్రొడక్షన్ వేల్యూస్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఆగస్ట్ 8న రిలీజ్ కాబోతున్న ఈ సినిమాను తెలుగులో విఘ్నేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సి. హెచ్.సతీష్ కుమార్ విడుదల చేస్తున్నారు.

# ఆర్.పి. పట్నాయక్ హనుమాన్ చాలీసా

టెక్సాస్ స్టేట్ డల్లాస్ నగరంలో ఉన్న అమెరికాలోనే అతిపెద్ద హనుమాన్ టెంపుల్ మెక్కినీలో శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి సువర్ణ హస్తాలతో పట్నాయక్ స్వీయ సంగీత దర్శకత్వంలో పాడిన హనుమాన్ చాలీసా విడుదల జరిగింది. శ్రీ గోస్వామి తులసీదాసు 16వ శతాబ్దంలో అవధి భాషలో రచించిన ఈ హనుమాన్ చాలీసా, తెలుగు, తమిళ్, కన్నడ, ,హిందీ మరియు ఇంగ్లీష్ భాషలలో ఆయా భాషల వారు చదువుకుంటూ పాడుకునేలా వీడియో రూపొందించటం జరిగింది అని దీని కార్యనిర్వహక నిర్మాత రఘురామ్ బొలిశెట్టి తెలియజేశారు. హనుమంతుని అపార శక్తి గురించి వర్ణించే ఈ హనుమాన్ చాలీసా వినేటప్పుడు ఒక అద్భుతమైన అనుభూతి ఖచ్చితంగా కలుగుతుందని దీనిని రూపొందించిన పట్నాయక్ అన్నారు. శ్రీ గణపతి



సచ్చిదానంద వారు విని ఇది నేటి యువతకు బాగా చేరువవుతుందని తన అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ టెంపుల్ ఫౌండర్ శ్రీ ప్రకాష్ రావు గారు కూడా పాల్గొన్నారు. ఇది RP పట్నాయక్ తన స్వీయ యూట్యూబ్ ఛానెల్ లో విడుదల అయ్యింది.

# అందాల ప్రణీత

కన్నడ మూవీ 'పోర్కి'తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ప్రణీత సుభాష్ టాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించిన విషయం తెల్సిందే. 2010లో 'ఏమ్ పిల్లో ఏమ్ పిల్లాడో' సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. ఆ సినిమా కమర్షియల్‌గా పెద్ద విజయాన్ని సొంతం చేసుకోలేదు. అయినా కూడా బావా సినిమాలో ఆఫర్ దక్కించుకుంది. తెలుగులో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసిన ప్రణీత తమిళ్‌లో ఉదయన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. కన్నడం, తెలుగు, తమిళ్ భాషల్లో వరుస సినిమాలు చేసిన ప్రణీత సుభాష్ సౌత్ ఇండియాలో మంచి పేరు దక్కించుకుంది. పవన్ కళ్యాణ్‌తో నటించిన 'అత్తారింటికి దారేది' సినిమాతో టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా ప్రణీత నిలిచింది. తన సినిమాలతో పాటు సేవా కార్యక్రమాల కారణంగా ప్రణీత వార్తల్లో నిలుస్తూ ఉంది. వరుస సినిమాలతో ప్రణీత సుభాష్ ఈ అమ్మడు పెళ్లి చేసుకుని తల్లి అయిన తర్వాత కూడా సినిమా ఇండస్ట్రీలో కొనసాగుతూ ఉంది. గత ఏడాది ఈమె నటించిన తంకమణి, రమణ అవతారం సినిమాల్లో నటించింది. ఈ ఏడాదిలో రెండు మూడు సినిమాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ సినిమాలు ఎప్పుడు రాబోతున్నాయి అనేది తెలియాల్సి ఉంది. ప్రణీత సుభాష్ హీరోయిన్‌గా కాకుండా ఈ మధ్య కాలంలో క్యారెక్టర్ ఆర్టిస్టుగానూ పలు సినిమాల్లో కనిపిస్తుంది. పెళ్లి చేసుకున్న తర్వాత కూడా ఇండస్ట్రీలో వరుసగా సినిమాలు చేస్తున్న హీరోయిన్స్‌లో ప్రణీత సుభాష్ ఒకరు. ఈమె తెలుగులో చివరగా ఎన్టీఆర్ కథానాయకుడు సినిమాలో నటించింది. ఆ సినిమాలో గెస్ట్ రోల్ అయినప్పటికీ సీనియర్ హీరోయిన్ కృష్ణ కుమారిగా మెప్పించింది. ప్రణీత అందాల



ఫోటో షూట్ ప్రణీత సినిమాలతోనే కాకుండా రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. వయసు పెరుగుతున్నా, తల్లి అయినా కూడా ప్రణీత చాలా అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. తాజాగా మరోసారి ప్రణీత అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి అంతకు మించి అన్నట్లుగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. వైట్ కలర్ షర్ట్ వేసుకున్న ప్రణీత పై బటన్ తొలగించి మరీ క్లీ వేజ్ షో చేస్తూ కవ్విస్తోంది. ఈ స్టైలిష్ అందాల ఆరబోత ఫోటోలకి నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందంతో పాటు ప్రణీత కళ్లలో మెరుపు కనిపిస్తుందని అంటున్నారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో సీనియర్ హీరోయిన్స్ తెలుగులో 'హలో గురు ప్రేమకోసమే' సినిమాతో ఆకట్టుకుంది. టాలీవుడ్ నుంచి పలు ఆఫర్లు వస్తున్నప్పటికీ కొన్ని కారణాల వల్ల తిరస్కరించినట్లు తెలుస్తోంది. పెళ్లి అయిన సమయంలో ఆ తర్వాత ప్రెగ్నెంట్ సమయంలో ప్రణీత సినిమాలకు దూరంగా ఉంది. ఇప్పుడు మళ్లీ వరుస సినిమాలు చేయడం కోసం వెయిట్ చేస్తుంది. ఇప్పటికే కొన్ని సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు త్వరలోనే సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి క్యారెక్టర్ ఆర్టిస్టుగా మరిన్ని సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# టాప్ డైరెక్టర్స్‌తో కెవిఎన్

నిర్మాణ సంస్థ కెవిఎన్ ప్రొడక్షన్స్ గురించి అందరికీ తెలిసిందే. శాండల్ వుడ్ కు చెందిన ఆ బ్యానర్.. ఇప్పుడు పాన్ ఇండియా లెవెల్ లో సందడి చేస్తోంది. కన్నడ సినిమాలతో తన ప్రస్థానాన్ని స్టార్ట్ చేసిన కేవీఎన్ ప్రొడక్షన్స్.. ఇప్పుడు కోలీవుడ్, మాలీవుడ్, టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. భారీ సినిమాలను నిర్మిస్తోంది.. నిర్మించనుంది కూడా.. ఐదేళ్ల క్రితం వెంకట్ కె.నారాయణ, నిషా వెంకట్ కేవీఎన్ ప్రొడక్షన్స్‌ను స్టార్ట్ చేయగా.. బ్యానర్ నుంచి తొలి సినిమా సకత్ 2021లో రిలీజ్ అయింది. సింపుల్ సుని ఆ మూవీకి దర్శకత్వం వహించారు. ఆ తర్వాత ఏడాది బై టూ లవ్ పేరుతో మరో సినిమాను తీసుకొచ్చింది. హరి సంతోష్ దర్శకత్వంలో ఆ మూవీ రూపొంది థియేటర్స్ లో సందడి చేసింది. ఆ తర్వాత కాస్త గ్యాప్ ఇచ్చిన బ్యానర్.. తమ దృష్టిని ప్రాంతీయ సినిమాల నుంచి పాన్ ఇండియా చిత్రాల వైపు మళ్లించింది. ఇప్పుడు వివిధ సినిమాలు నిర్మిస్తోంది. కన్నడలో కెడి - ది డెవిల్ పేరుతో రూపొందిస్తున్న మూవీ.. మరికొన్ని రోజుల్లో విడుదల కానుంది. పాన్ ఇండియా స్థాయిలో ఆ సినిమాను రిలీజ్ చేయనున్నారు మేకర్స్. అదే సమయంలో కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ టాక్సిక్ నూ కేవీఎన్ సంస్థ నిర్మిస్తోంది. యష్ కూడా అందులో నిర్మాణ భాగస్వామిగా ఉన్నారు. వచ్చే ఏడాది మార్చిలో కన్నడతోపాటు ఇంగ్లీష్ లో కూడా టాక్సిక్ రిలీజ్ కానుంది. తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో డబ్బింగ్ వెర్షన్ ను విడుదల చేయనున్నారు ఆ మూవీ మేకర్స్. ఇప్పుడు కోలీవుడ్ లోకి విజయ్ దళపతి జన నాయగన్ మూవీతో ఎంట్రీ ఇచ్చిన కేవీఎన్.. మాలీవుడ్ లో మరో సినిమా నిర్మిస్తోంది. ప్రస్తుతం టాలీవుడ్ పై ఫోకస్ పెట్టింది. అందులో భాగంగా ఇప్పుడు బాబీ కొల్లితో వర్క్ చేయనుంది. ఆయన బర్త్ డే సందర్భంగా ప్రాజెక్ట్ ను అనౌన్స్ చేసింది. మెగాస్టార్ చిరంజీవి ఆ సినిమాలో హీరోగా నటించనున్నారట. అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో కేవీఎన్ ప్రొడక్షన్ దూకుడు హాట్ టాపిక్ గా మారింది. ఒకేసారి టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తుండడం విశేషం.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044